



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 2 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 220

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi









# ప్రజా పంపిణీలో అక్రమాలు నిరోధించేందుకే రేషన్ షాపుల పునరుద్ధరణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలు నిరోధించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యావసరాల పంపిణీని చేపట్టాలని నిర్ణయించిందని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రజాభిప్రాయం తెలుసుకున్న తర్వాత, ప్రజలంతా పాత పద్ధతిలోనే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని కోరిన మీదట ఈ వ్యవస్థ పునరుద్ధరించాలని నిర్ణయించామన్నారు. గతంలో ఎండిఎం వాహనాల పేరుతో రేషన్ పంపిణీలో అక్రమాలకు అవకాశం ఏర్పడిందని, అందు వల్లే వాటి స్థానంలో రేషన్ షాపులను పునరుద్ధరించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా జిల్లాలోని బొండపల్లి మండలంలో నూతన రేషన్ షాపుల ప్రారంభోత్సవంలో ఆదివారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్దకే రేషన్ డీలర్లు సరుకులను తీసుకెళ్లి అందజేస్తారని చెప్పారు. ప్రతి నెలలో ఐదో తేదీ లోపల వృద్దులకు ఇంటికే రేషన్ సరుకులు తీసుకువెళ్లి అందజేయాలని ఆదేశించా మన్నా రు. జిల్లాలో 65,906 మంది వృద్దులకు ఇంటివద్దకే సరుకులు అందజేస్తామ న్నారు. జిల్లా వ్యాప్తంగా 1249 రేషన్ షాపులను నేడు ప్రారంభిస్తున్నామని, ఈ షాపుల ద్వారా 5,71,358 మంది కార్డుదారులకు రేషన్ సరఫరా చేస్తామన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రతినెలా 1 నుంచి 15వ తేదీలోగా సరుకులు సరఫరా చేయాలని డీలర్లకు ఆదేశాలిచ్చామని, ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ షాపులు తెరచివుంచి సరుకులు అందించేందుకు చర్యలు చేపడతున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు, ప్రస్తుతం వున్న కార్డుల్లో సవరణలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా అర్హులైన వారం దరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని, దీనిలో భాగంగా ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. అన్ని రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దానిపై క్యూ.ఆర్.కోడ్ ఏర్పాటు చేస్తున్నామని, మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేసి రేషన్ సరఫరాపై కార్డుదారులు తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని డి.ఎస్.ఓ. మదుసూధనరావు చెప్పారు.

# కార్యకర్తలకు డిప్యూటీ సీఎం మాటే వేదం

● రాష్ట్ర పురోగతి కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన ● రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిన వైసీపీ ● అనాలోచితంగా చేసినపనుల వల్ల ప్రజా ధనం వృథా ● 4వ తేదీన రాష్టానికి పట్టిన పీడ విరగడై ఏడాది కార్యక్రమం ● ఉదయం సంక్రాంతి ఉట్టిపడేలా, సాయంత్రం దీపావళి కాంతులు కనపడేలా కార్యక్రమాలు ● మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై ఏడాది పేరుతో ఈ నెల 4వ తేదీన జనసేన శ్రేణులంతా సంక్రాంతి దీపావళి పండుగలు ఒకేసారి చేయాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు పిలువునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా ఉదయం వేళ రంగువల్లుల పోటీలు, అలాగే సంక్రాంతి పండుగ కళ వచ్చేలా కార్యక్రమాలు నిర్వహించాలని, సాయంత్రం దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి దీపావళి పండుగ వేడుకలను చేసుకుందామని, ఆ చిత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆదివారం నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పిఠాపురం నియోజక వర్గం సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి స్థానిక సంస్థల ఎన్నికలను వన్ సైడ్ నిర్వహించుకోవడానికి కుట్రలు పన్నితే, దాన్ని జన సైనికులు, వీర మహిళలు ఎదుర్కొన్న తీరు ఓ గొప్ప స్ఫూర్తి పాఠం. అన్ని చోట్లా ఏకగ్రీవాలు చేయాలనే కుటిల ప్రయత్నాలను జన సైనికులు, వీర మహిళలు ఎదురొడ్డి నిలబడి అడ్డుకున్నారు. అది జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేర్పిన తెగువ.. ఆయన నేర్పించిన ప్రజాస్వామ్య పరిరక్షణ పాఠం. విలువలతో కూడిన రాజకీయాలు, అందరికీ ఉపయోగపడే సేవ చేయాలనే లక్షణాలను జనసేన పార్టీ కార్యకర్తలకు బోధించిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ .

**కూటమి ప్రభుత్వంలో బాధ్యతగా ఉందాం**

కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే పింఛను సొమ్మును రూ.4 వేలకు పెంచాం. అలాగే వికలాంగులకు రూ.6 వేలు, కదల్లేని పరిస్థితిలో ఉన్న వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సొమ్ములు ఇస్తున్నాం. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఎప్పుడూ పదవి గురించి కోరుకోలేదు. ఆయనకు ప్రజలంటే ప్రాణం. వారికి ఏదైనా చేయాలన్న సంకల్పం ఉన్నాయి. అదే స్ఫూర్తితో రాజకీయ బాటలో నడిచారు. ప్రజలు ఆశీర్వదించి పదవి ఇచ్చారు. పదవుల కోసం ఆయనెప్పుడూ రాజకీయాలు చేయలేదు. చేయబోరు. కూటమి ప్రభుత్వంలో నాయకులు అనవసర విషయాల పట్ల చర్చ తీసుకురాకండి. కూటమి ఎలా ముందుకు వెళ్లాలి..? మరింతగా ప్రజాదరణ చూరగొనాలి అనే దానిపై ఆలోచించండి. గత ప్రభుత్వంలో విధ్వంసం అయిన రాష్ట్ర పరిస్థితిని మరో 10, 15 సంవత్సరాలపాటు కూటమి ప్రభుత్వం చక్కదిద్దాల్సిన అవసరం ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి. కొందరు రాజకీయ నిరుద్యోగులు ఎక్కువయ్యారు. వారికి సోషల్ మీడియాలో తప్ప మరో పని ఉండదు. ఏదో ఒక ట్వీట్, వీడియో పెట్టి దాన్ని వైరల్ చేసి, చిచ్చుపెట్టి ఆనంద పడుతుంటారు. అలాంటి వారితో, అలాంటి వ్యవహారాలతో జాగ్రత్తగా ఉండాలి. మన అనైక్యత వారికి వరంగా మారకూడదు. మనం దీనిపై ఎప్పటికప్పుడు జాగురూకులై ఉండాల్సిన అవసరం ఉంది. 2020 జనవరిలోనే ఢిల్లీ వెళ్లిన సందర్భంగా బీజేపీ నాయకులతో జనసేనకు పొత్తు కుదిరింది. నాలుగు సంవత్సరాలు బీజేపీతో కలిసి ప్రయాణం చేసిన తర్వాత ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీతో కలిసి కూటమి ఏర్పాటు చేశాం.

**కూటమి ఏర్పడటానికి ప్రధాన కారణం పవన్ కళ్యాణ్**

ఇప్పటం పార్టీ ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ చాలా ధైర్యంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని చెప్పారు. బీజేపీ నాయకులను సైతం ఢిల్లీ వెళ్లి ఒప్పించగలిగారు. కేంద్రం సహాయం లేకపోతే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అప్పట్లోనే గ్రహించి, బీజేపీ కచ్చితంగా కూటమిలో ఉండాలని భావించారు. కేంద్రం ఇప్పుడు అదే రీతిన సహకరిస్తుండటంతోనే పోలవరం ప్రాజెక్టు కోసం రూ. 15 వేల కోట్లు, అమరావతి కోసం నిధులు వచ్చాయి. పార్టీ కార్యకర్తలు కూడా పథకాలు మీద అవగాహన పెంచుకోవాలి. ఏ పథకం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకుంటే మీ ప్రాంతాలు కూడా చాలా వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తాయి. ఒకే రోజు 13,324 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి, అక్కడ తీర్మానించిన పనులను పల్లె పండగ ద్వారా పూర్తి చేసిన గొప్ప విజన్ ఉన్న నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ . ఆయన మా పిఠాపురం ఎమ్మెల్యే అని ఇక్కడున్న వారంతా గర్వంగా చెప్పుకోవాలి. గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు పెట్టి వెళ్లిపోయింది. కనీసం రైతులకు ఇవ్వాల్సిన రూ.1674 కోట్లను బకాయి పెట్టారు. కూటమి ప్రభుత్వం రాగానే వాటిని చెల్లించాం. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖరీఫ్, రబీ మాసాల్లో రైతులకు రూ.12,400 కోట్లు ధాన్యం కొనుగోళ్ల డబ్బులను 24 గంటల్లోనే అందించాం. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా వేలాది కోట్లతో రోడ్లు వేసిన ఘనత పవన్ దే. పిఠాపురం నియోజకవర్గాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా, సమస్య రహిత నియోజకవర్గంగా తీర్దిదిద్దుతున్నారు. పిఠాపురంలో పారిశుద్ధ్యం, రోడ్ల సమస్య మీద దృష్టి సారించి జనసైనికులు, వీర మహిళలు ఓ ప్రత్యేక కార్యక్రమం చేయండి. ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలి.

**రూ.1650 కోట్ల ప్రజా ధనం వృథా చేశారు**

గత ప్రభుత్వం ఆలోచన లేకుండా, తన స్వార్థం కోసం జగన్ మోహన్ రెడ్డి గారు 9260 ఎండీయూ వాహనాలను తీసుకొచ్చారు. గతంలో 29 వేల రేషన్ దుకాణాలు ఉండేవి. వాటిని కాదని ఎండీయూ వాహనాలను తీసుకొచ్చి రూ.1650 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ రేషన్ దుకాణాలను ప్రారంభించి, పారదర్శకంగా ప్రజా పంపిణీ చేసేలా చొరవ తీసుకుంది. నాణ్యత, సమయం విషయంలో రేషన్ దుకాణాలు పారదర్శకంగా పనిచేస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం 29,790 రేషన్ దుకాణాలు ప్రారంభించాం. కాకినాడ నియోజకవర్గంలోనే 1160 రేషన్ దుకాణాలు పారంభం అయ్యాయి. ఈ నెల 12వ నుంచి రాష్ట్రంలోని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పిల్లలకు అందిస్తున్నాం. పిల్లలకు సన్న బియ్యం అందించే రైతును పాఠశాలకు పిలిచి పిల్లల ముందు అభినందించే కార్యక్రమం చేస్తున్నాం.

**అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసమే నిలబడ్డాం**

గతంలో అధికారంలో లేనపుడు జనసేన పార్టీ విస్తృతమైన కార్యక్రమాలు చేశాం. రోడ్ల సమస్యను ప్రపంచానికి తెలిసేలా గుడ్ మార్నింగ్ సీఎం సార్ కార్యక్రమం కాని, రాజమండ్రిలో రోడ్ల సమస్య మీద అంతే గట్టిగా స్పందించాం. పుట్టపర్తిలో పవన్ కళ్యాణ్ శ్రమదానం చేశారు.

## కోవిడ్ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్ననందున కొవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు, సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దని,రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్ పోర్టులో సోషల్ డిస్టెన్స్, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు,వృద్ధులు, గర్భవతులు ఇళ్ల నుంచి అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు తెలిపారు,విదేశాల నుంచి వచ్చిన వారికి కొవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు, మాస్కులు, పీపీ.ఈ కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని,వైద్యాధికారులకు ఆదేశించిన మంత్రి, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ ఎంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు, ముక్యంగా ప్రభుత్వ హాస్పటల్లో కోవిడ్ ను ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని మెరుగైన వైద్యానికి వైద్యపరికారాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు అదేదించారు, ప్రత్యేక పర్యవేక్షణతో సమన్వయంతో అధికారులు పనిచేయాలన్నారు,కోవిడ్ ను ఎదుర్కోవడానికి గ్రామ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకొనేలా చూడాలని ఆదేశించారు,క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు,ప్రజలంతా మాస్క్, శానిటేషన్, తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చన్నారు.

## అత్యాధునిక కేంద్రంగా అమరావతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతిలో ప్రముఖ ఐటీ సంస్థలు వ్యాపార కార్య క్రమాలు ప్రారంభించనున్నాయి. క్వాం టం వ్యాలీ టెక్నాలజీ పార్క్ ఇందుకు దోహదం కానున్నది. అత్యాధునిక సాంకేతికతకు కేంద్రంగా నిలవబోయే క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇటీవలనే క్వాంటం వ్యాలీ టెక్నాలజీ పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ఐటీశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఇప్పటికే చేసిన ఎంఓయూకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనితో ఈ ప్రాజెక్టను చేపట్టున్న టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఐబీఎం వంటి అగ్రశ్రేణి సంస్థలు శాస్వత నిర్మాణ పనులకు సిద్ధమ య్యాయి. ఈ పార్కిలో ముఖ్యాకర్షణగా నిలవబోయేది ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయ నున్న 156 క్యూబిట్ల క్వాంటం సిస్టమ్ 2. ఇది భారతదేశంలోనే కాకుండా ఆసియాలోనే అత్యాధునిక క్వాంటం కంప్యూటింగ్ పరికరం అవుతుంది. ఈ వ్యవస్థ ద్వారా పరిశోధన, డేటా ప్రాసెసింగ్, క్లౌడ్ ఆధారిత సేవలు మరింత వేగంగా, ఖచ్చితంగా చేయగలుగుతాయి. టీసీఎస్ సంస్థ, ఈ పార్కి ద్వారా క్వాంటం సర్వీసెస్, హైబ్రీడ్ కంప్యూటింగ్ స్ట్రాటజీస్ అందించనుంది. విద్య, ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో పరిశోధన, అనువర్తనాల అభివృద్ధిలోనూ భాగస్వామ్యం కానుంది. అలాగే ఎల్ అండ్ టీ మాత్రం స్టార్టప్ స్పోర్ట్, క్లైంట్ నెట్‌వర్క్ అభివృద్ధి, ఇంజనీరింగ్ నైపుణ్యాల పెంపు వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించనుంది.

# రేషన్ దుకాణాలతో పారదర్శక ప్రజా పంపిణీ

● 29,761 రేషన్ షాపుల ద్వారా 1.46 కోట్ల కుటుంబాలకు సరుకుల పంపిణీ ● రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా రేషన్ తీసుకునే వెసులుబాటు ● 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్ ● రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో 1.46 కోట్ల కుటుంబాలకు 29,761 రేషన్ షావుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. లబ్ధిదారులు రైస్ కార్డు నమోదైన డీలర్ దగ్గరే కాకుండా... తమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు. ఆదివారం ఉదయం పిఠాపురం పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నూకాలమ్మ గుడి వీధిలో చౌకధరల దుకాణం వద్ద రేషన్ సరకుల పంపిణీని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రతి నెలా 1 నుంచి 15 తేదీలోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి. ఆదివారాల్లోనూ సరుకులు పంపిణీ చేస్తాం. దివ్యాంగులకు, 65 ఏళ్లు నిండిన వృద్ధులకి ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిచేలా చర్యలు తీసుకున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 15.6 లక్షల మంది ఉన్నట్లు గుర్తించాం. వారికి రేషన్ అందించే బాధ్యత రేషన్ దుకాణదారులదే. ఇందుకోసం ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశాం. రేషన డెలివరీ అయిన వెంటనే అందులో ఫోటో అప్ లోడ్ చేసేలా డీలర్లకు ఆదేశాలు జారీ చేశాం.

**అన్ని పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం చేస్తాం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ మాఫియాకు చెక్ పెట్టాం. ఎక్కడికక్కడ మాఫియా కోరలు పీకేశాం.

కాకినాడ, విశాఖ పోర్టుల నుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి కాకుండా పటిష్టభద్రత ఏర్పాటు చేశాం. రైస్ స్మగ్లింగ్ చేసిన వారిపై పీడీ యాక్ట్ తీసుకొచ్చాం. కాకినాడ పోర్టు దగ్గర ఏర్పాటు చేసినట్లే... నెల్లూరు జిల్లా తడ వద్ద, కృష్ణపట్నం పోర్టు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశాం. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎక్కడా పక్కదారిపట్టకుండా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు

## ఏపీలో పేదలకు మళ్లీ రేషన్ కష్టాలు



ఏపీ స్టేట్ బ్యూరో : కూటమి ప్రభుత్వం పేదలకు మళ్లీ రేషన్ కష్టాలు తీసుకువస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపిం చారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన డోర్ డెలివరీ విధానాన్ని తొలగించడం పట్ల మండి పడ్డారు. ఈ నిర్ణయం వలన 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడిన 20 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉపాది కోల్పోయారని చెప్పారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పారదర్శకంగా ఇంటివద్దకే వచ్చి సేవలు అందిస్తూ, వరదలు, విపత్తు సమయాల్లో బాధితులకు సరుకులు అందించిన ఈ వాహనాలను తొలగించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ సేవలందించిన వారిని స్మగ్లర్లుగానూ, మాఫియా ముఠా సభ్యులుగానూ చిత్రీకరించేలా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం సబబుగా లేవని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రాకముందు రేషన్ సరుకులు తీసుకోడానికి పేదలు ఎండనక, వాననక క్యూలైన్లలో షావుల వద్ద పడిగావులు పడేవారని, ఎప్పుడు రేషన్ ఇస్తారో, ఎంతసేవు రేషన్ ఇస్తారో తెలియక కూలీపనులు, ఇతర్రతా పనులు మానుకుని నిరీక్షించేవారని చెప్పారు.. ఈ క్రమంలో లబ్దిదారులు వివక్షను, అవమానాలు ఎదుర్కొనేవారన్నారు. సరైన తూకంతో, నాణ్యతతో సరుకులు అందుకున్న సందర్భం లేదని, వీటిన్నంటినీ పరిశీలించి రేషన్ సరుకుల సరఫరాకు వాహనాలు ఏర్పాటు చేశామని చెప్పారు. దేశం కొనియాడిన ఈ విధానాన్ని రద్దుచేసి ఏం సాధిస్తారని చంద్రబాబుని ప్రశ్నించారు.

# చౌక బియ్యం పక్కదారి పట్టకుండా దుకాణాల ద్వారా పంపిణీ

● ప్రజల కోరిక మేరకు కూటమి నిర్ణయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చౌక బియ్యం పక్కదారి పట్టకుండా ప్రజల కోరిక మేరకు మరల చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనలు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని 37వ డివిజన్ రాజుపేట లోని చౌక ధరల దుకాణం నంబరు 7ను మంత్రివర్యులు, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ లతో కలసి వునః ప్రారంభించి కార్డుదారులకు 5 కిలోల బియ్యము, అర కిలో పంచదార, కిలో కందిపప్పు పంపిణీ చేశారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన బోయిన సుశీల, గొడవర్తి మహాలక్ష్మి ఇండ్లకు మంత్రి, కలెక్టరు, సంయుక్త కలెక్టర్ తో కలిసి స్వయంగా వెళ్లారు. వృద్ధురాలు సుశీల అంత్యోదయ అన్న యోజన( ఏ ఏ వై )కార్డు కలిగి ఉండడంతో 35 కిలోల ఉచిత బియ్యము, ఒక కిలో పంచదార, ఒక కిలో కందిపప్పు పంపిణీ చేశారు. అనంతరం వారు మహాలక్ష్మికి 5 కిలోల బియ్యం, అరకిలో పంచదార, ఒక కిలో కందిపప్పు పంపిణీ చేశారు. తదనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చక్కని పరిపాలన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజా పంపిణీ వ్యవస్థ పైన ప్రత్యేక శ్రద్ధ వహించారని, ప్రజల నుండి చాలా విన్నపాలు వచ్చిన మీదట అవన్నీ గమనించి మరల చౌక ధరల దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆ నిర్ణయం మేరకు జూన్ 1వ తేదీ నుండి వినియోగదారులకు దుకాణాల చౌక దుకాణాల వద్ద బియ్యం తదితర సరుకులు పంపిణీ చేసే ఏర్పాటు చేశామన్నారు. గతంలో బియ్యం మొత్తం పక్కదారి పడుతుండేదని, చౌక దుకాణాల్లో ఉంటే తాము ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే అవకాశం ఉండేదని ఎండియు వాహనాలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసి అన్ని రకాలుగా నష్టపోతున్నామని, కొంత బియ్యం కాకినాడ నుండి ఏ విధంగా షిపుల్లో అక్రమంగా ఏవిధంగా తరలిపోయిందో మనమందరం చూసామన్నారు. చౌక బియ్యాన్ని ఒక పెద్ద స్కామ్ గా చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక నిర్ణయం తీసుకొని ప్రతినెల 15వ తేదీలోగా ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రజలు సరుకులు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించారన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరల సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎప్పుడు కావాలంటే అప్పుడు దగ్గరలో ఉన్న చౌక దుకాణానికి పోయి సరుకులు తెచ్చుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం చొప్పున కనీస ఆదరువు ప్రభుత్వం ఇస్తుందన్నారు. అర కిలో పంచదార 17 రూపాయలకు, కిలో కందిపప్పు 67 రూపాయలకు అందిస్తున్నామన్నారు. చౌక దుకాణాల డీలర్లు కూడా చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. అలాగే 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారికి సరుకులను వారి ఇంటి వద్దకే డీలర్ తీసుకొని వచ్చి అందజేస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదావు కోటి 25 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, అందులో నాలుగు కోట్ల పైన రేషన్ బియ్యం తీసుకుంటున్నారన్నారు. కార్డులో ఎంతమంది ఉంటే ఒక్కొక్కరికి 5 కిలోలు చొప్పున బియ్యం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డులలో తల్లిదండ్రులతో పాటు పెళ్లయిన పిల్లలు ఉంటే వారికి వేరుగా కార్డులు ఇచ్చే ఏర్పాటు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో దాదావు 70 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా మరో 20 వేల దరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయన్నారు. కార్డుల విషయంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని వాటికి కాలపరిమితి లేదన్నారు. బియ్యం వద్దనుకునే వారికి ఆ బియ్యం ఖరీదును నేరుగా లబ్ధిదారులకు అందించాలని ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారన్నారు.

## మొదలైన వైద్య సిబ్బంది బదిలీల ప్రక్రియ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ సాధారణ బదిలీల ప్రక్రియను ఆదివారం ప్రారంభించింది. బదిలీల విషయంలో ఈ శాఖకు సంబం ధించి అనుస రించాల్సిన ప్రత్యేక విధివిధానాల్ని శనివారం(మే 31న) ప్రకటించడంతో ఈ ప్రక్రియ మొదలైంది. నేటి నుంచి 20 రోజుల్లో బదిలీలను పూర్తి చేయాల్సి ఉంటుంది. లక్షకు పైగా సిబ్బంది కలిగిన ఈ మంత్రిత్వ శాఖలో15,000 మందికి పైగా రెగ్యులర్ సిబ్బంది బదిలీ అయ్యే అవకాశముందని ఉన్నతాధికారుల అంచనా. రెండేళ్ల తర్వాత వైద్యారోగ్య శాఖలో సాధారణ బదిలీలు చేపడుతున్నందున అన్ని వర్గాల ఉద్యోగుల్లో ఆసక్తి, ఉత్కంఠ నెలకొంది. మే 15న ఆర్థిక శాఖ జారీ చేసిన సాధారణ బదిలీల మార్గదర్శకాలలో ప్రత్యేక అవసరాల దృష్ట్యా ఆయా మంత్రిత్వ శాఖలు కొన్ని ప్రత్యేక నియమాల్ని రూపొందించుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించి కొన్ని ప్రతిపాదనల్ని ముఖ్యమంత్రి ఆమోదం కోసం ప్రతిపాదించారు. తదనంతరం క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కార మార్గాలపై శుక్రవారం(మే30న) చర్చించాక శనివారంనాడు విడుదల చేశారు.దీర్ఘ కాలంగా ఒకే చోట పనిచేస్తున్న పరిపాలనా సిబ్బంది పలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకే చోట మూడేళ్ల కంటే ఎక్కువకాలం పనిచేస్తున్న పాలనా సిబ్బందిని వేరే ప్రదేశాలకు బదిలీ చేయడం ఈ విడత నిబంధనల్లో ప్రధానాంశం. ఇలా చేయడం ఇదే మొదటిసారి..అదే విధంగా...ఒకే చోట మూడు నుండి తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్న గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధుల్ని అదే స్టేషన్లో వేరే కార్యాలయాలకు బదిలీ చేస్తారు. ఖాళీలు లేనిపక్షంలో ఇతర ప్రదేశాలకు మారుస్తారు. ఈ బదిలీల్లో వివిధ కారణాలతో వేరే పోస్టుల్లో(మిస్మ్యాచ్) పనిచేస్తున్న వారిని సరైన పదవుల్లో నియమించడానికి ప్రాధాన్యతనిస్తారు. ఒకే చోట ఐదేళ్లకుపైగా పనిచేస్తున్న ఇతర సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేస్తారు. అడిషన్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(ఎడిఎంఇ) స్థాయి వైద్యుల్ని పరిపాలనా అవసరాలకనుగుణంగా మారుస్తారు. శనివారంనాడు విడుదల చేసిన మార్గదర్శకాల్లో జిల్లా కేంద్రాల్లోని అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లలో పనిచేస్తున్న పాలనా సిబ్బందిని బదిలీ చేయాలనే సాధారణ ప్రస్తావన ఉంది. ఈ ప్రతిపాదన దురుపయోగమయ్యే అవకాశముందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ దృష్టికొచ్చింది. ఈ నేపథ్యంలో పాలనా సిబ్బంది బదిలీ కోసం పరిగణలోకి తీసుకోవాల్సిన కార్యాలయాలు(అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లు), మరియు బదిలే చేయవలసిన పాలనా సిబ్బంది స్థాయి వివరాలపై స్పష్టతనివ్వాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ వివరణాత్మక మెమోని విడుదల చేస్తుంది. 2023 నుండి సాధారణ బదిలీలపై నిషేధం అమలులో ఉంది. ఈ కారణంగా జూన్ 2024 నుండి వివిధ చోట్ల పనిచేస్తున్న దంపతుల్ని ఒక చోటకు చేర్చడం, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూసిబ్బంది పనిచేసే చోట సరైన చికిత్స అందుబాటులో లేనిపక్షంలో తగిన చికిత్స లభించే చోటకు మార్చేందుకు మాత్రమే వీలుగా ముఖ్యమంత్రి ఆమోదంతో బదిలీలు జరిగాయి. అదే స్ఫూర్తితో సాధారణ బదిలీలపై మే15న ఆర్థిక శాఖ నిషేధాన్ని ఎత్తివేసినప్పటి నుండి ఆరోగ్య మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ దాదాపు 30 బదిలీ అభ్యర్థనల్ని ఆమోదించారు.

# పేదలకు చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ

● ప్రజలకు నిత్యావసరాలు నిరాటంకంగా అందించాలనే లక్ష్యం ● ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో రేషన్ షాపులు ● దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు డెలివరీ ● ఏ సమయంలోనైనా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ● ఉండ్రాజవరం మండలం సత్యవాడలో రేషన్ షాపులను పునః ప్రారంభించిన మంత్రి దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుకి సంతృప్త స్థాయిలో ప్రజా సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ క్రమంలో ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షావుల ద్వారా నిత్యావసరాల వునః పంపిణీకి శ్రీకారం చుట్టామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.ఆదివారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ రేషన్ వునః పంపిణీని ప్రారంభించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు రేషన్ సరకులు స్వయంగా పంపిణీ చేశారు. ఏపీలోని పేద కుటుంబాలకు చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు అందుబాటులోకి తెచ్చామని, ఇకపై ప్రజలకు నిత్యావసరాలు నిరాటంకంగా అదించాలనే లక్ష్యంతో పనిచేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రేషన్ వునః పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్ల రేషన్ పేద ప్రజలకు చేరువకాలేదన్నారు. గతంలో రేషన్ డోర్ డెలివరీ పేరుతో నిర్దేశిత పాయింట్లలో మాత్రమే రేషన్ వాహనాల ద్వారా పంపిణీ జరిగేదని తద్వారా ప్రజానీకం ఇబ్బంది పడ్డారని తెలిపారు.క్షేత్రస్థాయిలో రేషన్ సక్రమంగా పంపిణీ కాలేదన్నారు.వృద్ధులు,వికలాంగులు సైతం రేషన్ బండి వద్దకే వచ్చి రేషన్ తీసుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఈ దుర్భర పరిస్థితుల నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఈ అంశంపై కేబినెట్ లో కూలంకషంగా చర్చించి రేషన్ షావుల వునరుద్ధరణపై ఏకగ్రీవంగా ఆమోదయోగ్య నిర్ణయం తీసుకుందన్నారు. 15 రోజుల పాటు షావులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ప్రతిపక్షం రేషన్ షావులపై దుష్ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ రాక్షసానందం పొందుతుందని ఆగ్రహించారు. దివ్యాంగులు, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ప్రతి నియోజకవర్గంలో, మండలం, గ్రామంలో సంబంధిత డేటాను సేకరించామని వారందరికీ ఇంటివద్దనే రేషన్ అందేలా చర్యలు చేపట్టామన్నారు. రేషన్ కార్డుల జారీలో తలెత్తుతున్న ఇబ్బందులు సరి చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 870 చౌక దుకాణాల ద్వారా 5,64,994 మంది కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నెలా ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. రేషన్ షావుల ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని భావిస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ విషయంలో అధికారులు, ప్రజలు, రేషన్ షావు డీలర్ల సహకారం అవసరమన్నారు. బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ షావు డీలర్లు అర్హులైన పేదలకే పంపిణీ చేయాలన్నారు. బియ్యాన్ని స్వంత వ్యాపారాలకు వినియోగిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. రేషన్ డీలర్ల ఇబ్బందులు పరిష్కరిస్తామన్నారు. ఉండ్రాజవరం, పెరవలి మండలాల డీలర్లు స్టాక్ పాయింట్ సమీపంలోని తణుకులో ఉండాలని కోరిన వెంటనే కలెక్టర్ తో మాట్లాడి అమల్లోకి తేవాలని ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. నిడదవోలు నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారితమైనదని, పంట దిగుబడి ఎక్కువేనని మంత్రి దుర్గేష్ తెలిపారు.రెక్కాడితేగానీ డొక్కాడని రైతాంగం ఉన్న ప్రదేశం ఇదని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 3.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాకు కేటాయిస్తే అందులో 1.20 లక్షల మెట్రిక్ టన్నులు నిడదవోలుకు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైతుల ఇబ్బందులు గమనించి వియత్నాం పర్యటనలో ఉన్నప్పటికీ స్థానిక రైతాంగం సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు.సహజంగా పంట దిగుబడి ఎక్కువ కావడం వల్ల కొన్ని చోట్ల ధాన్యం మిగిలిందన్నారు. వాటి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ విషయమై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో చర్చించి అదనంగా మరో 10000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని చెప్పామన్నారు. కచ్చితంగా ధాన్యం కొనుగోలు చేసి తీరుతామన్నారు. రైతుల విషయంలో మిల్లర్లు ఏ సమస్యతో వచ్చినా పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికే మిల్లర్ల కోరిక మేరకు బ్యాంక్ గ్యారంటీ 1:2 నిష్పత్తిలో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.

సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 2 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 220

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ సప్తమి రా.12.13, మఖ రా.2.37 వర్జ్యం మ.2.14 నుంచి 3.53 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.23 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.59 నుంచి 3.51 వరకు

## ముస్లిం ఓట్ల కోసమే ఆపరేషన్
# సిందూర్‌పై విమర్శలు

- 2026లో మమతా బెనర్జీ ఇంటికి వెళ్లటం ఖాయం
- రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే ముర్షీదాబాద్ అల్లర్లు
- మమతాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. బుజ్జగింపు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. ఆపరేషన్ సిందూర్ను విమర్శించేది కూడా బంగాల్లోని ముస్లిం ఓట్ బ్యాంక్ కోసమేన్నారు. కోల్కతాలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బంగాల్లో వచ్చే ఏడాది బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ను విమర్శించి, మన దేశ తల్లుల, సోదరీమణులను అపహస్యం చేస్తుందని ఆరోపించారు.



6లో

## అవును.... మేము
# బిచ్చగాళ్లమే



6లో

- ఒప్పుకున్న పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్
- మిత్రదేశాలు కూడా పాకిస్తాన్ భిక్షాటన గిన్నెతో రావాలనుకోవడం లేదు
- ఇలా చేసే చివరి వ్యక్తులం నేను, ఆసిమ్ మునీర్ అవుతాము

## రష్యాపై ఉక్రెయిన్
# భారీ డ్రోన్ దాడి



- రష్యన్ వైమానిక స్థావరం లక్ష్యంగా దాడులు
- 40కి పైగా రష్యన్ విమానాలు ధ్వంసం

వివరాలు-6లో

## 'విక్షిత్ భారత్'కు
# ఏడిపి మద్దతు

- ధైర్యమైన దార్శనికతగా అభివర్ణించిన ఏడిపి అధ్యక్షుడు
- ప్రధానమంత్రి మోడీతో మసాటో కందా భేటీ
- రవాణా వ్యవస్థలు మరియు పట్టణ మౌలిక సదుపాయాలకు చేయూత
- సంవత్సరాలలో 10 బిలియన్ల అమెరికన్ డాలర్ల ఆర్థిక సాయం

ఆసియా అభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు మసాటో కందా మే 31, 2025న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. మెట్రో పొడిగింపులు, ప్రాంతీయ వేగవంతమైన రవాణా వ్యవస్థలు మరియు పట్టణ మౌలిక సదుపాయాలతో సహా భారతదేశ పట్టణ పరివర్తనకు మద్దతు ఇవ్వడానికి ఐదు సంవత్సరాలలో 10 బిలియన్ల అమెరికన్ డాలర్ల ప్రణాళికను ప్రకటించడం ద్వారా కందా తన మూడు రోజుల భారత పర్యటనను ముగించారు.



6లో

# మొదలైన వైద్య సిబ్బంది బదిలీల ప్రక్రియ

- 15,000 మందికి పైగా వైద్య సిబ్బంది బదిలీ అయ్యే అవకాశం
- రెండేళ్ల తర్వాత జరుగుతున్న సాధారణ బదిలీలతో సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ
- జిల్లా స్థాయి అధికారులు తీసుకునే బదిలీ నిర్ణయాలపై శాఖాధిపతులను బాధ్యులుగా చేసిన మంత్రి



వివరాలు-2లో

## బంగ్లాదేశ్ కరెన్సీపై హిందూ, బౌద్ధ ఆలయాలు

- మాజీ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ ఉన్న కరెన్సీ నోట్ల రద్దు
- కొత్త డిజైన్లతో కూడిన నోట్లను విడుదల చేసిన బంగ్లాదేశ్ సర్కార్

## రేషన్ దుకాణాలతో పారదర్శక
# ప్రజా పంపిణీ

- 29,761 రేషన్ షాపుల ద్వారా 1.46 కోట్ల కుటుంబాలకు సరుకుల పంపిణీ
- రాష్ట్రంలో ఎక్కడ నుంచైనా రేషన్ తీసుకునే వెసులుబాటు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



2లో

ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో
# స్లాట్ బుకింగ్

- రిజిస్ట్రేషన్ సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్బాట్ మేధా
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ (ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్ధవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు.



6లో

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ
# వేడుకలకు ఏర్పాట్లు

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ ఘనంగా నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ ముఖ్య అతిథిగా రానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రేపు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జిల్లాకు ఇంచార్జీలను నియమించింది.



7లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసిన వారిపై
# చర్యలేవీ..?

- కోల్‌కతాలో ఇన్ఫ్లూయెన్సర్ అరెస్టుపై ఘాటుగా స్పందించిన ఏపీ డిప్యూటీ సిఎం
- టీఎంసీ నేతలపై చర్యలు తీసుకోరా అంటూ మమతని నిలదీసిన పవన్ కల్యాణ్



6లో

ఆపరేషన్ సిందూర్ సమయంలో అభ్యంతరకర పోస్టు పెట్టిన ఇన్ఫ్లూయెన్సర్, న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీని కోల్కతా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ప్రస్తుతం ఇది రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ స్పందించారు.

## బీసీ రిజర్వేషన్ల తర్వాతనే
# స్థానిక ఎన్నికలు

- బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సీఎం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలి
- దేశవ్యాప్త కులగణన కాదు ముందు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించండి
- బీసీలు రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలి
- వచ్చే ఎన్నికల నాటికి బీసీలు రాజకీయ శక్తిగా ఏర్పడి అధికారాన్ని శాసిస్తాం
- బీసీల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్

బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రిజర్వేషన్ల పెంపు కోసం సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఢిల్లీకి వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కలింగభవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది.



7లో

## షేక్ హసీనాపై
# హత్యా నేరాలు



- విచారణ ప్రారంభించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం
- మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు

వివరాలు-6లో

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4
సోమవారం 2 జూన్ 2025
suryaeditpage@gmail.com

## అమ్మ ఒడి

గూటిలో రెండు
గొడవ పడుతున్నాయి
నేను బాగున్నానని ఒకటి
నేనే బాగున్నానని మరొకటి
నిజానికి రెండు బాగున్నాయి
దాన్ని నచ్చేవాళ్లు కొందరు
దీన్ని (న) మెచ్చేవాళ్లు మరికొందరు
కాని ఒక మనసుకి
రెండు నచ్చుతాయి
రెండు బావుంటాయి
అక్కడ ఒకదానికొకటి పోలిక లేదు
పోటీల లెక్క అసలే లేదు



కారణం అది అమ్మ ఒడి
దేవత (గర్భ)గుడి

**కోటం త్రిశూల్**
**8523005678**

## ఎందుకు?



మనిషి జీవితం
ఎందుకు? ఏమిటి ?
ఎలా?అనే ప్రశ్నలతో
మొదలౌతుంది
ఏపనిచేయాలన్నా
ఎందుకు చేయాలి
అని ప్రశ్నించుకుని
ప్రయత్నం ప్రారంభిస్తాం
మనిషి జీవితం
పోరాటాలమయం
ప్రతి విషయానికి
స్పందించ నవసరం లేదు
విచక్షణ జ్ఞానమే
నీకార్యాచరణకుజి
సాధనం కావాలి
సమస్యలకు వెరువక
పరిష్కారమే ధ్యేయంగా
ప్రగతియే మార్గంగా
పురోగతియే లక్ష్యంగా
అభివృద్ధియే ప్రణాళికగా
వివేచన విచక్షణే మార్గంగా
పనిచేసే సామర్థ్యం
పెంచుకుంటే ప్రగతి
నీవశమవుతుంది
సమస్యలు పరిష్కారమై
జీవితం సఫలమౌతుంది
మానవుడా మేలుకో
ప్రగతి పదాన్ని ఏలుకో

**నేదునూరి కనకయ్య**
**9440245771**

## బొంబాయి మిఠాయి

వెదురు కర్రకు పూసిన
గులాబీ పువ్వు
ముద్దుగా పిలుచుకునే
కిర్ కిర్ మిఠాయి
కిర్ కిర్ సప్పుల్ల
కిన్నర రాగాలు వినంగనే
ఏదో తెలియని సంబురం
వాడకట్టుకు రాంగనే
పెద్దలు పిల్లలవుతారు
పిల్లలు ఆనందపడతారు
పిల్లల నుండి పెద్దలదాకా
అందరికీ ఇష్టమే
కొనుక్కోవాలనే ఆసక్తి
చప్పరిస్తే తృప్తి
చేతికి గడియారాలు
వేలికి ఉంగరాలు
హంసలు పావురాలు
చిలకలు చిత్రాలు
ఇష్టమైన ఆకారాలు
మారిన పోకడల వల్ల



చాక్లెట్లు కాండీల బరువుకు
బొంబాయి మిఠాయి బండి
మిట్టాయి లేసింది!

**బొల్లం బాలకృష్ణ**
**9989735216**

## విశ్వ శాంతి గీతిక



పల్లవి :
మేం భారతీయులం
మేం భారతీయులం
మేం శాంతి కాముకులం
మేం శాంతి కారకులం
మేం శాంతి దూతలం
విశ్వ శాంతి స్థాపకులం

చరణం:1
రాష్ట్రాలే యెన్నున్నా
భాషలే యెన్నున్నా
యాసలే యెన్నున్నా
ఆశలే యెన్నున్నా
మన ఆశయ మొక్కటే
మన ఆదర్శ మొక్కటే
మనమంతా ఒక్కటే
మనసంతా ఒక్కటే

చరణం:2
కులాలే యెన్నున్నా
మతాలే యెన్నున్నా
కట్టు బొట్టు వేరైనా
వంట వార్పు వేరైనా
వైరుధ్యా లెన్నున్నా
వైవిధ్యాలెన్నున్నాజి
మన మంతా ఒక్కటే
మనసంతా ఒక్కటే

చరణం:3
హిందూ ముస్లిం లైన
బౌద్ధులు జైనులైన
సిక్కులు క్రిష్టియన్లైన
భరత మాత బిడ్డలం
భారతీయ సోదరులం
మతాలెన్నో ఉన్నా
మత మౌఢ్య%శీ% వీడన్నా
మారణ హోమం మానన్నా
సమత మమత పంచన్నా
మానవతే చాటన్నా

చరణం:4
గంగా యమున బ్రాహ్మపుత్ర
సింధూ గోదావరి తుంగభద్ర
కృష్ణా కావేరి పినాకిని
వంశధార నాగావళి
నర్మద తపతీ మంజీర
జీలం చీనాబ్ సట్లేజ్
బియాస్ రావి మహానది
మహోన్నత నదులెన్నో
పుట్టినట్టి పుణ్య భూమి
నా భారత దేశం
ధాత్రిలోనే ధన్య భూమి
నా భారత దేశం

చరణం:5
మా దేశ శిరస్సే
అందమైన కాశ్మీరం
దాని చల్లని మనస్సే
హిమాలయ సౌందర్యం
దాని తరగని యశస్సే
వసుధైక కుటుంబం
శాంతికే సంకేతం
బుద్ధుడు పుట్టిన మా దేశం
భిన్నత్వంలో ఏకత్వం
మా దేశ మూల సూత్రం
మా అందరి అభిమతం
విశ్వ శాంతి ప్రవర్ధనం
మా అందరి ఆశయం
విశ్వ మానవ కళ్యాణం
మా తక్షణ కర్తవ్యం
ఉగ్రవాదం అంతం

**గుండాల నరేంద్ర బాబు**
**9493235992**

# విష్ణు వైరి హిరణ్యకశిపుడికి బ్రహ్మావరాలు

## శ్రీ మహాభాగవత కథ-38





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

పూర్వం ధర్మారాజు రాజసూయ యాగం చేసినప్పుడు తనను నిందించిన శిశుపాలుడిని శ్రీకృష్ణుడు చక్రాయుధంతో సంహరించగా, అతడు తేజోరూపంలో శ్రీహరి దేహంలో ప్రవేశించాడు. అది చూసి ఆశ్చర్యపడ్డ ధర్మరాజు, సభలో వున్న నారదుడితో, పుణ్యాత్ములైనా ప్రవేశించ వీలుకాని విష్ణుతత్త్వంలో శత్రుభావం కల శిశుపాలుడు, ఎల్లప్పుడు తమ్ముడితో కలిసి గోవిందుడిని నిందించే శిశుపాలుడు, ఎలా ఐక్యంకాగలిగాడని ప్రశ్నించాడు. ఎలా విష్ణుసాయుజ్యాన్ని పొందగలిగాడని అడిగాడు ధర్మరాజు. జవాబుగా నారదుడు సర్వప్రాణులలోనూ వున్న శ్రీహరికి స్వపర భేదభావం లేదన్నాడు. కోపంతో కాని, స్నేహంతో కాని, కోరికతో కాని, బంధుత్వంతో కాని, భయంతో కాని, నిరంతర హరినామ స్మరణ చేసేవారు శ్రీహరిని చేరవచ్చన్నాడు. శిశుపాలుడు, అతడి తమ్ముడు దంతవక్త్రుడు పూర్వం వైకుంఠానికి కావలివారని, బ్రాహ్మణ శాపం వల్ల పదవిని పోగొట్టుకుని భూమ్మీద జన్మించారని చెప్పాడు.

ఆ వివరాలన్నీ చెప్పమని ధర్మరాజు అడగ్గా ఇలా చెప్పాడు. 'ఒకనాడు బ్రహ్మ మానస పుత్రులైన సనక సనందనాదులు దిగంబరులై వైకుంఠంలో ప్రవేశిస్తుంటే ద్వారపాలకులు అడ్డగించారు. వెంటనే వారిని రాక్షసులై పుట్టమని శపించారు మునులు. దుఃఖంతో మునిగున్న ద్వారపాలకులను చూసిన మహాత్ములు, మూడు జన్మలలో వైరభావంతో వున్నతరువాత భగవత్సాన్నిధ్యం లభిస్తుందని చెప్పారు. శాపగ్రస్తులైన వారు హిరణ్యాక్ష-హిరణ్యకశిపులుగా దితికి జన్మించారు. విష్ణువు వరాహరూపంలో హిరణ్యాక్షుడిని, నృసింహరూపంలో హిరణ్యకశిపుడిని సంహరించాడు. ద్వారపాలకులు రెండవ జన్మలో కైకసికి రావణ-కుంభకర్ణులుగా జన్మించి శ్రీరాముడి చేతిలో హతమయ్యారు. మూడవ జన్మలో సాత్వతికి శిశుపాల-దంతవక్త్రులుగా జన్మించారు. వైరభావంతో వీరిద్దరూ ఎప్పుడూ శ్రీహరి ధ్యాసలోనే వుండేవారు. శ్రీకృష్ణుడు వారిని సుదర్శన చక్రంతో సంహరించగానే సకాదుల శాపఫలాన్ని అనుభవించి విష్ణు సన్నిధానంలో సారూప్యాన్ని పొందారు'.

నారదుడు హిరణ్యకశిపుడిని గురించి కూడా చెప్పాడు. 'విష్ణువు చేతిలో తన తమ్ముడు హిరణ్యాక్షుడు చంపబడ్డాడని తెలుసుకున్న హిరణ్యకశిపుడు మండిపడ్డాడు. అతడెక్కడున్నా వెతికి పట్టుకుని, చంపి, అతడి రక్తంతో తన సోదరుడికి తర్పణం వదిలి విజయుడిగా రాక్షసులకు ఆనందం కలిగిస్తానన్నాడు. బ్రాహ్మణ మాన్యాలతో కూడిన ప్రదేశాలకు పోయి, యజ్ఞాలు, తపస్సు, వేదపఠనం, మౌనవ్రతం చేస్తున్నవారిని వెతికి సంహరించమని రాక్షసులకు చెప్పాడు. అలా చెప్పడంతోనే రాక్షసులు భూమండలం మీద పడ్డారు. చీకాకు పరిచారు. దేవతలు, బ్రాహ్మణులు పారిపోయారు. హిరణ్యాక్షుడి మరణానికి శోకిస్తున్న తన తల్లిని ఓదార్చుతూ విష్ణువును దూషించాడు. హిరణ్యకశిపుడు ఆమెకు సుయజ్ఞోపాఖ్యానం చెప్పి ఓదార్చాడు. అతడి మాటలకు దితి దుఃఖం మానింది'.

హిరణ్యకశిపుడు తనకు వృద్ధాప్యం, మరణం లేకుండా, ముల్లోకాలలోను తనని ఎదిరించేవాడు లేకుండా, శత్రువుల మీద విజయాన్ని, సింహబలాన్ని కోరుకున్నాడు. ఇది సాధించడం కోసం మందర పర్వతం దగ్గరికి పోయి, ఉగ్రమైన తపస్సు ప్రారంభించాడు. ఆయన తపస్సు ముల్లోకాలకు తాపం కలిగించింది. తపస్సు విజృంభణను సహించలేక దేవతలు బ్రహ్మ దగ్గరకు పోయారు. దానికి ప్రతిచర్యను ఆలోచించమని వేడుకున్నారు. దేవతల ప్రార్థనకు ఆయన మనస్సు కరుణతో పొంగిపోయింది. దేవతలతో కలిసి మందర పర్వత ప్రాంతానికి వచ్చాడు బ్రహ్మ. హిరణ్యకశిపుడి ఘోరతపస్సుకు మెచ్చానని, ఆయన అభీష్టాలేవో కోరుకుంటే అనుగ్రహిస్తానని అన్నాడు. బ్రహ్మదేవుడి మాటలకు హిరణ్యకశిపుడు తపస్సు చాలించాడు. ఆయనకు సాష్టాంగ నమస్కారం చేశాడు. పరిపరి విధాల స్తుతించాడు. 'గాలిలో, నేలమీద, అగ్నిలో, నీటిలో, ఆకాశంలో, రాత్రులలో కానీ, పగటి వేళ కానీ, చీకటిలో కానీ, జలచరాలు, రాక్షసులు, క్రూరమృగాలు, పాములు, వేల్పులు, మానవులు మొదలైన వారితో యుద్ధాలలో కానీ, సమస్త అస్త్రశస్త్రాల సమూహంతో కానీ మరణం లేని జీవనాన్ని' తనకు ప్రసాదించమని కోరాడు హిరణ్యకశిపుడు. యుద్ధాలలో తనకు ఎదురులేని పరాక్రమాన్ని, లోకపాలకులను దండెత్తి జయించే సామర్థ్యాన్ని, ముల్లోకాలలో విజయాన్ని హిరణ్యకశిపుడు కోరాడు. ఆయన కోరికలు ఎవరికీ పొందరానివని, ఇంతకు పూర్వం ఎవరూ కోరలేదని, ఆయన మీద అనుగ్రహంతో అవన్నీ అనుగ్రహిస్తున్నానని బ్రహ్మ చెప్పాడు హిరణ్యకశిపుడికి. జ్ఞాన సంపదతో శుభదృష్టి కలవాడిగా ప్రవర్తించమని సూచించాడు.

తన సోదరుడు హిరణ్యాక్షుడిని సంహరించాడనే పగతో రాక్షసరాజు హిరణ్యకశిపుడు విష్ణువు పట్ల శత్రుత్వం వహించాడు. గంధర్వ సమూహాన్ని, దేవతలను, నాగలోకవాసులను, నవగ్రహాలను, యక్షజాతిని, పక్షిజాతిని, సిద్ధపురుషులను, మనుషులను, కిన్నర, కింపురుష, గగనచర, సాధ్య, చారణ, ప్రేత, భూత, పిశాచ, వన్యమృగ, విద్యాధరాదులను తీవ్రమైన కష్టాలకు గురిచేసాడు వరగర్వంతో హిరణ్యకశిపుడు. దానవుడి ధాటికి అందరూ దాసోహం అన్నారు. ఆ క్రమంలో దేవేంద్రుడి సౌధాన్ని ఆక్రమించాడు. ఆయన సింహాసనాన్ని అధిష్టించాడు. భూమ్మీద పండితులు యజ్ఞాలు చేస్తున్నప్పుడు హవిస్సులు దేవతలకు దక్కకుండా తానే సంగ్రహించాడు. ముల్లోకాధిపత్యం వహించాడు. సకల చరాచర భూమండలం ఆయన ఆజ్ఞానుసారం నడుచుకుంది. క్రమేపీ ఆయన నియమ మార్గాన్ని, శాస్త్రవిధిని అతిక్రమించాడు. అలా చాలా కాలం అధికారాన్ని ప్రదర్శించాడు.

దేవతలంతా రక్షించమని శ్రీమహావిష్ణువును ఆశ్రయించారు. సమయం వచ్చినప్పుడు హిరణ్యకశిపుడిని సంహరిస్తానని అభయమిచ్చాడు. అతడిని అడ్డుకోవడానికి ఇంకా సమయం రాలేదని చెప్పాడు. అందుకే తాను ఓర్పు వహించానని అన్నాడు. విష్ణుమూర్తి మాటలకు సంతృప్తి చెందిన దేవతలు తమ-తమ నివాసాలకు వెళ్లిపోయారు.

(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)

# కళింగసీమ కవిత్వం 'కరవాక'

మహానది-గోదావరి నదుల మధ్య విస్తరించబడియున్న ప్రాంతాన్ని కళింగాంధ్ర అంటాం. కళింగసీమను భౌగోళికంగా మూడు ప్రాంతాలుగా విభజించి చూస్తే, అవి పర్వత, మైదాన, తీరప్రాంతాలు. ఐతే కళింగంలోని అంతర్భాగమైన ఉత్తరాంధ్ర, మూడు జిల్లాలుగా వ్యాపించియుంది. ఈ జిల్లాల్లో కేవలం మైదాన ప్రాంతాన్ని మరి మూడు ప్రాంతాలుగా విభజించి చూడొచ్చు. అవి ఏటిదండి, మెరకదేశం, కరవాక. కరవాక అంటే సముద్రతీరం నుండి కొన్ని కిలోమీటర్ల పరిధి వరకు వ్యాపించిన ప్రాంతం. ప్రత్యేకించి చెబితే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కొన్ని మండలాలకు పరిమితమైన ప్రదేశం. ఒకప్పుడు నిత్యమూ కరువు కాటకాలు తాండవించే ప్రాంతం. ఇక్కడ ప్రజలు కష్టజీవులు. కేవలం శ్రమను నమ్ముకుని జీవించేవారు. వ్యవసాయమే ప్రధాన వృత్తి. కలిసి ఉంటే కలదు సుఖమనుకునేవారు. అందుకే అందరితో ప్రేమతో మెలుగుతారు. బంధుత్వాన్ని చక్కగా కొనసాగిస్తారు. ప్రపంచీకరణ పుణ్యమా! అని, ఈ ప్రాంత ప్రజలు తీవ్ర సంక్షోభాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇక్కడి కర్షకులు, కార్మికులు, కూలీలు తీవ్ర వెతలు అనుభవిస్తున్నారు. కార్పొరేటీకరణ మాయలో అనివార్యంగా బ్రతుకీడిస్తున్నారు. ఇక్కడి సంస్కృతికి బీటలు వారి, పాశ్చాత్య సంస్కృతి రాజ్యమేలుతున్నది. వలసే ఈ ప్రాంత ప్రధాన సమస్య. ఇక్కడి ప్రజలు పట్టణాల్లో దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారు. పల్లెల్లో ఉన్నవారు సాగుచేయలేక చేతులెత్తేస్తున్నారు. పెట్టుబడి పెట్టలేక, వ్యవసాయం వదలలేక అప్పులపాలౌతున్నారు. ఐనప్పటికీ ఇక్కడి ప్రజలు మనోధైర్యాన్ని కోల్పోరు. ఆత్మస్థైర్యంతో బ్రతుకుతారు. ఉన్నదానితో సంతృప్తి పడతారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పూనుకోరు. ఇదే కళింగాంధ్ర ప్రత్యేక జీవనశైలి. ఈ జీవనాన్నే 'కరవాక' సంపుటిలో 'మొయిద శ్రీనివాసరావు' ఆర్ద్రంగా కవిత్వీకరించారు. ఇది ఇతని రెండో సంపుటి. ఇందలి కవిత్వం ప్రగతిశీల దృక్కోణంలో ఉంటుంది. ఈ కవి ఒక కార్మికుని కుమారుడు. నెల్లిమర్ల జూట్ ఉద్యమ వారసత్వం నుంచి ఉదయించినవాడు. కష్టం యొక్క విలువ తెలిసినవాడు. వామపక్ష సైద్ధాంతికతను ఆచరిస్తున్న వ్యక్తి. ఒక సామాజిక ఉపాధ్యాయుడు. సమ సమాజాన్ని ఆశించేవాడు. మానవత్వాన్ని భుజంపై మోసేవాడు. అందువలన ఈ 'కరవాక' లో ఒక సూత్రబద్ధ వైఖరితోనే కవిత్వ నిర్మాణం చేపట్టాడు. కవితలు డిఫరెంట్ స్టైల్లో, డిఫరెంట్ ఎక్స్ప్రెషన్స్ తో నడుస్తాయి. సాదాసీదా తెలుగు పదబంధాలు, పలుకుబడులు, అలంకారాలు క్రొంగొత్త అం దాలను ఆరబోస్తాయి. ఇదివరలో పరిచయమైన లోకంలోనే పాఠకుడు తేలియాడుతాడు. ప్రకృతి-ప్రాణి, ఆరాటం-పోరాటం, మోసం-దగా, పీడన-తిరుగుబాటు మొదలగు అంశాలకు ప్రాధాన్యతనిస్తూ కవితలల్లబడ్డాయి. కవి నిర్మాణ కౌశలం ఉన్నతంగా ఉంటూ, మహోన్నత ఆశయంతో కవిత ముగించబడుతుంది.

'పుస్తకం చదివిన జీవితం' అనే కవితలో%౫ %కళింగాంధ్రలో యువత విజయవాడ, హైదరాబాద్, ఢిల్లీ, విశాఖపట్నం లాంటి పట్టణాలలో కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లలో ఉంటూ ఎన్నో ఇబ్బందులకు గురౌతుంటారు. దీనికి కారణం ఈ కుటుంబాల ఆర్థిక వెనుకబాటే. ఐనా పిల్లల భవిష్యత్తుకై రాత్రనక పగలనక శ్రమపడుతూ ఆర్థికచేయూతనిస్తారు. ఆయా పిల్లలు అప్పుడప్పుడు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుకు తెచ్చుకుంటుంటారు. ఇలాంటి ఆర్ద్ర సమయాలను కవి హృద్యంగా రాశాడు. "కల్లంలో కూర్చుని/కళ్ళలో ఒత్తులేసుకుని చూస్తున్న/తండ్రి కళ్ళలోని దైన్యం/ఊరిలో అప్పుకై చాచిన/తల్లి చేతులలో శూన్యం/ఎప్పుడూ ప్రశ్నగానే మిగిలిపోతుంది/పరీక్షా కాలంలో/రూమ్ రెంటివ్వకపోతే/గదిని ఖాళీ చేయమన్న గొంతు/ఫీజు చెల్లించకపోతే/కోచింగ్ సెంటరులో/కాలు పెట్టొద్దన్న మాట/పుస్తకం బుర్రలో/దీపం చుట్టూ/పురుగులా తిరుగుతుంది"



'మాన్నెక్విన్' లో కళింగాంధ్ర నగర జీవితంలో షాపింగ్ మాల్స్ లో పనిచేస్తున్న ఆడపిల్లల అవస్థలు కనపడతాయి. ఉదయం డ్యూటీలో చేరిన నుంచి తిరిగి రాత్రి ఇంటికి చేరేవరకు నిలబడి ఉండాల్సిన పరిస్థితి. విశ్రాంతి తీసుకుందామన్నా ఎటువంటి అనుమతులు ఉండవు. దాంతో మూత్ర విసర్జనను బలవంతంగా ఆపుకోవాల్సి వస్తుంది. "నిల్చొని నిల్చొని కాళ్ళు/భూమిలోకి పాతుకుపో తున్నా /బాక్సులలోని బట్టలను/పదేపదే విప్పి చూపిస్తూ/ అక్కరలేనివి తిరిగి మడతపెడుతూ/చేతులు పీక్కుపోతున్నా/ వచ్చిన కస్టమర్ కొరకై/నా పెదవిపై నిత్యం/ఓ ప్లాస్టిక్ పువ్వును పూయిస్తుంటాను/అలసటతో గొంతు పిడచక ట్టుకు పోతున్నా/కాళ్ళు ముడుచుకోవాల్సి వస్తుందనే భయంతో/క్యారియర్ బాగులోని బాటిల్ ను/విసుగుతో పక్కనున్న చెవిలో/ఓ మాట వేయాలనుకున్నా/క్యాష్ కౌంటర్ తిట్లుకు జడిసి/నోటిలోని మాటను అలానే దిగమింగుతాను" రాత్రి తిరుగు ప్రయాణంలో ఆటో కోసం పడిగాపులు కాయడం, ఇంటిదగ్గర తల్లిదండ్రులు తన బిడ్డ రాకక ఎదురు చూడటం, ఇవన్నీ కవి సానుభూతితో పరామర్శిస్తాడు. ఈ కవితలోని వస్తువు కవి అబ్జర్వేషన్ స్కిల్స్ కి అద్దం పడుతోంది.

'సంబంధం' మినీ కవితలో అద్భుతమైన భావజాల వ్యక్తీకరణ ఉంది. "ఆదిమానవుడు అగ్గిపెట్టిన చూడలేదు/ సోక్రటీస్ సోషల్ మీడియాను వాడలేదు/హరిశ్చంద్రుడు జొమాటోలో ఫుడ్ ఆర్డర్ పెట్టలేదు/ఔరంగజేబు ఏసీ రూములో పడుకోలేదు" ఆదిమ మానవుడు, సోక్రటీస్, హరిశ్చంద్రుడు, ఔరంగజేబు వీళ్లంతా ఆధునిక సౌకర్యాలు పొందలేదు. కానీ ఏదోవొక గొప్పపని చేసి చరిత్రకెక్కారు. ఇప్పటి ప్రజలు మాత్రం ఉత్పత్తి సంబంధాలలో మార్పు కారణంగానే విమానయానాలు చేస్తున్నారు. ఇంత ఆధునికత అనుభవిస్తున్నప్పటికీ వీరు చరిత్రకెక్కడం లేదు. అంటే వీరి జీవితాలలో గొప్ప మార్గమేదీ లేదుసరి కదా! ఏ విధంగానూ వీరు ఆదర్శప్రాయం కాలేదన్నమాట.

ఎ.యు క్యాంపస్ రోజులను గుర్తు చేసుకుంటూ రాసిన కవిత 'గుర్తుందా'. ఇందులో ఉపయోగించిన పదాలు, ఉపమలు, రూపకాలు కవితను శిఖరాగ్రాన నిలుపుతాయి. ప్రతీ వ్యక్తి చదువుకున్న రోజులు గుర్తొచ్చే కవితిది. ఇందులో కూడా పెట్టుబడిదారీ సమాజపు పోకడలను ఎండగడతాడు. "ఏమి రోజులురా అవి/సముద్రపు అలలను ఒడిసిపట్టి/కలల చేపలను మూటగట్టి/హుషారుగా ఒడ్డున తిరిగాడిన రోజులవి/ఇప్పుడు చూడు/క్షణం తీరిక లేక/ఉద్యోగాల వలకు చిక్కిన చేపలమై/కార్పొరేట్ గద్దల నోటికి చిక్కిన పీతలమై/గిలగిల కొట్టుకుంటున్నాం"

'జస్ట్ యావరేజ్ స్టూడెంట్'లో కళింగాంధ్రలో గురుశిష్యుల సంబంధాలను ఎరుకుపరుస్తాడు. "మీరు నన్ను గుర్తుపట్టలేకపోవచ్చు గానీ/సముద్రమంత విశాలత్వాన్నీ/చెట్టులా నలుగురిని చేరదీసే తత్వాన్ని కలిగిన/మిమ్మల్ని నీనెలా మరిచిపోతాను మాస్టారు/ఒకటా రెండా మాస్టారు/ మీతో పెనవేసుకున్న జ్ఞాపకాల తీగను కదిపితే/బడి బయట అమ్మిన తినుబండారాలుపై వాలిన ఈగల్లా/ ఇప్పటికీ మా బుర్రలో ఝుమ్మని ముసురుకుంటూనే వున్నాయి" అంటూ మాస్టారు ఔన్నత్యాన్ని కొనియా డుతాడు. ఇందులో కూడా ప్రతి వాక్యంలోనూ అలంకారిక శోభ తాండవిస్తోంది.

'ఖర్జూరం' కవిత. ఇటీవల కాలంలో వచ్చిన గొప్పకవితల్లో ఒకటి. వస్తువ ఎంపికలో వెరైటీ ఉంది. భాషాశైలిలో నూతనత్వముంది. అలతి అలతి పదాలతో కవితను రక్తికట్టిస్తాడు. కవితంతటా ఒకేలా భావసౌందర్యం తొణికిసలాడుతుంది. "నిన్న సాయంత్రం ఖర్జూరం కొన్నాను/తిందామని చేతిలోకి తీసుకున్నాను/దాన్ని చూడగానే/నాకు యుద్ధం గుర్తొచ్చింది/ఎందరి తల్లుల కన్నీళ్ళు ఇంకిన/ఇసుక గుండెలపై పెరిగిందో" పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి చేసిన సందర్భంగా రాసిన కవితిది. ఎత్తుబడే ఈ కవితకు అత్యున్నత స్థానాన్ని కట్టబెట్టింది. కవితలోకి చొరబడిన కొలదీ భావప్రకంపన గుండెలను హత్తుకొని అదరగొడుతుంది. "తినేసి పిక్కను/బయటికి ఊసినాక చూస్తే/శత్రువుపై పేలడానికి సిద్ధంగా వున్న/వీరుడు చేతిలో తూటాలా అగుపించింది" ముక్తాయింపుగా వైప్లవానికి పట్టం కడతాడు కవి.

గోడ గడియారం గురించి చెప్పేది 'కాలాన్ని కొరుక్కుతినేది' కైత. ఈ కవితను ఎంత శ్రావ్యంగా మొదలెడతాడో! చివరి వాక్యాల్లో అంతే దండిగా పెట్టుబడిదారీ సమాజాన్ని వెక్కిరిస్తాడు. "బడి వున్నప్పుడు నత్తలా నడుస్తూ/ నెలవురోజున సీతాకోకలా పారిపోయే/దొంగమొహమిది/ ఎట్టుబడిదారుడు చేతిలోని కాపలా కుక్క/వాడి కాలానికి కాపలా కాస్తూ/టిక్ టిక్ మంటూ మొరుగుతూ/మనలను నిత్యం పరుగులు తీయిస్తుంది".

'చలి చచ్చిపోవాల్సిందే' లో చల్లని శీతగాలి లాంటిది ఈ భయంకర వ్యవస్థ అంటాడు. ఈ దుర్వవస్థను నడిపే, నడిపించే శక్తులను అంతమొందించటానికి కార్మికవర్గ పోరాటాలే శరణ్యమంటాడు. ఈ కవిత వర్గస్పృహతో రాసిన కవిత. "చివరికి చలి పులిలా మారి/నా ఎదురుగా నిలిచింది/నా వెన్నులో వణుకు పుట్టించింది/చేతివేళ్ళని పిడికిళ్ళుగా/మార్చుతున్న ఫ్యాక్టరీలోకి పరుగుతీసాను/గడియకో రూపాన్ని మారుస్తున్న/చలి చావాలంటే/మంటలు చాలవన్నారు వాళ్ళు/రేపటి ఉషోదయానికై/మండే గుండెలు కావాలన్నారు" ఎంతైనా కవి కార్మికుల బిడ్డ కదా! విప్లవాలన్నీ శ్రామికుల గుండెకోతల నుండి వచ్చినవే కదా! అందుకే ఇలా అనగలిగాడు.

'నువ్వు బలేటోడివిరా' లో పర్యావరణ నాశనానికి కారణభూతులు పెట్టుబడిదారులు. మరలా వాళ్లే రక్షించండి బాబూ! అంటూ నినాదాలిస్తారు. ఈ ద్వంద్వవైఖరిని కవి ఖండిస్తాడు. "మేము నీరుపోసి పెంచిన చెట్టును/మా నెత్తిపై గూటికోసం/మేము కొట్టుకుంటుంటే/వృక్షో రక్షిత రక్షితః అంటూ/మాకు శిక్షలేయిస్తుంటావు/నువ్వు బలేటోడివిరా/చేసిందంతా నువ్వు చేస్తూ/మాకు నీతులు బోధిస్తుంటావు" చట్టాలను ఉల్లంఘిస్తూ, స్వప్రయోజనాల కోసం కార్పొరేట్లు అడవిని విస్థాపన గావిస్తున్నారు. ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఇది మీకు తగునా? అని బహుళజాతి సంస్థలను నిలదీస్తున్నాడు కవి.

'కొన్ని పుస్తకాలంతే' లో మనిషిని సంస్కరించేది పుస్తకమే, కొన్ని పుస్తకాలైతే మరీనని అంటాడు. "పుస్తకాలన్నీ ఒకటి కావు/కొన్ని భ్రమలను కల్పిస్తాయి/కొన్ని భ్రమలను తొలగిస్తాయి/కొన్ని పుస్తకాలను మనం చదివితే/కొన్ని మనల్ని చదువుతాయి". కవి ఎంత చక్కగా 'పల్లెను మింగిన పెట్టుబడి' పుస్తక గురించి చెప్పాడో! చూడండి. అందరూ అన్నట్టు పుస్తకం కేవలం హస్తభూషణమే కాదు. మస్తకాన్ని సానబట్టేది కూడా. "కొన్ని పుస్తకాలంతే/చీకటి చరిత్రను తవ్వి/భవిష్యత్తు బాట వేయుటకై/శ్రమజీవుల చేతిలో/వెలుగు దివ్వెలవుతాయి"

'దోమ కుట్టింది, ఓ తడికన్ను' లాంటి కవితల్లో ప్రగతిశీలముంది. 'మంగళం' కవితలో కళింగ నాయీబ్రాహ్మణుల వెతలున్నాయి. ఇంకా వర్గస్పృహ తాండవిస్తోంది. 'ఒక పెద్దనది, సరుకులు మాట్లాడుతాయి, ఎప్పటిలానే, కొనాలి' కవితల్లో కార్పొరేటీకరణ మోజులోపడి నలిగిపోతున్న ప్రజాజీవనాల్ని ఎరుకుపరుస్తాడు. 'నిలబడతాం'లో డిమానిటైజేషన్ ప్రభావముంది.

'నాన్న భయం' లో ఎర్రజెండాలను సదా ఎత్తుకున్నవారు, నేడు ఎందుకు భయపడి, జావకారిపోతున్నారో? అని ప్రశ్నిస్తాడు. 'కరవాక'లో తీరప్రాంత వాసుల వలస వేదనలను ప్రస్తావిస్తాడు. 'నీటితువ్వాల' లో తమ జీవితాలకు ఆసరానిచ్చే జూట్ మిల్లుని, ఊరును, నదిని సుతారంగా సాకుతాడు. 'మార్కెట్ ఓ మహాసర్పం' మార్కెట్ మాయాజాలాన్ని విప్పిజెబుతాడు.

'బొంకుల దిబ్బ' లో భవన నిర్మాణ కూలీలను తలచుకుంటాడు. 'నాకూ ఓ అవార్డును ఇప్పించండి' లో అవార్డులను వెనక్కిచ్చేస్తున్న వాళ్లపై వ్యంగ్యవ్యాఖ్య చేస్తాడు. 'చిగురించే చేతివేళ్లు' కవిత జూట్ మిల్ మిషన్ లో పడి వేళ్లను కోల్పోయిన వారినుద్దేశించి రాసినది. అవమానాలను, అవహేళనలను దిగమింగుకొని, ఆ మొండివేళ్ళే కార్మిక కుటుంబాలను ఎన్నో రకాలుగా ఆదుకున్నాయని ఆర్తితో చెబుతాడు కవి. "మా అమ్మ చిరుగుల చీరను పైటగ చేసి/గోడకు కొట్టిన పసుపు ముద్దలా/మా చెల్లిని కూర్చుండబెట్టి/నలుగురిలో నవ్వులపాలు కాకుండా/అయినవాళ్లకు నాలుగాకులేసి/నెత్తిన రెండక్షంతలేసి లేవదీసాయి..ఆ వేళ్ళే". 'ది మార్నింగ్ సాంగ్' లో "టీ ఒంటరిది కాదు/టీది సామూహికతత్వం/నేలరాలిన టీ చుక్కలకు సైతం/నాలుగు ఈగలనో/చీమలనో కలిపే గుణం ఉంది" ఇలా 'టీ' గురించి మార్క్సిస్ట్ దృష్టిలో ఎంతో అద్భుతంగా చెబుతాడు.

స్పష్టత-నిర్దిష్టత, విశ్వసనీయత-వైరుధ్యం, విశ్వజనీనత-మానవీయత, సైద్ధాంతికత-ఆచరణ, మొదలగు లక్షణాలు ప్రతి కవితలోనూ గోచరిస్తాయి. అందువల్ల ప్రతి కవిత పాఠకుడ్ని మెలిపెడుతోంది. నాజూకుతనంలో కరకుతనం, ప్రశాంతతలో అల్లకల్లోలం, ఆహ్లాదంలో వైప్లవం సృష్టించడం ఈ కవికి బాగా తెలుసు. అందుకే ఈ కవితా సంపుటి ఆద్యంతమూ గొప్ప అనుభూతులను పంచుతుంది. ఇందులో చక్కగా అనువదింపబడిన ఆరు అనువాద కవితలు అదనంగా మన మనసుల్ని మరింత పిండేస్తాయి. మొత్తం 58 కవితలను జల్లెడిపట్టి చూస్తే, ఏ వాక్యమూ అసందర్భం, అసమంజసం, అసంగతం అనిపించదు.

**పిల్లా తిరుపతిరావు%౫7095184846**

# పాపకొల్లు బడిపిల్లల "పసిడి కథలు"





విద్యార్థులకు బాష పట్ల మమకారం కలిగించి భాషాభివృద్ధి కలిగేలా వారిని ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తీసేవారు నిజమైనటువంటి గురువులుగా చెప్పవచ్చు. పిల్లలు కథలు చెబితే వింటారు కానీ ఆ పిల్లలే కథలు రాస్తే ఎంత బాగుంటుంది .చిన్నచిన్న ఊహలకు మెరుగైన ఆలోచనలు తోడైతే అద్భుతమైనటువంటి కథలు వస్తాయన డంలో ఎంత మాత్రం సందేహం లేదు. విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడానికి వారిలో సృజనను వెలికితీయడానికి వారు సరైన దిశలో పయనించడానికి చాలామంది ఉపాధ్యాయులు ప్రయత్నం చేస్తుంటారు. విద్యార్థుల చేత ఉత్తమ కథలను రాయించి వాటిని సంకలనంగా ఎన్నో పుస్తకాలను తీసుకొచ్చిన తెలుగు భాష ఉపాధ్యాయిని శ్రీమతి వురిమల్ల సునంద గారు అభినందనీయురాలు .తాను ఏ పాఠశాలలో పనిచేసిన తాను పుస్తకాన్ని ప్రచురించడమే కాకుండా, పిల్లలతో కథలు రాయించి సంపాదకులుగా వ్యవహరించి ఎన్నెన్నో కథల పుస్తకాలను వెలువరించడంలో ముందు వరుసలో ఉంటారు. అంతేకాకుండా వురిమల్ల సునంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కథల పోటీలు కూడా నిర్వహించి ఆ బహుమతులను కూడా ప్రధానం చేయడం వారికి సాహిత్యం పట్ల ఉన్నటువంటి మక్కువ అని చెప్పవచ్చు. అంతేకాకుండా రాబోయే తరాల వారికి బాల సాహిత్యాన్ని అందించడంలో తన వంతు ప్రయత్నం చేస్తున్నారన్నడం అతిశయోక్తి కాదు. అలాంటి సునంద గారి సంపాదకత్వంలో వచ్చినటువంటి బడి పిల్లల కథల పుస్తకం "పాపకొల్లు పసిడి కథలు". ఈ పసిడి కథలు సంకలనంలో మొత్తం 25 కథలు ఉన్నాయి. ఈ కథలను రాసినటువంటి చిన్నారులకు మనస్ఫూర్తిగా ఆశీస్సులు. ఈ కథలను రాయడంలో వారికి మెలకువలను నేర్పించి బాల రచయితలు తీర్చిదిద్దిన సునంద గారు చాలా గొప్పవారు ."ఆడపిల్ల కథ"లో ఆడపిల్ల ఎవరికి బరువు కాకూడదు అంటూ ,కే. జ్యోతి రాసిన కథ. మగ ఆడ ఎవరైనా సరే ఇంటికి వెలుగులు అనుకున్నప్పుడే మన సమాజం బాగుపడుతుందని కథ ద్వారా తెలిపింది. చాలా చక్కటి సందేశం తో కూడిన కథ. ఈ సందర్భంగా చిన్నారికి శుభాకాంక్షలు.మరో ఆణిముత్యం లాంటి కథ "ప్రతి నిమిషం" రాసింది వర్షిత సమయాన్ని వృధా చేయవద్దని సమయపాలనతో ఏదైనా సాధించవచ్చనే మంచి నీతిని, విలువైన సమాచారాన్ని బాల రచయిత్రి అందించింది .మనిషికి ఆభరణం మంచితనమే .మనం చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి .అని ఆ చిన్నారి కథ ద్వారా కోరుకున్నది.

"ప్రవళిక పట్టుదల" కథలో తల్లిదండ్రులను నొప్పించకుండా తమ్ముడి మీద ఈర్ష పడకుండా విద్య సుగంధాన్ని అందుకున్న విధానం చాలా బాగుంది. మేఘన ఈ కథను చాలా చక్కగా తీర్చిదిద్దింది."కలిసి ఉంటే" అనే మరో కథను యశస్విని ఉమ్మడి కుటుంబాన్ని గురించి చాలా చక్కగా ఎంతో అనుభవం ఉన్నటువంటి పెద్దమనిషిగా రాయడం చాలా బాగుంది. ఉమ్మడి కుటుంబాలు ధైర్యాన్ని ఇస్తాయని, ప్రేమను పంచుతాయని విషయాన్ని సూటిగా చెప్పింది. ఈ కథను చక్కగా తీర్చిదిద్దింది.

స్నేహంలో కులమత బేధాలు ఉండకూడదని పగలు కుట్రలు లేనటువంటిదే స్వచ్ఛమైన స్నేహం అని కష్టసుఖాల్లో పాలుపంచుకునేది నిజమైన స్నేహం అనే మంచి సందేశాన్ని "నిజమైన స్నేహం" అనే కథలో లావణ్య చాలా చక్కగా తెలియజేసింది.

ఇలా ప్రతి ఒక కథ గురించి చెబితే ఒక్కో సందేశాన్ని నీతిని నైతిక విలువలను తెలియజేసే విధంగా ఈ కథలన్నీ చిన్నారి విద్యార్థులు రాయడం నిజంగా అభినందనీయం మార్గదర్శకులుగా ఉరిమల సునంద గారు వీరిని రతనాలుగా మార్చడం కోసమెరుపు ఇలాంటి కథలు విద్యార్థుల కలం నుండి మరెన్నో రావాలని కోరుకుంటూ విద్యార్థులకు సంపాదకులకు అభినందనలు శుభాకాంక్షలు

పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 80 , పుస్తకం ధర 50 రూపాయలు

**పుస్తక ప్రతులకు: వురిమళ్ల సునందబిభోగరాజు ఉపేంద్రరావు , బుర్హాన్ పురం. ఖమ్మం జిల్లా చరవాణి:9441815722**

**పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్ , 9441762105**

# పుస్తకాల తోటలో (41)

**డా: అమ్మిన @ 77298 83223**

తెలంగాణ మాగాణంలో బాలసాహిత్యపు పంటలది ఒక విశిష్ట స్థానం సంతరించుకొని ముందుకు సాగుతున్న విషయం అందరికీ విదితమే!! అందులో భాగంగానే పెద్దపల్లి జిల్లా నరసింహులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నాటి 9 వ తరగతి విద్యార్థిని వేల్పుల శ్రీలత వ్రాసిన "నిజమైన స్నేహితులు" కథా సంపుటి, తెలంగాణ పిల్లల బాల సాహితీ ప్రతిభకు పట్టాభిషేకం చేస్తుంది, తన తెలుగు గురువు కందుకూరి భాస్కర్ మార్గదర్శనంలో వెలువరించిన ఈ కథా సంపుటి అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది.

మొత్తం డజను కథలు గల ఈ సంపుటి అన్ని విధాలా ఎన్నో ప్రత్యేకతలు కలబోసుకుంది. చిన్నారి శ్రీలత వ్రాసిన ఈ కథల్లో వాస్తవ సమాజ చిత్రణ జరిగింది, ఎక్కడ కల్పితాలకు తావియ్యలేదు, దీనినిబట్టి పెద్దలు బాలసాహిత్యం రాస్తున్న పెద్దవారు గమనించాలి, నేటితరం ఆధునిక బాలలు ఎలాంటి కథలు కోరుకుంటున్నారో!!

"స్నేహితురాలి సలహా" నుంచి "పెద్దల మాట చద్ది మూట" వరకు గల ఈ సంపుటిలోని ప్రతి కథ ఒక నీతితో కూడిన సందేశాన్ని అందించింది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్య యొక్క విశిష్టత వివరిస్తూ ఒక అనాధ బాలిక పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎలా ఎదిగిందో నేటి వర్తమాన స్థితిగతులను అన్వయిస్తూ తెలిపిన కథ స్నేహితురాలి సలహా.

పరుల కోసం పాటుపడే వారంతా ప్రతిభావంతులే అన్న మంచి నీతిని అన్వయిస్తూ జామ చెట్టు, అరిట చెట్టు, యొక్క ప్రత్యేకతలను చిలుక సాయంగా చక్కగా కథీకరించింది చిన్నారి వేల్పుల శ్రీలత, పెద్దల మాట వినకపోతే కలిగే నష్టాలను కళ్ళకు కడుతూ ఆకతాయి అల్లరి పిల్లల కళ్ళు తెరిపిస్తుంది "పెద్దల మాట సద్ది మూట" కథ,

నేటి ఆధునిక కాలంలో చేతివృత్తుల వారిలో రావాల్సిన మార్పు గురించి ఎంతో ముందు చూపుతో వ్రాసిన కథ "నందు ప్రయత్నం"

వయసు చిన్నదైనా మనసు పెద్దది అనే నిజం నిరూపించింది చిన్నారి రచయిత్రి శ్రీలత ఈ కథలో.

ఆడపిల్లను చిన్నచూపు చూడకూడదు అనే హెచ్చరిక చేయడమే కాక ప్రతిభకు ఆడ మగ తేడా లేదని నిరూపించింది ఆడపిల్ల కథ,

బద్ధకస్తుడైన నందులో అతని స్నేహితులు చేసిన యుక్తిదాయకమైన పనితో అతనిలో బద్ధకం ఎలా వదిలింది తను వారిని అసలైన మిత్రులుగా స్వీకరించిన తీరు తెలియాలి అంటే "నిజమైన స్నేహితులు" కథ ఆసాంతం చదవాలి.





మన చేసే సాయం ఊరికి పోదు అది మరో రూపంలో మనకు తప్పకుండా సాయం చేస్తుంది అనే నగ్నసత్యం చాటిన మంచి కథ "పక్షుల సాయం".

పిల్లలలోని ఇష్టాలను గమనించి ఆ దిశగా వారిని ప్రోత్సహించి అద్భుతాలు సాధించవచ్చు అనే సత్యాన్ని చాటి పెద్దల బాధ్యతను గుర్తు చేసిన మంచి కథ "ప్రోత్సాహం"

అలాగే ఎవరు గొప్ప?, జాతీయ జెండా, తదితర కథలు పిల్లల మనసులకు హత్తుకునే విధంగా ఉన్నాయి.

9వ తరగతి విద్యార్థి శ్రీలత వ్రాసిన ఈ కథలకు ఆమె సోపతులు కథాచిత్రాలు గీయడం మరో విశేషం, అంతేగాక ఈ కథలను పుస్తక రూపంలో ప్రచురణకు ఆర్థిక సాయం చేసిన "ఏనుగు దయానంద రెడ్డి" గారి దాతృత్వం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది, బహు విశేషాల సంగమమైన ఈ "నిజమైన స్నేహితులు" కథా సంపుటి నేటి బాల్యానికి ఎంతో భరోసాను అందిస్తుంది.

నిజమైన స్నేహితులు (పిల్లల కథలు), రచన:- కుమారి వేల్పుల శ్రీలత, పేజీలు:36, వెల:50/-రూ, ప్రతులకు కందుకూరి భాస్కర్, సెల్:97034 87088.

## మహీంద్రా థార్ రోక్స్ డాల్బీ అట్మోస్ వచ్చేస్తోంది

ప్రపంచ అగ్రగామి డాల్బీ లాబొరేటరీస్ మరియు భారతదేశంలోని ప్రముఖ ఎస్యువి తయారీదారు మహీంద్రా %ు% మహీంద్రా లిమిటెడ్ మరియు మహీంద్రా థార్ రోక్స్ ఎమ్ఎక్స్ 7 ఎల్ వేరియంట్లో డాల్బీ అట్మోస్ను ప్రవేశపెట్టినట్లు ప్రకటించాయి. ఇది ప్రపంచ ఎస్యువి మార్కెట్లో మొట్టమొదటి ఆవిష్కరణ – డాల్బీ అట్మోస్ ద్వారా శక్తినిచ్చే 4-ఛానల్ ఇమ్మర్సివ్ ఆడియోను వాహనంలోకి అనుసంధానించడం. థార్ రోక్స్ వక్రతలపై శ్రవణ అనుభవాన్ని పునర్నిర్వచిస్తుంది. మీరు పట్టణ వీధుల గుండా ప్రయాణిస్తున్నా లేదా మారుమూల మార్గాలను నావిగేట్ చేస్తున్నా, డాల్బీ అట్మోస్ ప్రతి ప్రయాణాన్ని మెరుగుపరుస్తుంది, ధ్వని సాటిలేని లోతు మరియు వాస్తవికతతో మీ చుట్టూ స్వేచ్ఛగా కదలడానికి వీలు కల్పిస్తుంది. .
డాల్బీ లాబొరేటరీస్ కమర్షియల్ పార్టనర్షిప్స్ – ఐఎంఈఏ సీనియర్ డైరెక్టర్ కరణ్ గ్రోవర్ మాట్లాడుతూ "మహీంద్రాతో మా సహకారం కస్టమర్లకు, ముఖ్యంగా భారతదేశం లోని వారికి తీసుకురాగల అవకాశాల గురించి మేము సంతోషిస్తున్నాము. థార్ రోక్స్ ఎమ్ఎక్స్ 7 ఎల్ లో డాల్బీ అట్మోస్తో, ఇంటీరియర్ క్యాబిన్ను చక్కగా వ్యక్తీకరించిన కదిలే హాల్గా మార్చడం ద్వారా మేము కారు ప్రయాణాన్ని పూర్తిగా కొత్త స్థాయికి తీసుకువెళ్తున్నాము, ప్రతి డ్రైవ్ను థార్ రోక్స్ ఎమ్ఎక్స్ 7 ఎల్ సాహసోపేత స్ఫూర్తిని పూర్తి చేసే లీనమయ్యే ఆడియో అనుభవంగా మారుస్తున్నాము." అని అన్నారు.




## ఐకానిక్ ఫోక్స్ వ్యాగన్ గోల్ఫ్ వచ్చేసింది



భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గోల్ఫ్ జిటిఐ ధరను ఫోక్స్వ్యాగన్ నేడు ప్రకటించింది. ఐకానిక్ హాట్ హ్యాచ్ గణనీయమైన డిమాండ్ను వినియోగదారుల నుంచి అందుకుంది. విడుదలకు ముందే ఎక్కువ మంది బుక్ చేసుకొని కొనుగోలుకు ముందుకు వచ్చారు. బ్రాండ్ భారతదేశంలో తాజా ఎంకె 8.5 గోల్ఫ్ జిటిఐని రూ. 52.99 లక్షలకు (ఎక్స్-షోరూమ్ పరిచయ ధర) విడుదల చేసింది.
ఫోక్స్వ్యాగన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ నితిన్ కోహ్లీ మాట్లాడుతూ, "గోల్ఫ్ జిటిఐని దేశానికి తీసుకురావడం కేవలం ఒక ఉత్పత్తి విడుదల కన్నా ఎక్కువ- ఇది ఒక వాం 'సత్యం పొందింపు. భారతీయ వినియోగదారులు వారసత్వం, డిజైన్, సాంకేతికతను కూడా విలువైన పనితీరు ప్రేమికులుగా మార్పు చెందారు. ఇప్పుడు జిటిఐ వాటన్నింటిని ఫోక్స్వ్యాగన్ స్ఫూర్తిని సూచించే-అవిష్కరణ, డ్రైవింగ్ ఆనందం, డైనమిక్ పనితీరు మరియు స్పోర్టినెస్ ఒక లెజెండరీ ప్యాకేజీలో తీసుకువస్తున్నాం" అని వివరించారు.

## మారియట్ బోన్ వాయ్ 'మెంబర్స్ గెట్ ఈవెన్ మోర్'

మారియట్ ఇంటర్నేషనల్ అవార్డు గెలుచుకున్న ట్రావెల్ ప్రోగ్రామ్, భారతదేశంలోని 127 హోటళ్లలో బసలపై ప్రత్యేకంగా 10% తగ్గింపును సభ్యులకు అందిస్తోంది. ఇప్పటి నుండి జూలై 30, 2025 వరకు ఎప్పుడైనా బుక్ చేసుకోండి మరియు మీ కలల సెలవుదినాన్ని ఒక అడుగు దగ్గరగా తీసుకువచ్చే ప్రత్యేక రేట్లను అన్లాక్ చేయండి. యాప్ & వెబ్సైట్లో అన్ని ఆఫర్లపై కూడా సభ్యులు కొత్త ఆఫర్లు వర్తింపజేయవచ్చు. ఇది నిజంగా దొంగతనం ఒప్పందం!మీరు జలపాతాలను వెంబడిస్తున్నా, కొండపైకి వెళ్లాలని కోరుకుంటున్నా, కుటుంబ విహారయాత్రను ప్లాన్ చేస్తున్నా, లేదా వ్యాపారాన్ని కొంత విశ్రాంతితో కలుపుతున్నా – ఈ పరిమిత-సమయ ఆఫర్ మీరు అన్నింటిని తక్కువ ధరకే కనుగొనడానికి అనుమతిస్తుంది. అంతేకాకుండా, భవిష్యత్తు బసలకు తమ్ముంచుకోవడానికి మీరు మారియట్ బోన్వాయ్ పాయింట్లను సంపాదించడం కొనసాగిస్తారు. జెడబ్ల్యు మారియట్ గోవా, ది సెయింట్ రెగిస్ గోవా, లె మెరిడియన్ మహబలేశ్వర్, వెస్టిన్ హిమాలయాస్ రిసార్ట్ & స్పా, జిమ్ కార్బెట్ మారియట్ రిసార్ట్ & స్పా, కూర్గ్ మారియట్ రిసార్ట్ & స్పా, ఉదయపూర్ మారియట్ హోటల్ మరియు మరెన్నో అద్భుతమైన గమ్యస్థానాలలో తక్కువ ధరకే లగ్జరీని ఆలోచించండి. మారియట్ బోన్వాయ్ సభ్యులు ఉచిత అల్పాహారం మరియు హై-స్పీడ్ వై-ఫై వంటి ప్రయోజనాలను పొందడం కొనసాగిస్తారు మరియు సభ్యుల శ్రేణి ఆధారంగా అదనపు ప్రయోజనాలు కూడా పొందుతారు. మారియట్ బోన్వాయ్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ క్రెడిట్ కార్డు కలిగి ఉన్నారా? ఖర్చు చేసే ప్రతి రూ 150 పై అదనంగా 08 పాయింట్లను సంపాదించండి.

## అజాక్స్ ఇంజనీరింగ్ ఆదాయం 19% పెరిగింది

బెంగళూరు : భారతదేశంలోని ప్రముఖ కాంక్రీటింగ్ పరికరాల తయారీదారు అయిన అజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్, మార్చి 31, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరానికి దాని ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. అజాక్స్ ఇంజనీరింగ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ %ు% సిఈఓ శ్రీ శుభబ్రత సాహా మాట్లాడుతూ, " 25 ఆర్థిక ఏడాది స్థితిస్థాపకత మరియు వ్యూహాత్మక పురోగతి యొక్క సంవత్సరం. సిఈవి - 4 నుండి సిఈవి -5 ఉద్గార నిబంధనలకు నియంత్రణ మార్పు మరియు నెమ్మదిగా మౌలిక సదుపాయాల అమలు వంటి బాహ్య సవాళ్లు ఉన్నప్పటికీ, మేము బలమైన వృద్ధిని సాధించాము, ?2,000 కోట్ల ఆదాయ మైలురాయిని దాటాము మరియు లాభదాయకతను కొనసాగించాము. సెల్ఫ్-లోడింగ్ కాంక్రీట్ మిక్సర్ విభాగంలో మా నాయకత్వం 75% మార్కెట్ వాటాతో బలంగా ఉంది, మా నాన్- ఎస్ ఎల్ సిఎం మరియు స్పేర్స్ వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. అన్నారు.
అజాక్స్ ఇంజనీరింగ్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ తహిన్ బసు మాట్లాడుతూ, "మేము 25 ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికం లో అనేక కీలక వ్యాపార రంగాలలో ఆదాయ వృద్ధితో ఆరోగ్యకరమైన పనితీరును అందించాము. ఆర్థిక వివేకంతో వృద్ధిని సమతుల్యం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా బలమైన నగదు స్థానం మరియు లీన్ వర్కింగ్ క్యాపిటల్ సామర్థ్యం, ఆవిష్కరణ మరియు విస్తరణలో పెట్టుబడి పెట్టడానికి మేము మంచి స్థితిలో ఉన్నామని నిర్ధారిస్తాయి. ఈ సంవత్సరం సామర్థ్య నిర్మాణం కారణంగా మార్జిన్ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, మా పెట్టుబడులు ఫలితాలను అందించడం ప్రారంభించినప్పుడు లాభదాయకత సాధారణీకరించబడుతుందని మేము ఆశిస్తున్నాము." అని అన్నారు.

## లాభాల బాటలో విభోర్ స్టీల్ ట్యూబ్స్

ముంబై : హర్యానాకు చెందిన అధిక-నాణ్యత గల స్టీల్ ట్యూబ్లు మరియు పైపుల తయారీ సంస్థ విభోర్ స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్ , మార్చి 31, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో రూ.4.44 కోట్ల స్వతంత్ర నికర లాభాన్ని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో ఇది రూ.4.89 కోట్లు. వరుస ప్రాతిపదికన, డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికంలో నికర లాభం రూ. 3.43 కోట్ల నుండి 28.86 శాతం పెరిగింది. స్వతంత్ర ప్రాతిపదికన నిర్వహణ ఆదాయం సమీక్షలో ఉన్న త్రైమాసికంలో రూ. 288.3 కోట్లుగా ఉంది, గత సంవత్సరం రూ. 291.20 కోట్లుగా ఉంది. వరుసగా, నిర్వహణ ఆదాయం రూ. 247.25 కోట్ల నుండి 16.6 శాతం పెరిగింది. కంపెనీ పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, విభోర్ స్టీల్ ట్యూబ్స్ చైర్మన్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ కౌశిక్ మాట్లాడుతూ, "భారతదేశంలో ఉక్కు వినియోగం ప్రపంచ ధోరణులను అధిగమించింది మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం స్థిరంగా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బలమైన ఊపును చూస్తోంది. మా టాప్లైన్లో వరుస ప్రాతిపదికన గణనీయమైన మెరుగుదలను మేము చూస్తున్నాము. మౌలిక సదుపాయాలు, గృహనిర్మాణం మరియు ఆటోమొబైల్ వంటి రంగాల నుండి మంచి డిమాండ్ ఉండటంతో రాబోయే త్రైమాసికాల్లో వృద్ధి ఊపు పెరుగుతుందని మేము ఆశిస్తున్నాము. వాల్యూమ్ పెరుగుదల మరియు అధిక మార్జిన్ విభాగంలో అనేక ఉత్పత్తులను ప్రారంభించడం వల్ల దిగువ స్థాయి మరింత మెరుగుపడుతుందని మేము ఆశిస్తున్నాము." అని అన్నారు

## క్రాంప్టన్ ప్రపంచ ఇంటీరియర్స్ దినోత్సవం

హైదరాబాద్ : వరల్డ్ ఇంటీరియర్స్ డే సందర్భంగా, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, భారతదేశపు నెం.1 ఫ్యాన్ బ్రాండ్, తమ డిజైన్-ఫార్వర్డ్ ఆలోచనను ప్రతిబింబించే తాజా ఆవిష్కరణ సైలెంట్ ప్రో ఫ్లూయిడో వేవ్ ఫ్యాన్ను ఆవిష్కరించింది. ఈ ప్రోడక్ట్తో, క్రాంప్టన్ సీలింగ్ ఫ్యాన్ల యొక్క ఓ కొత్త శకాన్ని మొదలుపెడుతోందిఇక్కడ ఆకృతి (రూపం) పనితీరుతో మిళితమవుతుంది, డిజైన్ పనితీరులో కలిసిపోతుంది. ఒక సాధారణ ఫ్యాన్ను హస్తకళ స్ఫూర్తితో రూపొందించిన డిజైన్ కళాఖండంగా తీర్చిదిద్దుతూ, క్రాంప్టన్ భారత వినియోగదారుల ఇంటీరియర్ డిజైన్ అవసరాలకు కొత్త నిర్వచనాన్ని అందిస్తోంది.
కంపెనీ కొత్తగా ప్రారంభించిన ఉత్పత్తి గురించి మాట్లాడుతూ, మిస్టర్. రజత్ చోప్రా, హోమ్ ఎలక్ట్రికల్స్ %ు% పంప్స్ బిజినెస్ హెడ్, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఇలా అన్నారు, "డిజైన్కు భావోద్వేగాన్ని, అందాన్ని మరియు అర్థాన్ని జోడించే శక్తి ఉంది, రోజువారీ ఉత్పత్తులను మనం అనుభవించే విధానాన్ని మారుస్తుంది. ఒకప్పుడు ఫ్యాన్లను పూర్తిగా క్రియాత్మకంగా భావించే చోట, ఇప్పుడు వ్యక్తిగత శైలికి ప్రతిరూపంగా మరియు ఇంటి అలంకరణలో కీలక అంశంగా మారాయి. క్రాంప్టన్ వద్ద, మేము ఈ మార్పును గుర్తించాము మరియు ప్రకృతి నుండి ప్రేరణ పొందిన కొత్త డిజైన్ ద్వారా ఫ్యాన్ల విభాగాన్ని పునఃరూపకల్పన చేస్తున్నాము. సజావుగా కదలికలు, ఆధునికతను ప్రతిబింబించే ఫ్లూయిడ్ ఆకృతులతో, మేము సౌందర్యాన్ని పనితీరుతో కలిపి ఫ్యాన్లను కేవలం చల్లదనం కలిగించే వస్తువులుగా కాకుండా, ప్రశాంతతను తీసుకువచ్చేవిగా మార్చేస్తున్నాము. ఆవిష్కరణలతో ముందుకు సాగే మా ప్రయాణంలో ఇది ఒక సాహసోపేతమైన అడుగు, ఇక్కడ రూపం మరియు పనితీరు పరిపూర్ణమైన సమన్వయం కలిగి ఉంటాయి." అన్నారు.

# అపోలో హాస్పిటల్స్ ఆర్థిక ఏడాది ఫలితాలు

FY25 కన్సాలిడేటెడ్ ఆదాయం రూ. 20,000 కోట్ల మైలురాయిని దాటింది ఆర్థిక ఏడాది 25 హెల్త్కేర్ సర్వీసెస్ ఆదాయం రూ. 10,000 కోట్ల మైలు రాయిని దాటింది 25 ఆర్థిక ఏడాది చివరి త్రూమాసికంలో కన్సాలిడేటెడ్ ఆదాయం 13% పెరిగి రూ. 5,592 కోట్లకు చేరుకుంది FY25 కన్సాలిడేటెడ్ ఆదాయం 14% పెరిగి రూ. 21, 794 కోట్లకు చేరుకుంది 25ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికం కన్సాలిడేటెడ్ పాట్ రూ. 390 కోట్లకు చేరుకుంది, 54% వృద్ధి 25 ఆర్థిక ఏడాది కన్సాలిడేటెడ్ పాట్ రూ. 1,446 కోట్లు, వార్షిక వృద్ధి 61% ఒక్కో షేరుకు రూ. 10 చొప్పున తుది డివిడెండ్, దీని ద్వారా ఒక్కో షేరుకు రూ. 5 ముఖ విలువతో మొత్తం రూ. 19 డివిడెండ్ లభిస్తుంది. ఇప్పటికే ఉన్న 200 పడకల ఆసుపత్రిని (లీజు సౌకర్యం) స్వాధీనం చేసుకోవడం. దశ 2: సమీపంలో 500 పడకల గ్రీన్ఫీల్డ్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం నగరంలో కొనసాగుతున్న బ్రౌన్ఫీల్డ్ విస్తరణలతో, బెంగళూరులో మొత్తం పడకల బలం ది 1,500 పడకలు అవుతుంది. హైదరాబాద్లో ప్రస్తుత జూబ్లీ హిల్స్ మరియు సికింద్రాబాద్ సౌకర్యాలలో బ్రౌన్ఫీల్డ్ విస్తరణ ద్వారా 160 పడకల బ్రౌన్ఫీల్డ్ విస్తరణ. అపోలో హాస్పిటల్స్ 3 నుండి 4 సంవత్సరాల కాలంలో 4,300 పడకలను జోడించడానికి కట్టుబడి ఉంది, 26 ఆర్థిక ఏడాది నుండి మొత్తం మూలధన వ్యయం రూ. 8,000 కోట్లకు పైగా, మిగిలిన మూలధన వ్యయం రూ. 6,000 కోట్లకు పైగా ఉంటుంది.
అపోలో హాస్పిటల్స్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి మాట్లాడుతూ, "అపోలోలో, మా లక్ష్యం ఎల్లప్పుడూ అనారోగ్యానికి చికిత్స చేయడం కంటే ఎక్కువగా ఉంటుంది – ఇది ప్రతి వ్యక్తి ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి వీలు కల్పించడం. 2ఆర్థిక ఏడాది 5 ఒక నిర్వచనాత్మక సంవత్సరం. ఆదాయాలు ?20, 000 కోట్లు దాటడం మరియు హెల్త్కేర్ సర్వీసెస్ ? 11,000 కోట్లు దాటడంతో, భారతదేశం అంతటా మరియు అంతకు మించి మాపై ఉంచిన నమ్మకంతో మేము వినయంగా ఉన్నాము. అని అన్నారు.




## క్యూఎంఎస్ మెడికల్ అలైడ్ సర్వీసెస్ ఆర్థిక ఫలితాలు

ముంబై : ప్రముఖ హోలిస్టిక్ హెల్త్కేర్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ కంపెనీQMS మెడికల్ అలైడ్ సర్వీసెస్, మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన నికర లాభంలో 134.36 శాతం వృద్ధిని రూ.3.61 కోట్లకు చేరుకుంది, గత సంవత్సరం ఇదే కాలంలో అధిక ఆదాయాలు మరియు మెరుగైన డిమాండ్ ఫలితంగా ఇది రూ.1.54కోట్లుగా ఉంది.సమీక్షా త్రైమా సికంలో ఏకీకృత ప్రాతిపదికన నిర్వహణ ఆదాయం రూ.44.58 కోట్లుగా ఉంది, గత సంవత్సరం ఇదే కాలంలో రూ.32.29 కోట్లుగా ఉంది. మార్చి 31, 2025తో ముగిసిన పూర్తి సంవత్సరా నికి, కంపెనీ నికర లాభంలో ఏకీకృత ప్రాతిపది కన 52.16 శాతంవృద్ధిని రూ.13.70 కోట్లుగా నమోదు చేసింది, గత సంవత్సరం ఇదే కాలంలో రూ.9.00 కోట్లుగా ఉంది. 2024-25లో నిర్వహణ ఆదాయం 27.75 శాతం పెరిగి రూ.156.01 కోట్లుగా ఉంది, గత సంవత్సరం రూ.122.13 కోట్లుగా ఉంది.మార్చి 31, 2025తో ముగిసిన పూర్తి సంవత్సరానికి ఈబిఐటిడిఏ రూ.6.38 కోట్లుగా రూ. 25.41కోట్లుగా ఉంది,గత సంవత్సరం ఇదే కాలాల నుండి వరుసగా 61.51 శాతం మరియు 38.49 శాతం పెరుగుదల.
కంపెనీ పనితీరుపై క్యూఎంఎస్ మెడి కల్ అలైడ్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ మఖిజా మాట్లాడుతూ, "మా ప్రధాన వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికి కొత్త వ్యాపార నిలువు వరుసలు మరియు భౌగోళిక ప్రాంతాలలోకి ప్రవే శించడానికి మా నిరంతర ప్రయత్నాల మద్దతుతో మా టాప్లైన్లో స్థిరమైన వృద్ధిని మేము చూస్తున్నా ము. గత 15 సంవత్సరాలలో 1000 కి పైగా ప్రాజెక్టులను నిర్వహించి, 60కి పైగా ఎంటర్ప్రైజ్ క్లయింట్లతో భాగస్వామ్యాలను అభివృద్ధి చేసిన సారథి హెల్త్కేర్లో మెజారిటీ వాటాను కొనుగోలు చేయడం మా కంపెనీకి శుభసూచకం. దేశవ్యాప్తంగా మా అనుకూలీకరించిన రోగి సేవ/ఔట్రీచ్ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి భారీ సామర్థ్యం ఉందని మేము విశ్వసిస్తున్నాము. మా మార్జిన్లను పెంచడానికి సహాయపడిన స్థిరమైన ఖర్చు-తగ్గిం పు వ్యూహాలను కూడా మేము అమలు చేసాము." అని అన్నారు.

## చెల్లింపుల్లో ఇండెల్ మనీ 69% వార్షిక వృద్ధి

ముంబై :దేశంలోని ప్రముఖ బంగారు రుణ ఎన్బిఎఫ్సి లలో ఒకటైన ఇండెల్ మనీ, నిర్వహణలో ఉన్న ఆస్తులులో వార్షికంగా 52% వృద్ధిని ప్రకటించింది, దీనితో మొత్తం ఆస్తులు రూ. 2,400 కోట్లకు చేరుకున్నాయి. ఈ సంవత్సరానికి కంపెనీ రూ. 61 కోట్ల లాభాన్ని కూడా నివేదించింది, ఇది సంవత్సరానికి 10% వృద్ధిని నమోదు చేసింది. ఇండెల్ మనీ నివేదించిన ఎన్పిఏ సొంత ఆస్తులలో 1.35% వద్దఉంది, గత సంవత్సరం 3.17%తో పోలిస్తే ఆస్తి నాణ్యతలో గణనీయమైన మెరుగుదలను హైలైట్ చేస్తుంది.
కంపెనీకి బంగారు రుణాలు ప్రధాన ఆధారం, మొత్తం ఏయుఎంలో ఇవి 94% ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ తన పంపిణీలలో 69% వార్షిక వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇండెల్ మనీ రూ. 10,000 కోట్ల పంపిణీలు మరియు ఏయుఎం లో రూ. 4,000 కోట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండెల్ మనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు సిఈఓ ఉమేష్ మోహనన్మాట్లాడుతూ: "సవాలుతో కూడిన వాతావరణం ఉన్నప్పటికీ, కంపెనీ అద్భుతమైన పూర్తి-సంవత్సర ఫలితాన్ని నమోదు చేసింది, ఇది దాని పంపిణీలలో 69% వృద్ధి మరియు ఏయుఎంలో 52% వృద్ధిలో ప్రతిబింబిస్తుంది. రాబోయే త్రైమాసికాల్లో వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉన్నందున మరియు ఆర్థిక వృద్ధి పుంజుకునే అవకాశం ఉన్నందున, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గురించి కూడా మేము చాలా ఆశాజనకంగా ఉన్నాము. మొత్తం క్రెడిట్ పరిస్థితి కూడా మెరుగుపడుతుంది. ఫలితంగా, ముఖ్యంగా రికార్డు బంగారం ధరల నేపథ్యంలో."రాబోయే రోజుల్లో దేశీయ వినియోగం ఊపందుకుంటుంది. సహజంగానే, బంగారు రుణ డిమాండ్ కూడా పెరుగుతుంది, అన్నారు.

## ఈఎఫ్సి ఇండియా 71.7% వృద్ధి

పూణే : ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు డిజైన్ కంపెనీ, ఈఎఫ్ సి లిమిటెడ్, మార్చి 31, 2025తో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన నికర లాభంలో 71.7 శాతం వృద్ధిని నమోదు చేసి రూ.47.97 కోట్లకు చేరుకుంది, గత సంవత్సరం ఇదే కాలంలో నిర్వహించబడిన సేవలు మరియు డిజైన్ మరియు నిర్మాణ సేవలకు బలమైన డిమాండ్ ఉండటంతో ఇది రూ.27.94 కోట్లకు చేరుకుంది.
సమీక్షా త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన కార్యకలాపాల నుండి వచ్చే ఆదాయం 126.4 శాతం పెరిగి రూ.211.01 కోట్లకు చేరుకుంది, గత సంవత్సరం రూ.93.2 కోట్లుగా ఉంది. ఫలితాలపై ఈఎఫ్సి లిమిటెడ్ వ్యవస్థాప కుడు & సిఈఓ ఉమేష్ సహాయ్ మాట్లాడుతూ, "మా మేనేజ్డ్ సర్వీసెస్ మరియు డిజైన్ & బిల్డ్ సర్వీసెస్ ఆఫర్లకు ఉన్న బలమైన అంతర్లీన డిమాండ్ను ప్రతిబింబంగా, బలమైన ఫలితాల సమితితో FY25ని ముగించడం మాకు సంతోషం గా ఉంది. అంతేకాకుండా, మా ఇంటిగ్రేటెడ్ బిజినెస్ మోడల్ భవిష్యత్తు కోసం మమ్మల్ని బాగా ఉంచుతుంది. బలమైన లాభదాయకత మా వ్యాపా ర నమూనా యొక్క బలాన్ని కూడా నొక్కి చెబుతుంది,
ఇది మేము ప్రస్తుత స్థాయికి మించి కార్యకలాపాలను స్కేల్ చేస్తున్నప్పుడు మెరుగుపడుతుంది. గడిచిన సంవత్సరం కంపెనీకి ముఖ్యమైన మైలురాళ్ల సంవత్సరం. సంవత్సరంలో, మేము పూణేలో నిర్వహించబడే వర్క్స్పేస్ కంపెనీ అయిన బిగ్బాక్స్ వెంచర్స్ యొక్క వ్యూహాత్మక కొనుగోలును ముగించాము. మా దీర్ఘకాలిక వ్యాపార వ్యూహాలలో భాగంగా మేము కొన్ని ప్రధాన ప్రదేశాలలో ఆస్తులను కూడా సంపాదించాము. డిజైన్ %ు% బిల్డ్ వర్టికల్లో మా అద్భుతమైన వృద్ధి కంపెనీ భవిష్యత్తు వ్యూహాత్మక వృద్ధికి మంచిదని మేము నమ్ముతున్నాము." అని అన్నారు.

## యమ్మీ బీ సుగర్ ఫ్రీ బోబా టీ

హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ కేఫ్ చైన్ అయిన యమ్మీ బీ, అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాల ట్రెండ్ – బోబా టీకి కొత్త, ఉత్తేజకరమైన మలుపును తీసుకువస్తోంది. బ్రాండ్ యొక్క కొత్త ఆఫర్, షుగర్-ఫ్రీ బోబా టీ, ఇప్పుడు ప్రత్యేకంగా స్విగ్గీ మరియు జొమాటోలలో అందుబాటులో ఉంది. ఈ విడుదలతో, యమ్మీ బీ అద్భుతమైన రుచిని అపరాధ భావన లేని ఆనందంతో మిళితం చేస్తుంది, దీని వలన వినియోగదారులు రుచి విషయంలో రాజీ పడకుండా బోబా టీ క్రేజ్లో మునిగిపోతారు.
షుగర్-ఫ్రీ బోబా టీతో, యమ్మీ బీ క్లాసిక్ బోబా టీ యొక్క రుచికరమైన, చక్కెర-రహిత వెర్షన్ను అందించడం ద్వారా ఈ అత్యంత ప్రజాదరణ పొందిన ట్రెండ్ను కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది. కొత్త షుగర్-ఫ్రీ బోబా టీ మూడు ఆకర్షణీయమైన రుచులలో వస్తుంది:
1.మామిడి బోబా టీ: పండిన మామిడి పండ్ల గొప్ప, ఉష్ణమండల తీపితో నిండిన ఈ బోబా టీ, మృదువైన టాపియోకా ముత్యాలతో తియ్యని పండ్ల బేస్ను మిళితం చేస్తుంది, మృదువైన మరియు నమలడం యొక్క పరిపూర్ణ సమతుల్యతను సృష్టిస్తుంది.
2. థాయ్ బోబా టీ: సాంప్రదాయ థాయ్ టీ యొక్క బోల్డ్ మరియు సుగంధ రుచుల నుండి ప్రేరణ పొందిన ఈ క్రీమీ పానీయం టాపియోకా ముత్యాల సంతృప్తికరమైన నమలడం ద్వారా అంగిలిపై నృత్యం చేసే ఉత్సాహభరితమైన, మసాలా కిక్కు అందిస్తుంది.
3. మాచా బోబా టీ: మాచా ప్రియుల కోసం, ప్రీమియం మాచా మరియు చల్లబడిన పాల యొక్క ఈ రిఫ్రెషింగ్, మృదువైన మిశ్రమం శుభ్రమైన, మట్టి రుచిని అందిస్తుంది, ప్రతి సిప్పు మెరుగుపరిచే ఆకృతిని కలిగి ఉండేలా నమిలే టాపియోకా ముత్యాలతో జత చేయబడింది.
"బోబా టీ ప్రపంచ సంచలనంగా మారడాన్ని మేము చూశాము, ముఖ్యంగా తమ పానీయాలను ఆస్వాదించడానికి మరింత సృజనాత్మక మార్గాలను వెతుకుతున్న యువ వినియోగదారులలో," అని యమ్మీ బీ సిఈఓ మరియు వ్యవస్థాపకుడు సందీప్ జంగాల అన్నారు. "మా చక్కెర రహిత బోబా టీతో, మేము ఈ ప్రియమైన పానీయానికి రుచికరమైన మలుపును తీసుకువస్తున్నాము, వినియోగదారులు అపరాధ భావన లేకుండా అన్ని రుచిని ఆస్వాదించడానికి వీలు కల్పిస్తున్నాము." అని అన్నారు.




## ఏఆర్ ఏపిఎల్ ఆర్థిక ఏడాది ఫలితాలు

పారిశ్రామిక ఆటోమేషన్ మరియు స్మార్ట్ రోబోటిక్ సొల్యూషన్స్లో అగ్రగామి అయిన అఫర్డబుల్ రోబో టిక్ అండ్ ఆటోమేషన్ లిమిటెడ్ 31 మార్చి 2025తో ముగిసిన సంవత్సరానికి దాని ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది, ఇది నిరంతర కార్యాచరణ స్థితిస్థా పకత, దృష్టి కేంద్రీకరించిన పెట్టుబడులు మరియు దాని అంతర్జాతీయ విస్తరణ రోడ్ మ్యాప్ లో స్థిరమైన పురోగతిని ప్రతిబింబిస్తుంది.
స్వతంత్ర వ్యాపారం కోసం, ఏఆర్ఏపిఎల్ 2025 ఆర్థిక ఏడాదిలో మొత్తం ఆదాయం రూ.160. 68 కోట్లను నివేదించింది, ఇది 2024 ఆర్థిక ఏడాది లో రూ.150.18 కోట్లతో పోలిస్తే 7% వార్షిక వృద్ధిని నమోదు చేసింది. కార్యాచరణ సామర్థ్యాలు మరియు వ్యయ హేతుబద్ధీకరణ చర్యలు పరిశ్రమ వ్యాప్త ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను అధిగమించడంతో కంపెనీ రూ.14.39 కోట్ల ఈబిఐటిడిఏ ని కూడా నమోదు చేసింది, ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే 12% పెరుగుదలను సూచిస్తుంది.
ఏఆర్ఏపిఎల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ పడోల్ మాట్లాడుతూ, "ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు మరియు పెరిగిన ఇన్పుట్ ఖర్చులు ఉన్నప్పటికీ, మేము వ్యూహాత్మక వ్యయ నిర్వహణ, ఆటోమేషన్ మరియు ఇంజనీరింగ్ ఆవిష్కరణలపై దృష్టి సారించడం ద్వారా ఆరోగ్యకరమైన లాభదాయకతను కొనసాగించాము. ఈ సంవత్సరం మార్జిన్లలో స్వల్ప తగ్గింపు అత్యంత పోటీ వాతావరణంలో మార్కెట్ వాటా విస్తరణకు మద్దతు ఇవ్వడానికి ఒక చేతన నిర్ణయం. అంతర్జాతీయ వృద్ధికి, ముఖ్యంగా యుఎస్ మరియు యూరప్లో మేము బలమైన, భవిష్యత్తు-కేంద్రీకృత పునాదిని నిర్మిస్తున్నాము. మా పెట్టుబడులు స్కేలబిలిటీ, ఆవిష్కరణ మరియు ప్రపంచ పోటీతత్వాన్ని నిర్ధారించడం వైపు దృష్టి సారించాయి." అన్నారు.

## 'ఇఫ్కో సహకారిత బంధు అవార్డు'



న్యూఢిల్లీ, మే 29, 2025: ప్రపంచ నంబర్ 1 కోఆపరేటివ్, ఇఫ్కో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పన్నుకు ముందు లాభంగా రూ 3,811 కోట్ల లాభాన్ని నమోదు చేసింది, ఇఫ్కో చైర్మన్ దిలీప్ సంఘాని మీడియాతో మాట్లాడుతూ, ఇఫ్కో అద్భుతమైన వృద్ధి గణాంకాలు "సహకార్ సే సమృద్ధి" కలను సాకారం చేస్తుండటం దేశంలోని మొత్తం సహకార రంగానికి గర్వకారణమని అన్నారు. వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల్లో సొసైటీ ?3000 కోట్లకు పైగా లాభాన్ని నమోదు చేసిందని ఆయన తెలియజేశారు. గత 23 సంవత్సరాలుగా, ఇఫ్కో తన సభ్యులకు చెల్లించిన వాటా మూలధనంపై 20% డివిడెండ్ను రివార్డ్ చేస్తోందని – సమానమైన మరియు స్థిరమైన వృద్ధికి దాని అంకితభావం మరియు నిబద్ధతను హైలైట్ చేస్తోందని ఆయన అన్నారు. కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ మద్దతుతో, విస్తృతమైన అవగాహన ప్రచారాలు మరియు పరిశోధనలు రైతులలో ఉత్పత్తుల ఆమోదాన్ని పెంచడానికి సమాజానికి సహాయపడ్డాయి.
ఇఫ్కో, ఐఎఫ్ఎఫ్ సిఓ బేసల్ మోతాదులో నేల దరఖాస్తు కోసం గ్రాన్యులర్ రూపంలో నానో ఎన్పికె ఎరువులను కూడా విడుదల చేస్తుందని ఐఎఫ్ఎఫ్ సిఓ ఎండి డాక్టర్ యు.ఎస్. అవస్థి పేర్కొన్నారు. నానో ఎన్పికె ఎరువులు మెగ్నీషియం, సల్ఫర్, జింక్ మరియు రాగితో సమృద్ధిగా ఉంటాయి, ఇది పంట ఉత్పాదకతను పెంచడంలో సహాయపడుతుంది మరియు పోషక నష్టాలను తగ్గిస్తుంది. ఇది లిక్విడ్ నానో యూరియా ప్లస్ మరియు లిక్విడ్ నానో డిపిఏ లతో పాటు నేల నుండి సాంప్రదాయ రసాయన ఎరువుల వాడకాన్ని తొలగించగలదు. ఇది ప్రాథమిక పోషకాల యొక్క అధిక వినియోగ సామర్థ్యంతో సమతుల్య పోషణను మరింత ప్రోత్సహిస్తుంది. సూక్ష్మ పోషకాల అవసరాన్ని తీర్చడానికి ఐఎఫ్ఎఫ్ సిఓ 100 ఎంఎల్ బాటిల్ పరిమాణంలో ద్రవ రూపంలో నానో జింక్, నానో కాపర్ను కూడా విడుదల చేస్తుందని ఆయన అన్నారు. నానోటెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, అల్ టెక్నాలజీలను చేర్చడం ద్వారా, ఐఎఫ్ఎఫ్ సిఓ దేశవ్యాప్తంగా వ్యవసాయం %ు% ఆహార విలువ గొలుసును మారుస్తోంది. తక్కువ సమయంలోనే,ఐఎఫ్ఎఫ్ సిఓ నానో ఫెర్టిలైజర్ ప్రపంచ గుర్తింపు పొందింది, బ్రెజిల్, కెన్యా మరియు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా వంటి వివిధ దేశాలు నానోటెక్నాలజీని స్వీకరించడానికి బలమైన ఆసక్తిని వ్యక్తం చేశాయి. ఐఎఫ్ఎఫ్ సిఓ40 కి పైగా దేశాలలో తన ఉనికిని విస్తరించింది, యుఎస్ఏ, బ్రెజిల్, స్లోవేనియా, మారిషస్, జాంబియా, నేపాల్ మరియు బంగ్లాదేశ్లలో అత్యుత్తమ పనితీరు మరియు తగ్గిన ఎరువుల వినియోగం నమోదైంది. దీనితో పాటు, మేనేజింగ్ డైరెక్టర్ కూడా స్వదేశీ ఆవిష్కరణలతో 'దేశీ' విత్తనాలను (బీజ్) సంరక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు, అదే విధంగా ఐఎఫ్ఎఫ్ సిఓ కూడా కలోల్ యూనిట్లో అత్యాధునిక విత్తన ఆవిష్కరణ కేంద్రాన్ని నిర్మించడానికి చొరవ తీసుకుంది.

## సుజ్లాన్ గ్రూప్ వార్షిక ఆడిట్ ఫలితాలు

పుణే : భారతదేశంలో నంబర్ 1 విండ్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన సుజ్లాన్ గ్రూప్, 2024-25 ఆర్థిక సంవత్సరానికి తన నాల్గవ త్రైమాసికం మరియు వార్షిక ఆడిట్ ఫలితాలను ప్రకటించింది.
సుజ్లాన్ గ్రూప్ వైస్ చైర్మన్ గిరీష్ తంతి మాట్లాడుతూ, "25 ఆర్థిక ఏడాది పనితీరు సుజ్లాన్ యొక్క తదుపరి దశ వ్యూహాత్మక పరిణామం మరియు మార్కెట్ నాయకత్వానికి వేదికగా నిలుస్తుంది. దశాబ్దంలో మా అత్యధిక లాభదాయకతను సాధించడం, బలమైన నగదు నిల్వలు మరియు రికార్డ్ ఆర్డర్ బుక్ మా క్రమశిక్షణా వ్యాపార పరివర్తన మరియు పదునైన కార్యాచరణ దృష్టి యొక్క ప్రత్యక్ష ఫలితాలు. భారతదేశం 50 జిడబ్ల్యూ వ్యవస్థాపిత పవన విద్యుత్ సామర్థ్యాన్ని అధిగమించడం ద్వారా కూడా ఒక ముఖ్యమైన మైలురాయిని దాటింది – ఈ ప్రయాణంలో సుజ్లాన్ ప్రముఖ పాత్ర పోషించింది. 2030 నాటికి 100 జిడబ్ల్యూ లక్ష్యం వైపు మనం ముందుకు సాగుతున్నప్పుడు, భారతదేశం ఖచ్చితంగా క్లీన్ ఎనర్జీ నాయకత్వం మరియు వాతావరణ చర్యపై ప్రపంచ కథనాన్ని రూపొందిస్తుంది."
"ఈ సంవత్సరం, మేము సుజ్లాన్ యొక్క ర్యాంప్-అప్ దశను పూర్తి చేసాము, ఇది మా డెలివరీలలో పదునైన పెరుగుదలలో స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. 5.6 జిడబ్ల్యూ మా అత్యున్నత దృఢమైన ఆర్డర్ బుక్తో, మాకు దీర్ఘకాలిక దృశ్యమానత మరియు భవిష్యత్ వృద్ధిని స్కేల్ చేసే మరియు మద్దతు ఇచ్చే సామర్థ్యం ఉంది. ఈ ప్రయత్నాలు భారతదేశంలో శుభ్రమైన, విశ్వసనీయమైన మరియు స్థానికంగా తయారు చేయబడిన పవన శక్తి కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడానికి ఒక దృఢమైన పునాదిని నిర్మించాయి. భారతదేశ ఇంధన ప్రయాణంలో తదుపరి దశలోకి అడుగుపెడుతున్నప్పుడు భద్రత, నాణ్యత, ఈఎస్ జి మరియు కస్టమర్ సంతృప్తిపై మా నిరంతర దృష్టి మాకు మార్గనిర్దేశం చేస్తుంది." ." అన్నారు.

DBS

### వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్లు మా రిమైండర్లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని 12.06.2025న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు 12.06.2025న ఉదయం 11.00 గంటలకు లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్ఫారమ్లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 34434265 | అంగోతు శ్రీను | JADCHERLA | 66.40 | 66.40 |
| 34437663 | M సైదులు | JADCHERLA | 31.60 | 30.60 |
| 96237375 | కుమ్మరి రాములు | MAHABUBNAGAR | 23.60 | 22.40 |
| 14937825 | అంబటి విజయ్ కుమార్ | BODUPPAL | 20.50 | 17.00 |
| 14938341 | ఎనుగల సోమ సుందర్ రెడ్డి | BODUPPAL | 80.00 | 67.50 |
| 46430706 | శ్రీను గడ్డం | MIRYALAGUDA | 45.00 | 43.00 |
| 46636446 | తలారి నాగలక్ష్మి దేవి | MADHAPUR, HYDERABAD | 136.00 | 135.50 |
| 46632777 | తెడ్ల సోమలక్ష్మి | MADHAPUR, HYDERABAD | 62.30 | 60.10 |
| 49837715 | లావడ వీరప్ప | NAVANDGI | 10.70 | 10.70 |
| 49837502 | నిటూరి కాషప్ప | NAVANDGI | 28.65 | 26.65 |

తేదీ : 30.05.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
హైదరాబాద్
సోమవారం
2 జూన్ 2025


# బంగ్లాదేశ్ కరెన్సీపై హిందూ, బౌద్ధ ఆలయాలు

● మాజీ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ ఉన్న కరెన్సీ నోట్ల రద్దు ● కొత్త డిజైన్లతో కూడిన నోట్లను విడుదల చేసిన బంగ్లాదేశ్ సర్కార్

ఢాకా : బంగ్లాదేశ్లోని తాత్కాలిక ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. మాజీ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ చిత్రం ఉన్న కరెన్సీ నోట్ల స్థానంలో కొత్త డిజైన్తో కూడిన నోట్లను విడుదల చేసింది. ఆయన స్థానంలో హిందూ, బౌద్ధ ఆలయాల ఫొటోలను కరెన్సీ నోట్లపై ముద్రిస్తోంది.
జూన్ 1వ తేదీ నుంచి కొత్త నోట్ల జారీ మొదలైంది."కొత్త డిజైన్, సిరీస్ ప్రకారం.. కరెన్సీ నోట్లపై మానవ చిత్రాలు ఉండవు. వీటికి బదులుగా ప్రకృతి, ప్రాచుర్యం పొందిన ప్రదేశాలు ఉంటాయి" అని బంగ్లాదేశ్ బ్యాంక్ అధికార ప్రతినిధి వెల్లడించారు. చారిత్రక ప్రదేశాలతో పాటు హిందూ, బౌద్ధ దేవాలయాల చిత్రాలు ఉంటాయన్నారు. దివంగత చిత్రకారుడు జైనుల్ అబెదిన్ గీసిన కళాఖండాలు కూడా ఉన్నాయని చెప్పారు. మొత్తంగా తొమ్మిది డిజైన్లను రూపొందించగా.. జూన్ 1న కొత్త నోట్లను విడుదల చేశామన్నారు. తూర్పు పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్గా పేరు మార్చుకున్న తర్వాత.. 1972లో కరెన్సీ నోట్లపై ఓ మ్యాప్ను ముద్రించారు. అనంతరం షేక్ హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ చిత్రంతో కూడిన నోట్లను విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయిన తర్వాత తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఆమె తండ్రి ఫొటో ఉన్న కరెన్సీ నోట్లను కొనసాగించారు. తాజాగా ఆయన స్థానంలో కొత్తవాటిని విడుదల చేశారు.



# 'విక్షిత్ భారత్' కు ఏడిపి మద్దతు

● ధైర్యమైన దార్శనికతగా అభివర్ణించిన ఏడిపి అధ్యక్షుడు ● ప్రధానమంత్రి మోడీతో మసాటో కందా భేటీ ● రవాణా వ్యవస్థలు మరియు పట్టణ మౌలిక సదుపాయాలకు చేయూత ● దు సంవత్సరాలలో 10 బిలియన్ల అమెరికన్ డాలర్ల ఆర్థిక సాయం



న్యూఢిల్లీ : ఆసియా అభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు మసాటో కందా మే 31, 2025న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. మెట్రో పొడిగింపులు, ప్రాంతీయ వేగవంతమైన రవాణా వ్యవస్థలు మరియు పట్టణ మౌలిక సదుపాయాలతో సహా భారతదేశ పట్టణ పరివర్తనకు మద్దతు ఇవ్వడానికి ఐదు సంవత్సరాలలో 10 బిలియన్ల అమెరికన్ డాలర్ల ప్రణాళికను ప్రకటించడం ద్వారా కందా తన మూడు రోజుల భారత పర్యటనను ముగించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆసియా అభివృద్ధి బ్యాంకు అధ్యక్షుడు మసాటో కందాను కలిసి, గత దశాబ్దంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నందుకు మరింత ఊపునిచ్చేందుకు తన ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ విషయమై ఎక్స్ సామాజిక మాధ్యమంలో తన పోస్ట్లో, 2047 నాటికి భారతదేశం యొక్క 'విక్షిత్ భారత్' ఆశయానికి తన సంస్థ మద్దతు ఇస్తోందని, దీనిని ఒక ధైర్యమైన దార్శనికతగా అభివర్ణించారు.రాబోయే ఐదు సంవత్సరాలలో మున్సిపల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెట్రో నెట్వర్క్లను విస్తరించడం, కొత్త ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్లను నిర్మించడం మరియు నగర సేవలను ఆధునీకరించడంపై మేము మళ్ళిస్తాము" అని ఆయన అన్నారు. మెట్రో నెట్వర్క్లను విస్తరించడం, కొత్త ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్లను నిర్మించడం మరియు నగర సేవలను ఆధునీకరించడం వంటి రంగాలకు మేము మళ్ళిస్తాము. న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో జరిగిన సమావేశంలో నేను ఈ విషయాన్ని తెలియజేసినందుకు సంతోషంగా ఉంది." "ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ ఆర్థిక వ్యవస్థను పెంచడం, జ్ఞాన సహకారాన్ని మరింతగా పెంచడం మరియు మూలధనాన్ని సమీకరించడం ద్వారా, 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి మరియు దాని 1.4 బిలియన్ ప్రజలకు సమ్మిళిత, స్థితిస్థాపక మరియు స్థిరమైన వృద్ధిని అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని కందా అన్నారు.ఈ క్రమంలోనే ఏడిబి అరిటిఫికల్ ఇంటెలిజెన్స్ ఉపయోగిస్తుందిఅరిటిఫికల్ ఇంటెలిజెన్స్ ఉపయోగిస్తుందని, 1966 నుండి భారత్ స్థాపక ఏడిబి సభ్యుడు మరియు దాని అతిపెద్ద రుణగ్రహీత స్థిరమైన భాగస్వామి అని కందా పేర్కొన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో భారతదేశ అభివృద్ధి ప్రాధాన్యతలకు ఏడిబివి పూర్తి మద్దతు ఉంటుందని కందా తెలియజేశారు."ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ ఆర్థిక సహాయాన్ని పెంచడం, జ్ఞాన సహకారాన్ని మరింతగా పెంచడం మరియు మూలధనాన్ని సమీకరించడం ద్వారా, 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి మరియు దాని 1.4 బిలియన్ల ప్రజలకు సమ్మిళిత, స్థితిస్థాపక మరియు స్థిరమైన వృద్ధిని అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని ఆయన అన్నారు. " మసాటో కందాతో అద్భుతమైన సమావేశం జరిగింది, దీనిలో మేము విస్తృత శ్రేణి సమస్యలపై దృక్పథాలను పంచుకున్నాము. గత దశాబ్దంలో భారతదేశం యొక్క వేగవంతమైన పరివర్తన లెక్కలేనన్ని మందికి శక్తినిచ్చింది మరియు ఈ ప్రయాణానికి మరింత ఊపునిచ్చేందుకు మేము కృషి చేస్తున్నాము!" అని ప్రధాని మోడీ బదులిచ్చారు.కాగా గత నెలలో, కేంద్ర ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ కూడా మిలాన్లో మసాటో కందాను కలిశారు. సమావేశంలో, భారతదేశం ఏడిబి కి కొత్త, వినూత్న ఫైనాన్సింగ్ ఉత్పత్తులు మరియు నమూనాలను మార్గనిర్దేశం చేయడానికి అవకాశాలను అందిస్తుందని ఏడిబికి వివరించిన విషయం విదితమే.భారతదేశం ప్రైవేట్ రంగం నేతృత్వంలోని ఆర్థిక వృద్ధిపై దృష్టి సారిస్తుందని మరియు దివాలా మరియు దివాలా కోడ్, కార్పొరేట్ పన్ను రేటు తగ్గింపు మరియు జిఎస్టి అమలు, ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహకాలు, జాతీయ మౌలిక సదుపాయాల పైప్లైన్, గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ మరియు స్టార్టప్ ఇండియా వంటి సాహసోపేతమైన చౌరవల ద్వారా స్థిరమైన విధానం మరియు నియంత్రణ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తోందని ఆమె నొక్కి చెప్పారు. వ్యాపారాన్ని సులభతరం చేయడానికి ఇతర చర్యలు తీసుకుంటున్నారు.

## ముస్లిం ఓట్ల కోసమే
# ఆపరేషన్ సిందూర్ పై విమర్శలు

● '2026లో మమతా బెనర్జీ ఇంటికివెళ్లటం ఖాయం ● రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే ముర్షిదాబాద్ అల్లర్లు ● మమతా పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా



కోల్కతా : బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా. బుజ్జగింపు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. ఆపరేషన్ సిందూర్ను విమర్శించేది కూడా బంగాల్లోని ముస్లిం ఓట్ బ్యాంక్ కోసమేన్నారు. కోల్కతాలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు.బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పదవీకాలం 2026తో ముగుస్తుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. బంగాల్లో వచ్చే ఏడాది బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో మరణించినా నిశబ్దంగానే ఉన్నారని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ను విమర్శించి, మన దేశ తల్లుల, సోదరీమణులను అపహాస్యం చేస్తుందని ఆరోపించారు. అందుకే 2026లో వచ్చే ఎన్నికల్లో ఆమెకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు."అనేక ఏళ్లుగా కమ్యూనిస్టులు బంగాల్ను పాలించారు. ఆ తర్వాత వచ్చిన మమత, మా, మాతి, మనుష్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ ఆ తర్వాత రాష్ట్రాన్ని అక్రమ చొరబాట్లకు, నేరాలకు, దాడులకు అడ్డాగా చేశారు. మమతా బెనర్జీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో వందలాది మంది బీజేపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు." అని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేసారు.బంగాల్ను అక్రమ చొరబాట్లకు, మహిళలు, హిందువులపై దాడులకు అడ్డాగా మార్చిందని అమిత్ షా దుయ్యబట్టారు. బీఎస్ఎఫ్ కోసం అవసరమైన భూమిని టీఎంసీ ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. బీఎస్ఎఫ్కు అవసరమైన భూమిని కేటాయిస్తే అక్రమ చొరబాట్లను అడ్డుకుంటామని చెప్పారు. అక్రమ చొరబాట్ల ద్వారానే ఆ పార్టీ అధికారంలో ఉంటుందని, అందుకనే భూమిని కేటాయించడం లేదని చెప్పారు. ఇటీవల జరిగిన ముర్షిదాబాద్ అల్లర్లు రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతోనే జరిగాయని విమర్శించారు. కేంద్ర హెూం శాఖ అల్లర్లను అ.దుపులోకి తీసుకువచ్చేందుకు బీఎస్ఎఫ్ బలగాలను మోహరించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.




# ఆపరేషన్ సిందూర్పై వ్యాసరచన పోటీలు

● రూ.10వేల ప్రైజ్- ఢిల్లీకి స్పెషల్ గెస్ట్ గా ఆఫర్! ● రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటన

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ పై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. జూన్ 1 నుంచి 30 వరకు మాత్రమే ఈ పోటీలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. "ఈ వ్యాస రచన పోటీలో విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురు విజేతలకు ఒక్కొక్కరికి రూ.10,000 నగదు బహుమతి అందిస్తాం. ఢిల్లీలోని ఎర్రకోటలో నిర్వహించే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు ప్రత్యేక అవకాశం కల్పిస్తాం" అని తెలిపింది."రక్షణ మంత్రిత్వ శాఖ యువతీయువకులు తమ గళాన్ని వినిపించమని ఆహ్వానిస్తోంది. ఆపరేషన్ సిందూర్- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ అనుసరిస్తున్న విధానాన్ని పునర్నిర్వచించడం అనే అంశంపై మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మైగోవ్ ఇండియా లు నిర్వహిస్తున్న ద్విభాషా వ్యాస రచనా పోటీల్లో పాల్గొనండి."అని రక్షణ మంత్రిత్వశాఖ ట్వీట్ చేసింది వ్యాస రచన పోటీ ముఖ్య వివరాలు : పోటీలు జూన్ 1-30 వరకు జరుగుతాయి. ఒక వ్యక్తికి ఒక ఎంట్రీ మాత్రమే ఉంటుంది. హిందీ, ఇంగ్లిష్ భాషల్లో వ్యాస రచన చేయాల్సి ఉంటుంది.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదులు మారణహెూమం సృష్టించారు. పర్యటకులే లక్ష్యంగా దాడులు చేశారు. ముఖ్యంగా హిందూ పురుషులను దారుణంగా కాల్చి చంపారు. ఈ దారుణ ఉగ్రదాడిలో మొత్తం 26 మంది మరణించారు. దీంతో ప్రతీకారం భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ ఆరంభించింది. పాక్, పీవోకేల్లోని 9 ఉగ్రస్థావరాను నేలమట్టం చేసింది.
ఈ దాడిలో 100 మందికి పైగా ఉగ్రవాదులను హతం చేసింది.అయితే పాకిస్థాన్ హమాస్ ఉగ్రవాదుల తరహాలో భారత్పై దాడులకు పాల్పడింది. సరిహద్దుల గ్రామాల్లోని పౌరులపై షెల్లింగ్ చేసింది. డ్రోన్లు, ఫైటర్ జెట్లతో భారత్పై దాడికి యత్నించింది. అయితే పాక్ దాడులను భారత సైనిక దళాలు సమర్థవంతంగా అడ్డుకున్నాయి. పాకిస్థాన్కు చెందిన 50కి పైగా డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేశాయి. అంతేకాదు పాక్ రక్షణ వ్యవస్థలను కూడా తునాతునకలు చేశాయి. దీనితో దిక్కు తోచక, పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చింది. కాల్పుల విరమణ చేసుకుందామని భారత్ను కోరింది. శాంతికాముక దేశమైన భారత్ అందుకు అంగీకరించింది. ఈ విధంగా భారత్, పాక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక 'కొత్త రెడ్ లైన్' గీసింది.

## సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసిన వారిపై
# చర్యలేవీ..?

● కోల్కతాలో ఇన్ఫ్లూయెన్సర్ అరెస్టుపై ఘాటుగా స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం
● టీఎంసీ నేతలపై చర్యలు తీసుకోరా అంటూ మమతని నిలదీసిన పవన్ కల్యాణ్



అమరావతి : ఆపరేషన్ సిందూర్ సమయంలో అభ్యంతరకర పోస్టు పెట్టిన ఇన్ఫ్లూయెన్సర్, న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీని కోల్కతా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ప్రస్తుతం ఇది రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్కల్యాణ్ స్పందించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ మాట్లాడే టీఎంసీ ఎంపీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సనాతన ధర్మంపై మాట్లాడిన వీడియోను పవన్ ఎక్స్లో పోస్టు చేశారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ ఒక వీడియో పోస్టు చేసింది. తన మాటలు కొంత మందికి బాధ కలిగించేవిగా ఉన్నాయని గ్రహించిన ఆమె.. దాన్ని తొలగించి, క్షమాపణలు కూడా చెప్పింది. పశ్చిమ బెంగాల్ పోలీసులు అత్యంత వేగంగా స్పందించి ఆమెపై చర్యలు తీసుకున్నారు. కానీ, సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ కోట్లాది మంది బాధకు కారణమైన అక్కడి నాయకులు, టీఎంసీ ఎంపీల సంగతి ఏంటి? వారి వ్యాఖ్యలకు క్షమాపణలు ఎక్కడ?వారిని ఎందుకు అరెస్టు చేయలేదు? దైవదూషణను ఎప్పుడూ ఖండించాలి. లౌకికవాదం రెండు వైపులా ఉండాలి. ఇది కొందరికి కవచం.. మరికొందరికి ఖడ్గం కాకూడదు. పశ్చిమ బెంగాల్ పోలీసులు అందరిపట్ల ఒకేలా వ్యవహరించాలి" అని పవన్ రాసుకొచ్చారు.పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్పై స్పందించని బాలీవుడ్ నటులను ఉద్దేశిస్తూ శర్మిష్ఠ సామాజిక మాధ్యమాల్లో ఒక వీడియో పోస్టు చేసింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో వెంటనే తొలగించి క్షమాపణలు కోరింది. ఈక్రమంలోనే ఆమెపై పలు ఫిర్యాదులు నమోదు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల పాటు జ్యుడిషియల్ కస్టడీ విధించింది.

# అవును.... మేము బిచ్చగాళ్లమే..



● ఒప్పుకున్న పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. ● " మిత్రదేశాలు కూడా పాకిస్తాన్ భిక్షాటన గిన్నెతో రావాలనుకోవడం లేదు'
● ఇలా చేసే చివరి వ్యక్తులం నేను, ఆసిమ్ మునీర్ అవుతాము..

పెషావర్ : పాకిస్తాన్ ఓ వైపు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ, ఆ దేశం సైన్యానికి మాత్రం బాగా ఖర్చు చేస్తోంది. ప్రజల గురించి ఆలోచించడం మానేసి, భారత వ్యతిరేకతతోనే బతుకుతోంది. దేశాన్ని ఆర్థిక గండం నుంచి బయటపడేసేందుకు ప్రధాని నేతృత్వంలోని షహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంకుల ముందు సాగిలపడుతోంది. ఇదే కాకుండా, పాకిస్తాన్ మిత్రదేశాల పర్యటనలకు వెళ్లి "భిక్షం" అడుగుతోంది.పాకిస్తాన్ ప్రధాని పర్యటనకు వస్తున్నారంటే దాని మిత్రదేశాలు భయపడుతున్నాయి. తమను ఎక్కడ అప్పులు అడుగుతారో అని సందేహపడుతున్నాయి. ఇప్పటికే, పాకిస్తాన్ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరిగింది. నిత్యావసరాలు అందుబాటు ధరల్లో లేవు. ఇక గోధుమ పిండి కోసం పెద్ద యుద్ధాలే చేయాల్సి వస్తోంది. రాజకీయ తిరుగుబాటు, సైన్యం ఒత్తిళ్లు, బలూచ్ తిరుగుబాటు, పాక్ తాలిబాన్ల దాడులతో ఆ దేశం అతలాకుతలం అవుతోంది. ఇదిలా ఉంటే, తమ పరిస్థితి ఏంటనేది స్వయంగా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అందరి ముందు ఒప్పుకున్నాడు. "తాము భిక్షగాళ్లమే" అని పరోక్షంగా చెప్పాడు. శనివారం జరిగిన ఒక సైనిక కార్యక్రమంలో షరీఫ్ మాట్లాడుతూ.. ఇప్పుడు మన మిత్రదేశాలు కూడా పాకిస్తాన్ "భిక్షాటన గిన్నె"తో రావాలని కోరుకోవడం లేదని అన్నారు. చైనా, సౌదీ అరేబియా, టర్కీ, ఖతార్, యూఏఈ తమ అత్యంత విశ్వసనీయ మిత్రదేశాలని చెప్పారు. ఇప్పుడు వారు వాణిజ్యం నుంచి విద్య వరకు అన్ని రంగాల్లో పాకిస్తాన్ భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నారని, మేము భిక్షాటన గిన్నెతో వారి వద్దకు వెళ్లాలని కోరుకోవడం లేదని షరీఫ్ చెప్పారు.నేను, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ ఇలా చేసే చివరి వ్యక్తులం అవుతామని ప్రధాని షరీఫ్ చెప్పారు. చైనా, అమెరికా, టర్కీ, ఖతార్తో పాటు %×వీఖీ% మరియు ఇతర అంతర్జాతీయ సంస్థలు వివిధ సందర్భాలలో పాకిస్తాన్కు భారీ ఆర్థిక సహాయం అందించాయి. అయినా కూడా ఆ దేశం ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడలేదు.

# రష్యాపై ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడి



గాజా : ఉక్రెయిన్ రష్యాపై భారీ డ్రోన్ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ రష్యా వైమానిక స్థావరం టార్గెట్గా జరిపిన దాడిలో 40కి పైగా రష్యన్ విమానాలు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ దేశీయ భద్రతా సంస్థ, సెక్యూరిటీ సర్వీస్ ఆఫ్ ఉక్రెయిన్

● రష్యన్ వైమానిక స్థావరం లక్ష్యంగా దాడులు.. ● 40కి పైగా రష్యన్ విమానాలు ధ్వంసం..

అధికారులను ఉటంకిస్తూ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ఉక్రెయిన్పై లాంగ్-రేంజ్ క్షిపణులను ప్రయోగించడానికి మోహరించే టియు-95, టియు-22 వ్యూహాత్మక బాంబర్లతో సహా రష్యన్ విమానాలను ఉక్రెయిన్ దళాలు నాశనం చేసినట్లు పేర్కొంది.
రష్యాలోని ఇర్కుట్స్క్ ప్రాంతంలోని స్రెడ్నీ సెటిల్మెంట్ లోని సైనిక యూనిట్పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసిందని ప్రాంతీయ గవర్నర్ ఇగోర్ కోబ్జెవ్ అన్నారు. ముర్మాన్స్క్ ప్రాంతంలోని ఒలెన్యా ఎయిర్ బేస్ సమీపంలో పేలుళ్లు, భారీ పొగలు గమనించినట్లు బెలారసియన్ వార్తా మీడియా సంస్థ నక్షా నివేదించింది. ఎక్స్లో ఫొటోలు, వీడియోలను పంచుకుంది. ప్రాథమికంగా ఇది డ్రోన్ దాడి అని నివేదికలు సూచిస్తున్నాయి. ఒలెన్యా రష్యాకు సంబంధించి కీలకమైన ఎయిర్ బేస్. ఈ బేస్లో అణ్వాయుధాలను మోసుకెళ్లే విమానాలు ఉంటాయి. అయితే, దీనిపై ఇంకా పూర్తి స్థాయి స్పష్టత, ధ్రువీకరణ రాలేదు. ఒక వేళ ఇదే నిజమైతే రష్యాపై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఇది కూడా ఒకటిగా పరిగణించబడుతుంది.ఇటీవల రష్యా, ఉక్రెయిన్ రాజధాని కీవ్తో సహా పలు నగరాలపై 367 డ్రోన్లు, క్షిపణులతో దాడులు నిర్వహించింది. ఇప్పటి వరకు యుద్ధంలో ఇదే అతిపెద్ద వైమానిక దాడిగా పరిగణించబడుతోంది. ఈ దాడిలో జైటోమిర్లో ముగ్గురు పిల్లలు సహా 13 మంది ప్రాణాలు కోల్పోయారు మరియు డజన్ల కొద్దీ గాయపడ్డారు. కైవ్, ఖార్కివ్, మైకోలైవ్, టెర్నోపిల్ మరియు ఖ్మెల్నిట్స్కీలపై దాడులు జరిగాయి. ఇది జరిగిన వారం తర్వాత, తాజాగా ఉక్రెయిన్ రష్యా వైమానిక స్థావరంపై దాడి చేసింది.మరోవైపు దక్షిణ గాజాలోని రఫాలో యూఎస్ నిధులతో నడిచే ఒక సహాయక పంపిణీ కేంద్రం సమీపంలో ఇజ్రాయిల్ దళాలు కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో 30 మంది పాలస్తీనియన్లు మరణించారు. 115 మందికి పైగా గాయపడ్డారు. ఆదివారం ఉదయం వేలాది మంది పాలస్తీనియన్లు సహాయక కేంద్రం వద్ద గుమిగూడినప్పుడు ఈ సంఘటన జరిగింది. ఇజ్రాయిల్ ట్యాంకులు జనంపైకి కాల్పులు జరిపినట్లు పాలస్తీనా జర్నలిస్టులు చెబుతున్నారు. తాజాగా అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణకు హమాస్ తన నిర్ణయాన్ని వెల్లడించిన గంటల్లోనే ఈ సంఘటన జరిగింది. యుద్ధంతో దెబ్బతిన్న గాజాలో మానవతా సంక్షోభంపై ఇజ్రాయెల్ అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. మార్చిలో కాల్పుల విరమణ ఒప్పందం రద్దు అయినప్పటి నుంచి ఇజ్రాయిల్ గాజా వ్యాప్తంగా దాడులను విస్తృతం చేసింది. పూర్తిగా గాజాను ఇజ్రాయిల్ దిగ్బంధించింది.

# షేక్ హసీనాపై హత్యా నేరాలు

● విచారణ ప్రారంభించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం
● మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు



ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ పార్టీ చీఫ్ షేక్ హసీనాకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ అతిపెద్ద విచారణను ప్రారంభించింది. మానవత్వానికి వ్యతిరేకంగా ఆమె నేరాలకు పాల్పడినట్లు బంగ్లాదేశ్ అభియోగాలు నమోదు చేసింది. గతేడాది, హింసాత్మక విద్యార్థి ఉద్యమం తర్వాత ఆమె దేశం నుంచి పారిపోయి భారత్ చేరుకుంది. ప్రస్తుతం, భారత్లోనే ఆశ్రయం పొందుతోంది.
2024 విద్యార్థుల నేతృత్వంలోని తిరుగుబాటు సమయంలో హింసాత్మక అణచివేత చర్యలలో షేక్ హసీనా ప్రధాన నిందితురాలని, ఈమెతో పాటు మరో ఇద్దరు సీనియర్ అధికారులు మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు బంగ్లా ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. హసీనా రాష్ట్ర భద్రతా దళాలు, ఆమె రాజకీయ పార్టీ, అనుబంధ సంస్థలకు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని నేరుగా ఆదేశాలు ఇచ్చారని దర్యాప్తు నివేదికలో తేలినట్లు, దీని వల్లే భారీ ప్రాణనష్టం జరిగినట్లు, ఈ హత్యలు ప్రణాళికాబద్ధంగా జరిగినట్లు చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం ఆదివారం తెలిపారు.ఈ కేసులో మొత్తం 18 మందిని సాక్షులుగా పేర్కొన్నట్లు ఇస్లాం చెప్పారు. ప్రభుత్వ అధిపతిగా హసీనా అశాంతి సమయంలో భద్రతా దళ కార్యకలాపాలకు కమాండ్ బాధ్యత వహిస్తున్నారని ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. 15 ఏళ్లుగా బంగ్లాదేశ్ని పాలిస్తున్న షేక్ హసీనా గతేడాది ఆగస్టులో ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు.

# నేటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

●రిజిస్ట్రేషన్ సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్బాట్ మేధా ●రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్:- రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ ( ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్థవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.రాష్ట్ర వ్యాప్తంగా 144
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా రెండు విడతల్లో 47 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలుచేయగా తాజాగా జూన్ 2వ తేదీ నుంచి మిగిలిన 97 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నాడు స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ అధికారులతో మంత్రిగారు సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయదారులకు సమయం ఆదా అయ్యేలా పారదర్శకంగా అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం వల్ల తాము అనుకున్న విధంగానే సత్ఫలితాలు వచ్చాయని, 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. మొదటి దశలో 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఏప్రిల్ 10 నుంచి ఇప్పటివరకు 30,592 డాక్యుమెంట్లు , రెండో దశలో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మే 12 నుంచి ఇప్పటివరకు 14,099 డాక్యుమెంట్లు మొత్తం 45,191 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయని, స్లాట్ బుకింగ్ వల్ల మూడు వేల డాక్యుమెంట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగాయని తెలిపారు.ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, మనోభీష్టం మేరకే
ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తుందన్నారు. అంతిమంగా ప్రజలకు సంతృప్తికర సేవలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానంతో పాటు కృత్రిమ మేధ ( ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -ఎఐ) అనుసంధానంతో కూడిన చాట్బాట్ - మేధ 82476 23578 వాట్సాప్ నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి వెల్లడించారు.
ఈ నూతన ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి కలిగే సందేహాలు నివృత్తి అవుతాయని అంతేగాకుండా రిజిస్ట్రేషన్ ఆఫీస్ లొకేషన్, స్లాట్ బుకింగ్ ఖాళీల వివరాలు, సమయం అందుబాటు వంటి సమాచారం లభిస్తుందన్నారు.
గిఫ్ట్ డీడ్, సేల్ డీడ్ పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు మార్కెట్ ధరలు తదితర అన్ని అంశాలపై ఈ ఎఐ చాట్బాట్ - మేధ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు.అక్రమాలకు చెక్ పెట్టేలా లే అవుట్లలో డబుల్ రిజిస్ట్రేషన్ జరగకుండా, రిజిస్ట్రేషన్ పూర్తయిన వాటి వివరాలు, పూర్తి కాని వాటి వివరాలు ఇటు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటు బిల్డర్ లేదా డవలపర్ దగ్గర వివరాలు ఉండేలా డవలపర్ రిజిస్ట్రేషన్ మాడ్యూల్ ను త్వరలో తీసుకువస్తామని లిపారు.
ఈ మ్యాడుల్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్ల వివరాలు రెడ్ కలర్ లో కనిపిస్తాయి.స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో పని భారం అధికంగా ఉన్న పఠాన్చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్తోపాటు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.ఉదయం 10.30 గంటల నుంచి లంచ్ సమయాన్ని మినహాయించి సాయంత్రం 5 గంటల వరకూ స్లాట్ బుక్ చేసుకోవచ్చునని
ప్రతి కార్యాలయంలో రోజుకు 48 స్లాట్లు బుక్ అవుతాయన్నారు.స్లాట్ బుకింగ్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో సాయంత్రం 5 నుంచి 5.30 గంటల వరకు ఐదు వాకిన్ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్లాట్ బుకింగ్తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం



ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మక అమలు చేస్తున్నామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని వెల్లడించారు.

## ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేవంత్ ప్రభుత్వం ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెలకాంతం కోరా రు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ ఉద్యమకారుల రౌండ్‌టేబుల్ సమావేశం హైదరాబా ద్‌లోని లక్డీకాపూల్‌లో గల అశోక హోటల్లో నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, ఓయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెలకాంతం మీడియాతో మాట్లాడారు. ప్రతి ఉద్యమకారునికి రూ.25, 000 పింఛన్, ఉద్యమకారుల అర్హతను బట్టి ఉద్యోగాలు కేటాయించాలని గజ్జెలకాంతం కోరారు. మాదిగలకు 2 మంత్రి పదవులు, తర్వాతే మాలలకు ఇవ్వాలని... చేవెళ్ల డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల తరువున అద్దంకి దయాకర్‌కి మంత్రి పదవి ఇవ్వాలని, ప్రభుత్వంలో మాదిగలకు కీలక పదవులు ఇవ్వాలని కోరారు. బహుజన బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి తాను ముందుంటానని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక అడుగు ముందుకేసి అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించారని గజ్జెలకాంతం ప్రశంసించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, ఓయూ జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నేతలు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మున్సిపల్ శాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించి వెంటనే చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. అధికారులు ఒక సంస్థకు, రెండు కాంట్రాక్టెల ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చడంతో ఒక్కో ఏడాదికి వేల కోట్ల అదనపు భారం పడుతుందని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలంలో చేపట్టాల్సిన ఎమర్జెన్సీ పనుల టెండర్లలో కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న సంస్థలకు లాభం చేకూర్చేం దుకు ప్రయత్నిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని అన్నారు. తెలంగాణకు చెందిన బీసీ కాంట్రాక్టర్లకు నష్టం చేసేలా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక విదేశీ సంస్థకు చెందిన వాహనాలు మాత్రమే ఈ పనుల కోసం వినియోగించేలా నిబంధనలు రూపొందించారని వెల్లడించారు ఎమ్మెల్సీ కవిత. ఆ సంస్థకు హైదరాబాద్‌లో రెండు షోరూములు మాత్రమే ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత వివరించారు. ఆ షోరూంల నిర్వాహకులు తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లతో ఎంఓయూ చేసుకునేందుకు ససేమిరా అంటున్నారని చెప్పారు. తెలంగాణ కాంట్రాక్టర్లు కర్నాటక షోరూంల డీలర్ల నుంచి ఎంవోయూలు తెచ్చుకున్నా వాటి ఫిజికల్ కాపీలు తక్కువ వ్యవధిలో తెచ్చి ఇవ్వాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ కార్యక్రమాలను రేవంత్ సర్కార్ ఘనంగా నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి జపాన్ లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ ముఖ్య అతిథిగా రానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రేవు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కూడా ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జిల్లాకు ఇంచార్జీలను నియమించింది.

**పరేడ్ గ్రౌండ్ మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ ఇదే**

09:40 గంటలకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్‌కు సిద్ధం

09:45 గంటలకు పరేడ్ కమాండర్ పరేడ్ బాధ్యతలు స్వీకరిస్తారు

09:50 గంటలకు డీజీపీ డాక్టర్ జితేందర్ చేరుకుంటారు

09:52 గంటలకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు చేరుకుంటారు.

09:55 గంటలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేరుకుంటారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సీఎంకు స్వాగతం పలుకుతారు.

10:00 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు .

జాతీయ గీతం ఆలాపన – పోలీసు బ్యాండ్

10:01 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన

ఎదుట పోలీస్ల కవాతు వందన సమర్పణ

10:04 గంటలకు ముఖ్యమంత్రిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ వందన సమర్పణ వేదిక వద్దకు తోడ్కొని వెళతారు.

10:05 గంటలకు పరేడ్ కమాండర్ ముఖ్యమంత్రికి నివేదన

10:17 గంటలకు ముఖ్యమంత్రి ఓపెన్ టాప్ జీపులో కవాతును పరిశీలిస్తారు. ఫ్లా, పరేడ్ కమాండర్ ముఖ్యమంత్రితో పాటు వెళతారు

10:17 నుంచి 10:40 గంటల వరకు కంటింజెంట్ల ద్వారా మార్చ్ పాస్ట్

10:40 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు

11:00 గంటలకు తొమ్మిది మంది ప్రముఖ వ్యక్తులు/కుటుంబ సభ్యులకు నగదు పురస్కారం ప్రదానం.

11:15 గంటలకు పోలీసు సిబ్బందికి అవార్డుల ప్రదానం:

19మందికి శౌర్య పతకం–

ఇద్దరికి విశిష్ట సేవా పతకం ( బిఎస్ఎం)–2

11మందికి మెరిటోరియస్ సర్వీస్ పతకం (ఎమ్మెస్ ఎం)–11

ఉత్తమ దళాలకు బహుమతులు ప్రదానం.

11:20 గంటలకు సీఎం రేవంత్ రెడ్డితో అవార్డు గ్రహీతల ఫోటో

11:30 గంటలకు ముఖ్యమంత్రి వేదిక నుంచి బయలుదేరివెళతారు..

**పోలీస్ సేవా పతకాలు ప్రకటించిన ప్రభుత్వం..**

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులకు వివిధ విభాగాల్లోని అందించిన సేవలకుగాను ఈ పతకాలు లభించాయి. పోలీసుశాఖలో పని చేసే గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన తొమ్మిది మందికి శౌర్య పతకం అందగా, 16 మందికి మహోన్నత సేవా పతకం, 92 మందికి ఉత్తమ సేవా పతకం, 47 మందికి కఠిన సేవా పతకం, 461 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి.

అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా పతకం, నలుగురికి ఉత్తమ సేవా



పతకం, మరో 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన ఒకరికి ఉత్తమ సేవా పతకం, మరో ఐదుగురికి సాధారణ సేవా పతకాలు అందాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసులో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 14 మందికి సాధారణ సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 15 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి.

# బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు

**● బీసీ రిజర్వేషన్ల అమలు కోసం సీఎం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలి ● దేశవ్యాప్త కులగణన కాదు ముందు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించండి ● బీసీలు రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలి ● వచ్చే ఎన్నికల నాటికి బీసీలు రాజకీయ శక్తిగా ఏర్పడి అధికారాన్ని శాసిస్తాం ● దేశవ్యాప్త కులగలను కోసం త్వరలోనే ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాం ● దేశవ్యాప్తంగా జరిగే కులగనన కోసం జరిగిన పోరాటం విజయం బీసీలదే ● బీసీల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రిజర్వేషన్ల పెంపు కోసం సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిపెంచడానికి ఢిల్లీకి వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కలింగభవన్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సంఘాలు చేసిన పోరాటం పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి త్వరలోనే దేశవ్యాప్తంగా సమగ్ర కులగలను చేపడతామని ప్రకటించడం అభినందనీయమని కానీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లు కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తలాలో 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి కల్పించాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వం ని బీసీలు విశ్వసిస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బీసీ రిజర్వేషన్ సభ్యులను రాష్ట్రపతికి పంపి రెండు నెలలుగా కావోస్తున్న ఇప్పటికీ అధిగతి లేదని ఎప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి పిఎం నరేంద్ర మోడీపై ఒత్తిడి పెంచాలని బీసీ రిజర్వేషన్లు సాధించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు కేంద్ర ప్రభుత్వంపై తోత్తిడిపించడానికి జులై రెండో వారంలో ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని, త్వరలోనే తమిళనాడు బీహార్, గోవా, యూపీ, రాష్ట్రాలు పర్యటించి కులగలను అమలు చేసే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామని ఆయన ప్రకటించారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలను రాజకీయంగా చైతన్యం చేయడానికి జూన్ జూలై రెండు నెలల్లో రాష్ట్రంలోని 33 జిల్లాలు పర్యటించి సభలో సమాచారం ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు బీసీలు రాయితీలతో రాజీ పడకుండా రాజకీయ అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని బీసీల పోరాటం రాజకీయ పోరాటంగా మార్చి వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ అధికారం దక్కేలా కృషి చేస్తామని బీసీ సీఎం లక్ష్యంగా బీసీలు పనిచేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

33 జిల్లాల నుండి బీసీ సీన్లు భారీ ఎత్తున పాల్గొన్నారు సభకు ప్రారంభానికి ముందు మహాత్మ జ్యోతిబాపూలే కు చార్జీల శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పహల్గాం లో మరణించిన వారికి, యుద్ధంలో మరణించిన సైనికులకు సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేసింది. కాగా జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరిగిన పోరాటం తోనే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి దేశ వ్యాప్త కులగణన చేస్తామని ప్రకటించిందని ఈ ఘనత జాజుల శ్రీనివాస్ గౌడ్ కే దక్కిందని ఈ సందర్భంగా బిసి శ్రేణులు జాజుల శ్రీనివాస్ ను ఘనంగా గజమాలతో సన్మానించారు.

ఈ సమావేశంలో

**10 తీర్మానాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన 42% బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలి తమిళనాడు రాష్ట్ర తరాలో 9వ షెడ్యూల్లో చేర్చాలి

వచ్చే జనాభా లెక్కల తో పాటు దేశవ్యాప్తంగా సమగ్ర కులగన చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు ఆలస్యంగా నైనా బీసీల పోరాటానికి స్పందించి సానుకూడా నిర్ణయం తీసుకున్న ప్రధాని మోదీ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం బీసీలపై కేంద్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి చేరిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తక్షణమే ఆమోదించి చట్ట రూపంలో తీసుకురావాలి

స్థానిక సంస్థలు ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిపై ఒత్తిడి పెంచాలి

సమాచార కమిషనర్లు బీసీలకు జరిగిన అన్యాయాన్ని సర్దిద్దాలి అసెంబ్లీలో చేసిన తీర్మానం ప్రకారం ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులు ప్రభుత్వ పదవులు బీసీలకు 42 శాతం కేటాయించాలి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అని అడగడమే కాదు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 42 శాతం చిత్తశుద్ధితో అమలు చేయాలి

ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్లను సవరించి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి అగ్రకులాల పేదరికం ఆధారంగా రిజర్వేషన్లు నిర్ధారించాలి అలాగే ఏడబ్ల్యుసి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణ చేయాలి

దేశవ్యాప్తంగా జరిగే కులగన 2025 సంవత్సరంలోనే చేపట్టాలి సమగ్ర కులగలను కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణమే మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయాలి. అలాగే కులగన చేసిన తర్వాత బీసీలకు జనాభా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో బీసీ రిజర్వేషన్లు పెంచాలి

ఇటు రాష్ట్ర ప్రభుత్వంపై అటు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి నిరంతరంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలి. అందులో భాగంగానే జూన్ జూలై రెండు నెలలు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సభలు సమావేశాలు బైక్ ర్యాలీలు రౌండ్ టేబుల్ సమావేశాలు జిల్లా కేంద్రాల్లో దీక్షలు ధర్నాలు ఆందోళన నిర్వహించాలి

దేశవ్యాప్తంగా సమగ్ర కొలగన కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్కోట చట్టసభలో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్ల సాధన కోసం త్వరలోనే తమిళనాడు బీహార్ ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ హర్యానా గోవా రాష్ట్రాల్లో పర్యటించి ఆయా రాష్ట్రాల్లో సభలు నిర్వహించాలి జూలై మొదటి వారంలో ఢిల్లీలో జాతీయ స్థాయి అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించాలి

మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపి భారతదేశంలో ఎలాంటి హింసవుతావులేని పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వం చూపాలి, మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్కౌంటర్ ను ఖండించారు

ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, ప్రొఫెసర్ భాగయ్య, పర్స హనుమాన్లు, గొడుగు మహేష్ యాదవ్, వేణు మాధవ్, శేఖర్ సగర, చంద్రశేఖర్ గౌడ్, సుంకర శ్రీనివాసరావు, తారకేశ్వరి, రమ, వరంగల్ శ్రీనివాస్, నరాల సుధాకర్, ఎల్చాల దత్తు, కనకయ్య గౌడ్, చలమల నరసింహ, నల్ల సోమ మల్లయ్య, దాడి మల్లయ్య యాదవ్, కౌల జగన్నాథం, గోపి రజక, గీకు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యూపీఎఫ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థగా యునైటెడ్ పూలే ఫ్రంట్ పని చేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో యూపీఎఫ్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూపీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. యూపీఎఫ్ కన్వీనర్ గా బొల్లా శివశంకర్, కో ఆర్డినేటర్ గా ఆలకుంట హరి, అడ్వైజర్ గా గట్టు రామచందర్ రావు, మరో 50 మందిని కో కన్వీనర్లుగా నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఐక్య పోరాటాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వేర్వేరు బిల్లులు ప్రవేశపెట్టిందన్నారు. అనేక పోరాటాలతో సాధించుకున్న బీసీ రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చే వరకు తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, తెలంగాణలోకి కాంగ్రెస్ ప్రభుత్వం కూడబలుక్కొని బీసీ బిల్లులను కోల్డ్ స్టోరేజీలో పెట్టే కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. యూపీఎఫ్ కన్వీనర్ బొల్లా శివశంకర్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లను అమల్లోకి తీసుకు రావడమే ఐకైక లక్ష్యంగా తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఐక్య ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. పెంచిన రిజర్వేషన్లను అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు విడమరిచి చెప్తామన్నారు. బీసీలందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి రిజర్వేషన్లను సాధించి తీరుతామన్నారు. యూపీఎఫ్ కో కన్వీనర్లుగా ఆర్ వి మహేందర్, కోల శ్రీనివాస్, నరహరి, విజయేంద్ర సాగర్, మల్లేష్ గౌడ్, గొరిగే నరసింహ, గోవర్ధన్ యాదవ్, గుర్రం శ్రవణ్, టి నరేష్ కుమార్, డి కుమార స్వామి, ఏతరి మారయ్య, కే ప్రవీణ్, రాచమల్ల బాలకృష్ణ, మురళి కృష్ణ, సల్వా చారి, ఫరూక్, కే శ్రీనివాస్, స్రవంత్, రాజు, నాగరాజు, అఖిల్, పరమేశ్వరి, కే వెంకటేష్, అశోక్ రెడ్డి, మాధవ్, మేన గోపి, జహంగీర్ పాషా, లక్ష్మణ్, నరసింహులు, వి యాదగిరి రావు, లక్ష్మీ నారాయణ, సత్యనారాయణ, గుంటి మంజుల, గీత గౌడ్, రమాదేవి, నిమ్మల నగేష్, కృష్ణమాచారి, తారా సింగ్, శైల, పర్వతాలు, కృష్ణ, టి కలపూర్ణ, శ్రీనివాస్, ఆంజనేయులు, షేక్ లతీఫా, సర్సింహ రాజు, గాదె సామయ్య, శివాజీ, చత్రి మంజుల సాగర్, జె లలితా జగన్ లను నియమించారు.

# బీ.సీ. చైతన్య వేదిక అధ్యక్షునిగా అన్నం

**● బలమైన బీ.సీ. ఉద్యమం నిర్మిస్తామన్న జాతీయ అధ్యక్షుడు వీరపల్లి శ్రీనివాస్ ● ఉద్యమాల ద్వారనే హక్కులు, ఆత్మ గౌరవం స్వయం పాలన సాధ్యమన్న వక్తలు ● మహిళా కోటాలో బీ.సీ. మహిళలకు సబ్ కోటా ఇవ్వాల్సిందే ● కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్**

బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నం వెంకటేశ్వరరావుని నియమించినట్లు బి.సి. చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలో గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బి.సి. చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బి.సీ. లను చైతన్య పరచి బలమైన బి.సి. ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. మన ఉద్యమాల ద్వారనే హక్కులు, ఆత్మ గౌరవం స్వయం పాలన సాధ్యమౌ తుందని బి.సీ.లు సామాజికంగా విద్య, ఆర్థిక, రాజకీయ రంగాలల్లో అభివృద్ధి చెందాలని అందు కోసం ఐఖ్యత ఉద్యమాల ద్వారనే సాధ్యమని ఆయన తెలిపారు. ఇటీవల ఎప్రియల్ 30వ తేదీన కేంద్ర ప్రభుత్వం జనగణనలో బి.సి. కుల గణన చేస్తామని ప్రకటించడాన్ని బి.సి. చైతన్య వేదిక స్వాగతిస్తుంది. అలాగే కులగణకు సంబంధించి స్పష్టమైన రూట్ మ్యాప్ విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ వ్యతిరేకమైన ఇ.డబ్ల్యూ. ఎస్. రిజర్వేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2025లో దేశ, రాష్ట్ర జనగణనలో బి.సి/ఓ.బి.సిల కులాలు నమోదు చేసి ఆ సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి. ఇందుకోసం తమిళ నాడు, కర్ణాటక రాష్ట్రాలలో 69% పైగా రిజర్వేషన్లు వున్నాయని గుర్తించి, ఆ తరహాలోనే మన రాష్ట్రంలో అమలు చేయాలి. బి.సి/ఓ.బి.సి లకు రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులు సృష్టిస్తున్న క్రీమీలేయర్ విధానాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం స్పష్టమైన తన విధానాన్ని ప్రకటించాలి. ఓపెన్ కేటగిరీలో ఎంపికైన బి.సి / ఓ.బి.సి విద్యార్థులు, ఉద్యోగులను బి.సి / ఓ.బి.సి రిజర్వేషన్ కేటగిరిలో లెక్కిం చకుండా వారికి కేటాయిం చిన వాటా శాతాన్ని పూర్తిగా భర్తీ చేయాలి. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల విభాగం లోని ఆర్టికల్ 16 ప్రకారం బి.సి/ఓ.బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలి. బి.సి/ఓ.బి.సి సామాజిక వర్గాలపై కుల వేధింపులు, దాడులు, అత్యాచారాలు అరికట్టేందుకు బి.సి (అత్యాచారాల నిరోధ) చట్టంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపకల్పన చేసి పటిష్టంగా అమలు చేయా లి. జి.డి.పి,జి.యస్.డి.పి లకు 50% పైగా ఆదాయ నిధులను సమకూ రుస్తున్న బి.సి/ ఓ.బి.సి వృత్తి కులాలు, శ్రామిక వర్గాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ వార్షిక బడ్జెట్లలో 50% నిధుల వాటా కేటాయించాలి. వృత్తి కులాలకు ప్రత్యేక ఆర్థిక కార్పోరేషన్లు ఏర్పాటు చేయాలి. బి.సి/ ఓ.బి.సి వృత్తి కులాలు, శ్రామిక వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యం, భీమా సౌకర్యాలు కల్పించి,సమస్త ఆర్థికవనరుల్లో 50% వాటా మరియు ప్రత్యేకించి వృత్తి ఆర్థిక రంగాలలో నూటికి 100% ప్రాతినిధ్య వాటా అమలు చేయాలని,బి.సి/ఓ.బి.సి సమాజ ప్రజలకు దక్కేల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి అని కోరారు. బీ.సి. సబ్ ప్లాన్ అమలు పరచి (ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా), సబ్ ప్లాన్ చట్టబద్ధత కల్పించాలి. బి.సి. లకు కేంద్ర ప్రభుత్వం చట్ట సభలలో మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం చేసింది. అందులో కూడా బి.సి. మహిళలకు సబ్ కోటాకావాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇటీవల మహాత్మ జ్యోతిబా పూలే సినిమా వస్తే సెన్సార్ పేరుతో అడ్డుకోవడం ఆక్షేపనియం, బహుజనులందరు కుటుంబ సమేతంగా మహాత్మ పూలే సినిమాను వీక్షించాలని పిలుపునిచ్చారు. చరిత్రలో 1888 మే 11వ తేదిన 5 లక్షల మంది ప్రజలు కరతలధ్వనుల మధ్య జ్యోతిబా పూలేకు మహాత్మ బిరుదు ఇచ్చారు, ఇప్పటికీ, ఎప్పటికీ జ్యోతిబా పూలే ఒక్కడే నిజమైన మహాత్ముడు. మహాత్మ జ్యోతిబా పూలే, మాతా సావిత్రి బాయి పూలే దంపతులకు కేంద్ర



ప్రభుత్వం భారత రత్న బిరుదును ప్రధానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బి.సి. చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక అయిన అన్నం వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ నన్ను బీసీ చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్ గారికి మరియు రాష్ట్ర కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా బి.సి. చైతన్య వేదిక తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వంగ అరుణ్ కుమార్ గౌడ్ గారు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ చైతన్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లో ఉపాధ్యక్షులు గా పెండ్యాల నారాయణ, మదుగురి సూర్యనారాయణ, మట్టపర్తి సూర్యచంద్ర రావు, బొక్కా సత్యనారాయణ, రాష్ట్ర ప్రధనకార్యదర్శి గా లుక్కా వెంక్కటేశ్ , రాష్ట్ర కార్యదర్శిలు గా నందవరుపు శ్రీనివాసులు, పాల సత్యనారాయణ,పితాని శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు గా బండి ఆదికృష్ణ , రాయుడు లక్ష్మణరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గా వడ్డి నాగమల్లేశ్వరి యాదవ్ , రాష్ట్ర మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలుగా దుర్గముపాటి పద్మజ , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గా మార్గని సుశీల ,రాష్ట్ర మహిళా కార్యదర్శి గా రాయుడు దుర్గ , రాష్ట్ర మహిళా కార్యనిర్వహక కార్యదర్శి గా డోలా రాజేశ్వరి దేవి,బీసీ చైత్య వేదిక రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా మరిశెట్టి సూరిబాబు ను ఎన్నుకోవడం జరిగింది.

## గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయశాఖ సంయుక్తంగా ఇటీవల చేపట్టిన రెండు వినూత్న కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ నాణ్యమైన విత్తన పంపిణి అనే కార్యక్రమాన్ని జూన్ 2 న లాంఛనంగా ప్రారంభించనున్నారు. వివిధ జిల్లాల్లో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆయా జిల్లాల మంత్రులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులతో కలిసి ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఐదు ప్రధాన పంటలకు సంబంధించిన (వరి, కంది, పెసర, మినుము మరియు జొన్న) నాణ్యమైన విత్తనాల కిట్లను లాంఛనంగా పంపిణీ చేస్తారు. ఎంపిక చేసిన మిగతా అభ్యుదయ రైతులకు జూన్ 3వ తేదిన ఆయా గ్రామలకు సంబంధించిన రైతు వేధిక నుంచి స్థానిక ఎఈఓ మరియు ఏఓలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ నోడల్ అధికారుల పర్యవేక్షణలో ఈ విత్తన కిట్లను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం క్రింద సుమారు 40000 మంది అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తన కిట్లను 11000 గ్రామాలలో పంపిణీ చేయనున్నారు.

**గ్రామీణ విత్తన స్వయం సంవృద్ధే లక్ష్యంగా**

వ్యవసాయ అభివృద్ధిలో నాణ్యమైన విత్తన ప్రాముఖ్యతను గుర్తించి ఇటీవల రైతాంగంలో విత్తనానికి గిరాకి గణనీయంగా పెరిగింది. మొత్తం దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోలిస్తే విత్తన మార్పిడి రేటు 92 శాతంతో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. పెరుగుతున్న విత్తన గిరాకిని అదునుగా చేసుకొని గత కొన్నేళ్ళుగా విత్తన కంపనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి వివిధ పేర్లతో విత్తనాలను అధిక ధరలకు రైతులకు విక్రయిస్తున్నాయి. ఆ క్రమంలో అక్కడక్కడా నాణ్యత లోపించిన విత్తనాల ఫలితంగా పంట నష్టాలు జరగటం దిగుబడులు తగ్గిపోవటం, తద్వారా రైతులు నష్టపోతున్న సందర్భాలను చూశాము. అదే విధంగా గత 10 సంవత్సరాలలో ప్రభుత్వ రంగంలో విత్తన వ్యవస్థ కూడా రైతల అవసరాలను తీర్చలేకపోవడం, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రైతులకు మధ్య కొంత దూరం పెరగడం, వీటన్నిటి ఫలితంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన విత్తన కంపనీల మోసాలకు గురై రైతులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గ్రామ గ్రామానికి ప్రధాన పంటల నాణ్యమైన మూల విత్తనాన్ని ఎంపిక చేసిన ముగ్గురు లేదా నలుగురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ శాఖ సహకారంతో పంపిణీ చేయాలని నిర్ణయించింది. దీని కోసం గత రబీ సీజన్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల ప్రత్యక్ష పర్యవేక్షణలో వివిధ పరిశోధనా స్థానాలలో ఈ మూల విత్తన ఉత్పత్తిని చేపట్టి వాటిని శుద్ధి చేసి 6 లేదా 10 కిలోల ప్యాకెట్ల రూపంలో తయారు చేసి దాదాపు 40000 విత్తన కిట్లను గ్రామాలలో పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచారు.

## మందకృష్ణకు అభినందనలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పలువురు జర్నలిస్టు లు అభినందనలు తెలిపారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఇటీవల పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పోరాట యోధుడు మంద కృష్ణ మాదిగను ఆదివారం ఉదయం తన నివాసంలో సత్కరిస్తున్న సీనియర్ జర్నలిస్టులు , తెలంగాణ బీసీ జర్నలిస్ట్ ఫోరమ్ గౌరవ సలహాదారులు కడెంపల్లి వేణుగోపాల్ గౌడ్, అంబటి సురేంద్ర రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌర శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పశు సంస్కృతి ఎంతో గొప్పది



ఏపీ బ్యూరో ప్రతినిధి: పశు సంస్కృతిని కాపాడితేనే భావితరాలకు ఉపయోగ ముంటుందని పశు ప్రేమికులు స్కైలోస్ క్రాప్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎండి శుద్ధపల్లి సుధాకర్ అన్నారు. నెల్లూరు జిల్లా కొండాపురం మండలం పెరిక పాలెం గ్రామంలో శ్రీ కోదండ రామ స్వామి పదహారు రోజుల పండుగ ఘనంగా జరిగాయి. ఉదయం గణపతి పూజ తో మొదలై,కోదండ రామ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం అనంతరం వసంతసేవ, సహస్రనామార్చన, మంగళద్రవ్య అభిషేకార్చన, సహస్రనామార్చన, తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతితో ముడిపడి ఉన్న పశు సంస్కృతి ఎంతో గొప్పది అన్నారు. వాతావరణంలో మార్పులను గుర్తించేది సైతం పశువేనని సనాతన ధర్మంలో దేవతామూర్తులు సైతం పశువులను కాపాడుకున్నారని అన్నారు. ఈ పశువుల పోటీకి ఇచ్చిన విచ్చేసిన ఔత్సాహిక రైతులకు ఆయన అభినందనలు తెలిపారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కూకట్ పల్లి వాస్తవ్యులు స్కైలోస్ క్రాప్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్ మెన్,యం డి, శుద్ధపల్లి సుధాకర్ తన స్వగ్రామం పెరిక పాలెం లో శ్రీ శ్రీ కోదండ రామ స్వామి పదహారు రోజుల పండుగ సందర్భంగా సుమారుగా ఆరువందల మంది రైతుల సమక్షంలో జిల్లా స్థాయి ఎడ్ల బండ లాగుడు పందాలు నిర్వహించారు.పదాలలో గెలిచిన ఎద్దుల జోడీలకు బహుమతులు అందించారు.శుద్ధపల్లి సుధాకర్ మాట్లాడుతూ..రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని రైతులకు నాణ్యమైన ఎరువులు,పురుగుల మందులు,తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.ఇప్పటివరకు రైతులను మోసం చేసిన వారే ఉన్నారు కానీ రైతు మోసం చేసిన దాఖలాలు లేవని అలాంటి రైతును మోసం చేస్తే దేశాన్నీ మోసం చేసినట్టే అని ఆయన అన్నారు. రైతు బాగుంటే ప్రజలు బాగుంటారు ప్రజలు బాగుంటే దేశం బాగుంటుంది.ఎట్టి పరిస్థితుల్లో రైతు మోసపోకూడదు అన్న ఉద్దేశం తో నాణ్యమైన పురుగు మందు, ఎరువులు, రైతుకు అందించాలనే ఉద్దేశంతో ఈ కంపెనీ స్థాపించడం జరిగిందని అన్నారు.స్కైలోస్ క్రాప్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ రైతులకు మేలు చేసే ఎరువులు పురుగు మందులు మాత్రమే తయారు చేస్తుందని సంపాదన కోసం కాకుండా సమాజసేవ కోసం మాత్రమే ఈ కంపెనీ స్థాపించడం జరిగిందని అన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న జపాన్ ప్రతినిధుల బృందం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి; ఇటీవల విదేశీ పర్యటన సందర్భ ంగా జపాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా కితాక్యుషూ సిటీని సందర్శించారు. కితాక్యుషూ సిటీని చూసి ముఖ్యమంత్రి మంత్ర ముగ్దులు అయ్యారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్, నాంపల్లి గన్ పార్క్‌ను సిద్ధం చేస్తోంది. ఈ వేడుకల్లో మిస్ వరల్డ్ 2025 విజేత థాయ్ లాండ్ భామ ఓపల్ సుచాతా సహా పలువురు ముఖ్య అతిథిలుగా పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలోనే జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ ప్రతినిధి బృందం హైదరాబాద్ నగరానికి చేరుకుంది. సోమవారం పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఈ బృంద సభ్యులు హాజరుకానున్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌లో తెలంగాణ ప్రభుత్వం, కితాక్యుషూ పరస్పర సహకార ఒప్పందం చేసుకోనున్నారు. ఇటీవల విదేశీ పర్యటన సందర్భంగా జపాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా కితాక్యుషూ సిటీని సందర్శించారు. కితాక్యుషూ సిటీని చూసి ముఖ్యమంత్రి మంత్రముగ్ధులు అయ్యారు. వీధులు సహా అన్ని ప్రాంతాలనూ శుభ్రంగా ఉంచుతూ పౌరులకు మంచి సేవలు అందించడం రేవంత్ రెడ్డిని ఎంతో ఆకట్టుకుంది. ఈ మేరకు తెలంగాణ అవతరణ వేడుకలకు రావాలని కితాక్యుషూ మేయర్ కజుహిసా టకేచీను ఆయన ఆహ్వానించారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న సిటీ కితాక్యుషూ ఉండేది. గాలి, నీరు, నేల మొత్తం విషపూరితంగా ఉండేవి. ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది. దీంతో అదే విధానాలను ఇక్కడ అమలు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ యోచిస్తోంది.

### మిస్‌వరల్డ్ 2025గా

# థాయ్‌లాండ్ సుందరి

## టాప్ మోడల్‌గా నిలిచిన మిస్ ఇండియా నందినీ గుప్తా
## ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరు



**హైదరాబాద్ హైటెక్స్ వేదికగా మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే అట్టహాసంగా జరిగింది. . ఫినాలేకు రాష్ట్ర టూరిజం శాఖ, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ భారీ ఏర్పాట్లు చేసింది. గ్రాండ్ ఫినాలేకి 3,500 మంది గెస్ట్‌లుగా హాజరయ్యారు. గ్రాండ్ ఫినాలేకి టాలీవుడ్, బాలీవుడ్ నటీనటులు వచ్చారు. 2016 మిస్ వరల్డ్ విన్నర్ స్టేఫినీ డెల్ వాలే, సచిన్ కుంభర్.. ఫినాలే ఈవెంట్‌ను హోస్ట్ చేస్తున్నారు. బాలీవుడ్ తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ కట్టర్ స్పెషల్ లైవ్ షో నిర్వహించనున్నారు. మిస్ వరల్డ్ న్యాయనిర్ణేతలుగా నటుడు సోను సూద్, సుధారెడ్డి, 2014 మిస్ ఇంగ్లాండ్ కరీనా టర్రెల్ వ్యవహరించారు. 2017 మిస్ వరల్డ్ మానుషీ చిల్లర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ పోటీలలో ఫినాలేలో మిస్ వరల్డ్ హ్యూమానిటరియన్ అవార్డును సోనుసూద్ అందుకోనున్నారు. మిస్ వరల్డ్ చైర్ పర్సన్ జూలియా మోర్లీ.. విన్నర్‌ను ప్రకటించారు. 2024 మిస్ వరల్డ్ క్రిస్టినా.. విజేత గా నిలచిన థాయ్ లాండ్ సుందరికికు 6.21 కోట్ల విలువ గల బ్లూ క్రౌన్ అలంకరించారు ఈ విశ్వసుందరికి 8.5 కోట్ల ప్రైజ్ మనీ దక్కటం విశేషం.**



మిస్ వరల్డ్ 2025గా థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత
విజేత ఓపల్ సుచాతకు బ్లూక్రౌన్ అలంకరించిన క్రిస్టినా
మిస్ వరల్డ్ 1వ రన్నరప్‌గా ఇథియోపియా సుందరి అడ్మాస్సు
మిస్ వరల్డ్ 2వ రన్నరప్‌గా పోలాండ్ సుందరి మాజా క్లాజ్ద్
మిస్ వరల్డ్ 3వ రన్నరప్‌గా మార్టినిక్ భామ అరోలి జోచిమ్
మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ (మానవతావాది) అవార్డు అందుకున్న సోనూ సూద్
కోవిడ్ సమయంలో ఆయన చేసిన మానవతాచర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు అందించిన మిస్ వరల్డ్ నిర్వాహకులు , రానా దగ్గుబాటి చేతుల మీదుగా జ్ఞాపిక అందజేత
స్టేజ్ పైన వదల బొమ్మాళీ డైలాగ్ చెప్పి ప్రేక్షకులను ఉత్సాహ పరిచిన సోనూ సూద్
తెలుగు సినిమా ఇండస్ట్రీకి కృతజ్ఞతలు చెప్పిన సోనూసూద్
టాప్-8 లో చోటు దక్కించుకోలేకపోయిన ఇండియా కంటెస్టెంట్ నందిని గుప్తా
ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేసిన నిర్వాహకులు



**మిస్ వరల్డ్ టాప్ నలుగురు వీరే..** అమెరికా ఖండం నుంచి మార్టినిక్, ఆఫ్రికా నుంచి ఇథియోపియా, యూరోప్ నుంచి పోలెండ్, ఆసియా నుంచి థాయిలాండ్

**ఆసియా నుంచి టాప్-2లో చేరిన థాయ్‌లాండ్‌ఆ** నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావని అడిగిన ప్రశ్నతో 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి అవకాశం

ఆసియా నుంచి టాప్ 5లో మిస్ ఇండియా నందిని గుప్తా
టాప్ 20 లో ఇండియా కంటెస్టెంట్ నందిని గుప్తాకు చోటు
మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్‌గా సుధా రెడ్డి నియామకం
జ్ఞాపికను అందించిన మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లీ
చాలా ఆనందంగా ఉందన్న సుధా రెడ్డి, అద్భుతమైన ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వానికి, టూరిజం శాఖకు కృతజ్ఞతలు తెలిపిన సుధా రెడ్డి

**జడ్జిలుగా..**జూలియా మోర్లీ , నటుడు సోనూ సూద్, సుధా రెడ్డి , రానా దగ్గుబాటి, జయేష్ రంజన్ , మనూషి చిల్లర్ , నమ్రత శిరోద్కర్ , డోనా వాల్ష్, కరినా టర్రెల్

**భారత్ కు నిరాశ :** స్వదేశంలో జరుగుతున్న పోటీలు కావడంతో భారత్పై భారీ ఆశలు నెలకొని ఉండగా తీవ్ర నిరాశ ఏర్పడింది. టాప్-8లో మిస్ ఇండియా నందిని గుప్తా చోటు

**నెల రోజులు సందడిఆ** మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హైదరాబాద్లో నెల రోజులుగా సందడి ఏర్పడింది. పోటీలకు హాజరైన దాదాపు 140 దేశాల అందగత్తెలు తెలంగాణ మొత్తం పర్యటించారు. యాదాద్రి, బుద్ధవనం, రామప్ప దేవాలయం, వేయి స్తంభాల గుడి, పాలమూరు పిల్లల మర్రి, తెలంగాణ సచివాలయం తదితర సందర్శనీయ స్థలాలను సందర్శించి తెలంగాణ అందాలను తిలకించారు.

**వివాదం..** అట్టహాసంగా జరుగుతున్న అందాల పోటీల్లో మిస్ ఇంగ్లాండ్ అర్ధాంతరంగా పోటీల నుంచి వైదొలిగి స్వదేశం వెళ్లింది. ఈ సందర్భంగా పోటీల నిర్వహణపై తీవ్ర ఆరోపణలు చేయడం కలకలం రేపింది. తనను వేశ్యగా చూశారని.. కొందరు నాయకులు, స్పాన్సర్ల ముందు చనువుగా వ్యవహరించాలని చెప్పినట్లు ఆమె ఆరోపణలు చేసింది. దానిపై విచారణ కొనసాగుతోంది. తెలంగాణలో నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఒక ప్రైవేటు సంస్థ నిర్వహించే అందాల పోటీలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం విశేష ప్రాధాన్యం ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక సంప్రదాయ భారతదేశంలో నగ్న ప్రదర్శనల పోటీలు నిర్వహించడం సరికాదని.. పోటీలను రద్దు చేసుకోవాలని బీజేపీతోపాటు హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఇలా వివాదాల సుడిగుండాల మధ్య మిస్ వరల్డ్ పోటీలు

## గ్లోబల్ సాంస్కృతిక వేదికగా తెలంగాణ



ఈ ఘన విజయం థాయ్లాండ్కు మొట్టమొదటి మిస్ వరల్డ్ టైటిల్ను అందించగా, ఈ పోటీలో ప్రపంచం నలుమూలల నుంచి 108 మంది సుందరాంగులు సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, ఆతిథ్య పరంపరలను ప్రదర్శిస్తూ, రాష్ట్రం మళ్లీ ఒకసారి గ్లోబల్ సాంస్కృతిక వేదికగా నిలిచింది. భారతదేశంలో ఇది మూడోసారి (1996, 2024 తరువాత) మిస్ వరల్డ్ ఫెస్టివల్ జరగడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా ఈ వేడుకలను ఏర్పాటు చేయగా, రాష్ట్రానికి పెద్దస్థాయిలో అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. గ్రాండ్ ఫినాలే సాయంత్రం కలల ప్రపంచాన్ని, విభిన్నతను, మహిళా సాధికారతకు ప్రతిరూపాన్ని చూపించినట్లు నిలిచింది. ఒపాల్ సుచతా చువాంగ్స్రీ విజయం తెలంగాణ వేదికపై చరిత్రలో నిలిచిపోతుంది. ఈ గ్రాండ్ ఈవెంట్లో తెలంగాణ సంప్రదాయాలు, ఆధునికత, అతిథి సత్కారం ప్రపంచానికి పరిచయమయ్యాయి.

**ప్రత్యేకతలు..** 72వ మిస్ వరల్డ్ పోటీ విజేత: ఒపాల్ సుచతా చువాంగ్స్రీ (థాయ్లాండ్) -ప్రైజ్ మనీ: సుమారు -8.5 కోట్లు. -కిరీటం విలువ: - 6.21 కోట్లు (నీలం, టర్క్వాయిస్ సఫైర్లు, ముత్యాలతో అలంకరణ) -108 మంది సుందరాంగనులు పాల్గొన్న పోటీ, -భారత్లో మూడోసారి మిస్ వరల్డ్ ఫెస్టివల్ 1996, 2024 తరువాత2025.

## ఓపాల్ సుచట ఎవరు?



ఓపాల్ సుచట చువాంగ్స్రీ ఒక మోడల్ మరియు అంతర్జాతీయ సంబంధాల విద్యార్థిని మరియు ఒక రోజు అంబాసిడర్ కావాలని కోరుకుంటుంది. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్లో ఆమె ప్రొఫైల్ ప్రకారం, ఓపాల్కు సైకాలజీ మరియు ఆంత్రోపాలజీలో కూడా ఆసక్తి ఉంది.
ఓపాల్ రొమ్ము క్యాన్సర్కు మద్దతు ఇచ్చే సంస్థల కోసం స్వచ్ఛందంగా పనిచేసింది మరియు ఆమె మద్దతుదారులలో ఒకరు తాను 'క్యాన్సర్ లేనివాడిని మరియు ఆమె పోరాటంలో నేను ఆమెను ప్రేరేపించానని చెప్పినప్పుడు ఆమె గర్వించదగ్గ క్షణాలలో ఒకటి, నేను 16 సంవత్సరాల వయసులో శస్త్రచికిత్స చేయించుకున్న తర్వాత, నా అతిపెద్ద భయం నా కలలను జీవించే అవకాశాన్ని కోల్పోవడం అని నేను గ్రహించాను.'
ఓపాల్కు ఉకులేలేను వెనుకకు వాయించడంలో ప్రత్యేక ప్రతిభ ఉంది మరియు పదహారు పిల్లులు మరియు ఐదు కుక్కలను పెంపుడు జంతువులుగా కలిగి ఉంది. ఆమె జీవితంలో తన వ్యక్తిగత నినాదం "ఒక జీవితం సులభంగా ఊపిరి పీల్చుకుందని తెలుసుకోవడం, ఇది విజయం సాధించడం." అని ఆమె చెప్పింది.

# ఐపీఎల్ గెలిచేది ఆ జట్టే

## తేల్చేసిన డేవిడ్ వార్నర్..!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025) తుది అంకానికి చేరుకుంటోంది. ఇప్పటికే తొలి క్వాలిఫయర్ లో పంజాబ్ కింగ్స్ ను ఓడించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) రాయల్ గా ఫైనల్లో అడుగుపెట్టేసింది. ఆ తర్వాత జరిగిన ఎలిమినేటర్ లో గుజరాత్ టైటాన్స్ ను ఓడించిన ముంబై ఇండియన్స్.. ఇవాళ జరిగే రెండో క్వాలిఫయర్ లో పంజాబ్ కింగ్స్ తో తలపడేందుకు సిద్ధమవుతోంది.

మ్యాచ్ లో విన్నర్ ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో తలపడటం ఖాయం. ఈ నేపథ్యంలో ఈసారి ఐపీఎల్ టైటిల్ ఎవరు గెలవబోతున్నారనే దానిపై మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు ఎవరికి వారు జోస్యాలు చెబుతున్నారు. ఇప్పటికే ఆర్సీబీ మాజీ స్టార్ బ్యాట్స్ మెన్ ఏబీ డివిలియర్స్.. ఈసారి టైటిల్ తమదేనని జోస్యం చెప్పేసాడు. మరికొందరు క్రికెట్ గ్రేట్స్ ముంబై ఇండియన్స్ ను ఫైనల్ విజేతగా ఊహిస్తున్నారు. పంజాబ్ కింగ్స్ కు సైతం ఫైనల్ నెగ్గే సత్తా ఉందన్న చర్చ క్రికెట్ వర్గాల్లో సాగుతోంది. ఆ



బౌలర్ ను నమ్ముకున్న శ్రేయాస్" ఈ నేపథ్యంలో ఒకప్పుడు ఆర్సీబీని ఓడించి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఐపీఎల్ టైటిల్ అందించిన కెప్టెన్ డేవిడ్ వార్నర్ తన జోస్యం కూడా చెప్పాడు. ఇందులో వార్నర్ టైటిల్ గెలిచే జట్టుతో పాటు ఆ విజయంలో కీలక పాత్ర పోషించబోతున్న ఆటగాడిని సైతం అంచనా వేశాడు. దీంతో వార్నర్ అంచనాలు చర్చనీయాంశమవుతున్నాయి.

ఈసారి ఐపీఎల్ టైటిల్ నెగ్గే సత్తా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకే ఉందని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ తేల్చిచెప్పేశాడు. ఫైనల్లో రాయల్ చాలెంజర్స్ కచ్చితంగా గెలువబోతోందని, అలాగే ఈ విజయంలో తన ఆసీస్ సహచరుడు జోష్ హేజిల్ వుడ్ కీలక పాత్ర పోషించబోతున్నాడని వార్నర్ అంచనా వేస్తున్నాడు. ఇప్పటికే జట్టులో కోహ్లీ వంటి మ్యాచ్ విన్నర్లను ఉంచుకుని హేజిల్ వుడ్ ఆర్సీబీ టైటిల్ విజయంలో కీలకంగా మారబోతున్నట్లు వార్నర్ అంచనా వేయడం విశేషం. ఎక్స్ లో తన ఫ్యాన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా డేవిడ్ వార్నగ్ ఈ విషయాన్ని వెల్లడించాడు.

### చరిత్ర సృష్టించిన జో రూట్

# 54వ సెంచరీ

**వన్డేల్లో 7000 పరుగులు చేసిన తొలి ఇంగ్లండ్ ఆటగాడిగా రికార్డు**



ఇంగ్లండ్ స్టార్ ఆటగాడు జో రూట్ అంతర్జాతీయ క్రికెట్లో 54వ సెంచరీ, వన్డేల్లో 18వ సెంచరీని నమోదు చేశాడు. వెస్టిండీస్తో జూన్ 1 జరుగుతున్న రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. సెంచరీ చేసే క్రమంలో రూట్ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ తరఫున వన్డేల్లో 7000 పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. వెస్టిండీస్ నిర్దేశించిన 309 పరుగుల లక్ష్య ఛేదనలో రూట్ అజేయమైన సెంచరీతో ఇన్నింగ్స్ను కొనసాగిస్తున్నాడు. రూట్ సిక్సర్, బౌండరీతో సెంచరీ పూర్తి చేశాడు.

38 ఓవర్ల అనంతరం ఇంగ్లండ్ స్కోర్ 226/5గా ఉంది. రూట్తో (117) పాటు విల్ జాక్స్ (35) క్రీజ్లో ఉన్నాడు. ఈ మ్యాచ్లో ఇంగ్లండ్ గెలవాలంటే 72 బంతుల్లో 83 పరుగులు చేయాల్సి ఉంది. ఛేదనలో ఇంగ్లండ్ ఆదిలో ఎదురుదెబ్బలు తినింది. ఓపెనర్లు జేమీ స్మిత్, బెన్ డకెట్ ఇద్దరూ డకౌట్ అయ్యారు. వన్డౌన్లో వచ్చిన రూట్ అజేయమైన సెంచరీతో విజయం దిశగా తీసుకెళ్తున్నాడు. హ్యారీ బ్రూక్ 47, జోస్ బట్లర్ 0, జేకబ్ బేతెల్ 17 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో అల్జరీ జోసఫ్ 2, జేడన్ సీల్స్, మాథ్యూ ఫోర్డ్, రోస్టన్ ఛేజ్ తలో వికెట్ తీశారు.

అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 47.4 ఓవర్లలో 308 పరుగులకు ఆలౌటైంది. వన్డౌన్ బ్యాటర్ కీసీ కార్టీ సూపర్ సెంచరీతో (105 బంతుల్లో 13 ఫోర్ల సాయంతో 103 పరుగులు), ఓపెనర్ బ్రాండన్ కింగ్ (67 బంతుల్లో 59బీ 10 ఫోర్లు), నాలుగో నంబర్ ఆటగాడు షాయ్ హెూప్ (66 బంతుల్లో 78బీ 4 ఫోర్లు, 4 సిక్సర్లు) అర్ధ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ (10-0-63-4), సాకిబ్ మహమూద్ (9.4-0-37-3) చెలరేగగా.. బ్రైడన్ కార్స్, జేకబ్ బేతెల్, విల్ జాక్స్ తలో వికెట్ తీశారు.

కాగా, విండీస్ జట్టు మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ల కోసం ఇంగ్లండ్లో పర్యటిస్తుంది. తొలి వన్డేలో ఇంగ్లండ్ 238 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది.

**అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక సెంచరీలు (ప్రస్తుతం యాక్టివ్గా ఉన్న ప్లేయర్లు)..**విరాట్ కోహ్లి-82ం, జో రూట్-54, రోహిత్ శర్మ-49, కేన్ విలియమ్సన్-48, స్టీవ్ స్మిత్-48

**వన్డేల్లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక పరుగులు..** జో రూట్-7000 (నాటౌట్), ఇయాన్

# 4 వన్డేలలో 3 సెంచరీలు..!

## వివ్ రిచర్డ్స్ రికార్డునే బద్దలుకొట్టిన యువ సెన్సేషన్..

వెస్టిండీస్ క్రికెట్లో ఒక కొత్త సంచలనం వెలుగులోకి వస్తున్నాడు. ఇటీవల కాలంలో తన అద్భుతమైన బ్యాటింగ్తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఈ యువ సంచలనం, తాజాగా ఇంగ్లాండ్తో జరిగిన వన్డే మ్యాచ్లో మరో మెరుపు శతకంతో కదం తొక్కాడు. గత నాలుగు వన్డేలలో అతనికి మూడవ సెంచరీ కావడం విశేషం, ఇది వెస్టిండీస్ క్రికెట్లో కొత్త శకానికి నాంది పలికింది. ఈ యువ సెన్సేషన్ పేరు కీసీ కార్టీ. ఐపీఎల్ 2025 ప్లేఆఫ్ రౌండ్ ప్రారంభంతో, ఇంగ్లాండ్, వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ కూడా ప్రారంభమైంది. ఈ సిరీస్లోని మొదటి మ్యాచ్లో, ఆతిథ్య ఇంగ్లాండ్ 400 పరుగులు చేసి భారీ తేడాతో గెలిచింది. కానీ రెండవ మ్యాచ్లో, వెస్టిండీస్ బలమైన పునరాగమనం చేసింది. ఈసారి, మొదట బ్యాటింగ్ చేసి, మంచి బ్యాటింగ్ను ప్రదర్శించింది. దీనికి ఒక పెద్ద కారణం కేసీ కార్టీ. అద్భుతమైన సెంచరీ సాధించడం ద్వారా తన జట్టును బలమైన స్థితిలో ఉంచాడు.

**గత 10 రోజుల్లోనే మూడు శతకాలు..!**

కీసీ కార్టీ ప్రదర్శన అత్యద్భుతం అని చెప్పాలి. కేవలం 10 రోజుల వ్యవధిలో అతను మూడు వన్డే సెంచరీలు సాధించడం అతని అసాధారణ ఫామ్కు నిదర్శనం. మే 23, మే 25 తేదీలలో ఐర్లాండ్పై వరుసగా 102, 170 పరుగులు సాధించిన కార్టీ, జూన్ 1న ఇంగ్లాండ్తో జరిగిన మ్యాచ్లో 103 పరుగులు చేసి తన సత్తాను మ-రోసారి చాటాడు. ఈ ప్రదర్శనతో అతను వెస్టిండీస్ తరపున ఒక కొత్త రికార్డును నెలకొల్పాడు.

**రోహిత్, కోహ్లీ బాటలోనే టీమిండియా యార్కర్ కింగ్..?**కీసీ కార్టీ ఈ అద్భుతమైన ప్రదర్శనతో వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ రికార్డును అధిగమించాడు. తన కెరీర్లో ఆడిన 33 వన్డే ఇన్నింగ్స్లలో అత్యధిక పరుగులు సాధించిన వెస్టిండీస్ బ్యాటర్గా కార్టీ నిలిచాడు. రిచర్డ్స్ 33 ఇన్నింగ్స్లలో 1,399 పరుగులు చేయగా, కార్టీ 1,403 పరుగులు సాధించి ఈ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ అరుదైన ఘనత సాధించిన అతి కొద్ది మంది ప్రపంచ బ్యాటర్లలో కార్టీ ఒకడు కావడం అతని ప్రతిభకు నిదర్శనం.

**వెస్టిండీస్ క్రికెట్కు కొత్త ఆశాకిరణం..**

కీసీ కార్టీ అద్భుతమైన ఫామ్ వెస్టిండీస్ క్రికెట్కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. 2027 వన్డే ప్రపంచకప్నకు సన్నద్ధమవుతున్న వెస్టిండీస్ జట్టుకు అతను ఒక కీలక బ్యాటర్గా మారే అవకాశం ఉంది. అతని నిలకడైన ప్రదర్శన, భారీ పరుగులు సాధించే సామర్థ్యం జట్టుకు ఎంతో బలాన్ని చేకూరుస్తుంది. కార్టీలో కేవలం పరుగులు సాధించే నైపుణ్యం మాత్రమే కాకుండా, ఒత్తిడిలో కూడా నిలబడి ఇన్నింగ్స్ను నడిపించే సత్తా



ఉంది.

**భవిష్యత్తులో మరింత దూకుడు..!**

ప్రస్తుతం కీసీ కార్టీకి 28 సంవత్సరాలు. ఇంకా అతని ముందు సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్ ఉంది. ఈ స్థాయి ప్రదర్శనతో అతను మరింత దూసుకుపోవడం ఖాయం. భవిష్యత్తులో వెస్టిండీస్ క్రికెట్లో ఒక కీలక ఆటగాడిగా మారడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో కూడా పెద్ద ప్రభావం చూపగలడని అతని ఆటను చూసిన వారికి అర్థమవుతోంది. కీసీ కార్టీ ఈ అద్భుతమైన ఫామ్ను కొనసాగించి, వెస్టిండీస్కు మరిన్ని విజయాలు సాధించిపెట్టాలని ఆశిద్దాం.

### ఐపీఎల్ పై ఫిక్సింగ్ అనుమానాలు..

# ఫైనల్ మ్యాచ్ పోస్టర్లో హార్దిక్ పాండ్యా



క్వాలిఫయర్-2 మ్యాచ్కు ముందు ఐపీఎల్ మేనేజ్మెంట్ విడుదల చేసిన ఓ పోస్టర్ వివాదాస్పదంగా మారింది. ఇందులో ఇదివరకే ఫైనల్కు చేరిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ ఫోటో ఐపీఎల్ ట్రోఫీకి ఓ పక్కన ఉండగా.. మరో పక్క ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా నీడను పోలిన ఇమేజ్ ఉంది. ఫైనల్ నేపథ్యంలో ఐపీఎల్ ఈ పోస్టర్ను రిలీజ్ చేసింది. ఓ బెర్త్ ఆర్సీబీ దక్కించుకుంది. మరో బెర్త్ ఎవరిదో అన్న క్వశ్చన్ మార్క్తో ఈ పోస్టర్ను విడుదల చేసింది.

వాస్తవానికి రెండో ఫైనల్ బెర్త్ కోసం ఇవాళ (జూన్ 1) పోటీ (క్వాలిఫయర్-2) జరుగనుంది. ఈ పోటీలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్లో గెలిచిన జట్టు జూన్ 3న జరిగే ఫైనల్లో ఆర్సీబీతో తలపడుతుంది.

అయితే క్వాలిఫయర్-2 మ్యాచ్ ఫలితం రాకుండానే ఐపీఎల్ మేనేజ్మెంట్ ఫైనల్ పోస్టర్పై హార్దిక్ పాండ్యా నీడను పోలిన ఇమేజ్ను పెట్టడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఫైనల్లో ఆర్సీబీతో తలపడబోయేది ముంబై ఇండియన్సే అని ఐపీఎల్ మేనేజ్మెంట్ క్లూ ఇచ్చిందని అభిమానులు ఆరోపిస్తున్నారు. ఐపీఎల్ 2025 ఫిక్స్ అయ్యిందంటూ సోషల్మీడియాలో ప్రచారం జరుగుతుంది.

ఐపీఎల్ మేనేజ్మెంట్ ఫైనల్ పోస్టర్పై హార్దిక్ నీడను పోలిన ఇమేజ్ పెట్టడంతో పాటు నీలం రంగు గుండె సింబల్తో ఏమోజీని పెట్టింది. నీలం రంగు ముంబై ఇండియన్స్ జెర్సీని సూచిస్తుంది. దీన్ని బట్టి చూస్తే ఫైనల్లో ఆర్సీబీతో తలపడబోయేది ముంబై ఇండియన్సే అని పరోక్షంగా సంకేతాలు అందుతున్నాయి.

ఐపీఎల్ ఉద్దేశపూర్వకంగా చేసిందో ఏమో తెలీదు కానీ, ముంబై ఇండియన్స్కు ఫేవర్గా ఫైనల్ పోస్టర్ ఉండటం నెట్టింట దుమారాన్ని రేపుతుంది. ఐపీఎల్ ఫిక్స్ అయ్యిందంటూ ముంబై ఇండియన్స్ వ్యతిరేకులు ప్రచారం మొదలుపెట్టారు. ఐపీఎల్ యాజమాన్యం వ్యవహారశైలిపై పంజాబ్ కింగ్స్ అభిమానులు మండిపడుతున్నారు. ఐపీఎల్ మేనేజ్మెంట్ ముంబై ఇండియన్స్కు అనుకూలంగా, మాకు వ్యతిరేకంగా మైండ్ గేమ్ ఆడుతుందని అంటున్నారు.

ఐపీఎల్పై జరుగుతున్న ఫిక్సింగ్ ప్రచారంలో నిజానిజాలెంతో తేలాలంటే మరికొద్ది గంటలు వేచి చూడాలి. ఒకవేళ మ్యాచ్ నిజంగానే ఫిక్స్ అయ్యుంటే క్రికెట్ అభిమానులు ఈజీగా పట్టేస్తారు. ఇవాళ రాత్రి 7:30 గంటలకు అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.

సూర్య
హైదరాబాద్
సోమవారం
2 జూన్ 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# రవితేజకి జోడీగా అదితి





మాస్ రవితేజ కథానాయకుడిగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రవితేజ 'మాస్ జాతర'లో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తికాగానే పట్టాలెక్కే ప్రాజెక్ట్ కిషోర్ దే. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా రవితేజకు జోడీగా కొంత మంది పేర్లు కూడా తెర పైకి వచ్చాయి. కేతికశర్మ, మమితా బైజు, కయాదులో లోహర్ పేర్లు వినిపించాయి. తాజాగా స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె అదితి శంకర్ పేరు తెరపైకి వచ్చింది. రావడమే కాదు మిగతా ముగ్గురు కంటే అదితి శంకర్ ఈ పాత్రకు పర్ఫెక్ట్‌గా సూటువుతుంది. అదితిపై టెస్ట్ షూట్ చేయగా రవితేజ సరసన అన్ని రకాలుగా సెట్ అవుతుందట. దీంతో అదితి ఎంపిక అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే మమితా బైజు, కేతిక శర్మ, కయాదులపై ఇంకా లుక్ టెస్ట్ నిర్వహించలేదు. మరి అదితి నుంచి పాజిటివ్ ఇంప్రెసన్ వచ్చిన నేపథ్యంలో ఈ ముగ్గురిని కూడా లుక్ టెస్ట్ కి పిలుస్తారా? అదితి శంకర్ నే ఫైనల్ చేస్తారా? అన్నది చూడాలి. అవకాశం వస్తే అదితి శంకర్ కి మాత్రం గొప్ప ఛాన్స్ అవుతుంది. రీసెట్ గా 'భైరవం'సినిమాతో అదితి శంకర్ టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైంది. 'భైరవం'లో అదితి స్క్రీన్ ప్రజెన్స్ కి మంచి మార్కులు పడ్డాయి. ఇప్పటికే తమిళ్ లో బాగానే అవకాశాలు అందుకుంటుంది. యంగ్ హీరోలకు పర్ఫెక్ట్ జోడీగా సెట్ అవుతుంది. సీనియర్ హీరోలకు ప్రమోట్ అవుతుంది. ఈ నేపథ్యంలో రవితేజ ఆఫర్ నిజమైతే? అదితి శంకర్ టాలీవుడ్ కెరీర్‌లో మరో కొత్త అడుగు ముందుకు పడినట్లే. అవకాశాల పరంగా అదితి తండ్రి ఇమేజ్ తో సంబంధం లేకుండా అందుకుంటుంది.

# మరీ ఇంత ఫాస్టా?



భోళా శంకర్ సినిమా తర్వాత ఎంతో ఆలోచించి సినిమాలను సెలెక్ట్ చేసుకుంటున్నాడు మెగాస్టార్ చిరంజీవి. ప్రస్తుతం మెగా స్టార్ చిరంజీవి చేతిలో రెండు సినిమాలున్నాయి. అందులో ఒకటి విశ్వంభర కాగా రెండోది మెగా157. బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర అనే సోషియో ఫాంటసీ మూవీ చేస్తున్న చిరంజీవి ఆ సినిమా షూటింగ్ ను ఆల్మోస్ట్ పూర్తి చేశాడు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి తన ఫోకస్ మొత్తం హిట్ మెషీన్ అనిల్ రావిపూడితో చేస్తున్న మెగా157 సినిమాపైనే పెట్టాడు. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తోన్న విషయం తెలిసిందే. ఉగాది రోజున పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ సినిమా రీసెంట్‌గానే సెట్స్ పైకి వెళ్లింది. మొదటి షెడ్యూల్ లో చిరంజీవి, నయనతార ఇద్దరూ పాల్గొన్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా మొదటి షెడ్యూల్ లో చిరూ, నయన్ పై కామెడీ సీన్స్ ను అనిల్ షూట్ చేస్తున్నాడని ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా ఇప్పుడు ఈ షెడ్యూల్ గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ తెలుస్తోంది. రీసెంట్ గానే మొదలుపెట్టిన మెగా157 ఫస్ట్ షెడ్యూల్ అప్పుడే పూర్తైందని తెలుస్తోంది. అనుకున్న దానికంటే ఒక రోజు ముందుగానే అనిల్ దాన్ని పూర్తి చేసినట్టు తెలుస్తోంది. షూటింగ్ కు వెళ్లడానికి ముందే అన్నీ పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకోవడం వల్లే అనిల్ ఈ షెడ్యూల్ ను ఇంత త్వరగా పూర్తి చేశాడని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్ ను పూర్తి చేయడమే కాకుండా రెండో షెడ్యూల్ కు రంగాన్ని కూడా సిద్ధం చేశాడట అనిల్. చూస్తుంటే అనిల్ మెగా157ను తన కెరీర్లోనే అత్యంత వేగంగా పూర్తి చేసిన సినిమాగా నిలిపేలా కనిపిస్తున్నాడు. ఈ సినిమాలో చిరూని అనిల్ వింటేజ్ లుక్ లో ప్రెజెంట్ చేయనున్నట్టు తెలుస్తోంది. కేవలం లుక్ మాత్రమే కాకుండా చిరూ గతంలో చేసిన కామెడీని కూడా ఈ సినిమాలో అనిల్ చేయించనున్నాడట. చాలా కాలంగా చిరంజీవి నుంచి ఫ్యాన్స్ మిస్ అవుతున్న కామెడీ యాంగిల్ ను వాడుకుని మెగాస్టార్ ను సరికొత్తగా చూపించబోతున్నాడని సమాచారం.

# శంబాల ఎ మిస్టికల్ వరల్డ్ మల్లేష్ పాత్ర ఫస్ట్ లుక్




యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'. ఇప్పటి వరకు ఈ 'శంబాల' నుంచి వచ్చిన పోస్టర్‌లు, పాత్రల్ని రివీల్ చేస్తున్న తీరు అందరిలోనూ ఆసక్తిని పెంచేసిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే 'శంబాల' మేకింగ్ వీడియోని కూడా రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు. తాజాగా ఇంద్రనీల్ పోషించిన మల్లేష్ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ అతన్ని భయంకరమైన, క్రూరమైన రీతిలో చూపిస్తోంది. వెనకాల ఉన్న ఊరి ప్రజల్ని చూస్తుంటే ఏదో విధ్వంసం సృష్టించినట్టుగానే కనిపిస్తోంది. పోస్టర్‌లతోనే సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ చిత్రయూనిట్ అందరినీ ఆకట్టుకుంటోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీ మోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు.

# 2న "కలర్ ఫొటో", "బేబి" కొత్త టైటిల్, గ్లింప్స్

కలర్ ఫొటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్‌లో మరో క్రేజీ మూవీ తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇంట్రెస్టింగ్ పోస్టర్ తో ఈ చిత్ర టైటిల్, గ్లింప్స్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. జూన్ 2వ తేదీ సాయంత్రం 5.04 నిమిషాలకు ఈ సినిమా టైటిల్, గ్లింప్స్ రివీల్ చేయబోతున్నారు. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతాన్ని అందించడంతో ఈ సినిమా పై అంచనాలు రేకెత్తిస్తుంది. ఈ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ఓ యువ జంట బీచ్‌లో నడుచుకుంటూ వెళ్తుండటం, అక్కడే ఉన్న ఓ బండి మీద దిగ్గర్శకుడు బాలచందర్ ఫొటో ఉండటం ఆసక్తిని కలిగిస్తోంది. ఈ జంట ఎవరు అనేది కూడా అందరికీ ఉత్సాహంగా ఉంది.



# పవన్ మార్క్ అంటే ఇలా ఉంటుంది



పవన్ కళ్యాణ్.. ఆయనకు ఉన్న క్రేజే వేరు. రాజకీయాల్లో వచ్చి తన సత్తా ఏంటో నిరూపించుకున్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నుంచి గెలిచి పెద్ద ఎత్తున వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజు నుంచే.. తన మార్క్ పాలన చూపించారు. అనేక విషయాలపై ఆరా తీశారు. ఇప్పుడు రీసెంట్ గా సినిమాల విషయంలో కీలక ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. థియేటర్స్‌లో తనిఖీలు నిర్వహించాలని, తినుబండారాల క్వాలిటీ తోపాటు రేట్లపై నిఘా పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు.. మూవీ టికెట్ రేట్లు, ఎక్స్ ట్రా షోల అనుమతులు కావాలంటే ఛాంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు. అది తన సినిమా అయినా.. అలాగే చేయాలని చెప్పారు. దాని ద్వారా క్లియర్‌గా ఒక విషయం అర్థమయ్యేలా చేశారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తనకు కూడా వర్తిస్తాయని చెప్పారు. అదే సమయంలో ఇప్పుడు ఆయన.. హరి హర వీరమల్లు మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. జూన్ 12వ తేదీన సినిమా రిలీజ్ కానుంది. గ్యాప్ తర్వాత పవన్ స్క్రీన్ పై కనిపించనుండడంతో అంతా ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. మిడ్ నైట్ షోస్ కూడా కోరుకుంటున్నారు. కానీ ఇప్పుడు పవన్.. అందుకు ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది. అర్ధరాత్రి సమయంలో షోస్ వేసే విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సమాచారం. అస్సలు వేయొద్దని మేకర్స్ కు చెబుతున్నారట. ముఖ్యంగా రీసెంట్‌గా ప్రీమియర్స్ షోలో జరిగిన విషయాలు గుర్తుంచుకుని పవన్ ఇప్పుడు అలా చేస్తున్నారని క్లియర్‌గా తెలుస్తోంది. దీంతో పవన్ అన్ని విషయాల్లో మార్క్ చూపిస్తున్నట్లు క్లియర్‌గా తెలుస్తోంది. అభిమానుల భద్రత గురించి ఆలోచించి ఆ నిర్ణయం తీసుకున్నారని ఇప్పుడు నెటిజన్లు అభిప్రాయప డుతున్నారు. కాగా, అర్ధరాత్రి ప్రదర్శనలకు అనుమతి లభించకపోతే, తెల్లవారుజామున 4 గంటల ప్రదర్శనలు వేయవచ్చని జోరుగా ప్రచారం జరుగుతోంది. నిర్మాత రత్నం ఫిల్మ్ ఛాంబర్‌తో ఆ విషయంపై చర్చించినట్లు సమాచారం. కానీ అభిమానులు మాత్రం ప్రీమియర్స్ ను డిమాండ్ చేస్తున్నారు. మరి చివరికి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# సంపాదనలో నెం.1



భారతదేశంలో నంబర్ వన్ సంపాదనాపరుడైన టీవీ హోస్ట్ ఎవరు? కేబీసీ స్టార్ అమితాబ్ బచ్చన్? బిగ్ బాస్- తెలుగు హోస్ట్ కింగ్ నాగార్జున, బిగ్ బాస్ తమిళం హోస్ట్ కమల్ హాసన్? కపిల్ శర్మ, రూపాలి గంగూలీ? .. వీళ్లలో ఎవరై ఉంటారు? అంటే ఈ సెలబ్రిటీలు ఎవరూ కాదు. నెలకు రూ.60 కోట్లు సంపాదించే ఏకైక బుల్లితెర హోస్ట్ ది గ్రేట్ సల్మాన్ ఖాన్. బిగ్ బాస్- హిందీ ఒక్కో సీజన్ కి 250 కోట్లు సంపాదిస్తున్నాడు. అయితే అతడు ఏడాదిలో మూడొంతుల సమయం కేవలం బిగ్ బాస్ కే కేటాయించాల్సి ఉంటుంది. రాజమౌళి.. అది కూడా స్ట్రాటజీలో భాగమే! భారతదేశం సహా దేశం వెలుపల కూడా భారీ ఫాలోయింగ్ ఉన్న సల్మాన్ ఖాన్ బిగ్ బాస్- హిందీ హోస్ట్ గా అత్యంత విజయవంతమైన హోస్ట్. అతడు అత్యంత భారీ మొత్తాన్ని పారితోషికంగా అందుకుంటున్నారు. అతడు భారతదేశంలో అత్యధికంగా సంపాదిస్తున్న టీవీ స్టార్. అతడు చేస్తున్నది ఒకే ఒక్క టీవీ షో. కానీ నెలకు రూ.60 కోట్ల భారీ జీతం తీసుకుంటాడు. 15 వారాల పాటు పనిచేసిన సల్మాన్ దాదాపు 250 కోట్లు సంపాదించాడని సమాచారం. కపిల్ శర్మ, అనుపమ ఫేమ్ రూపాలి గంగూలీ లేదా అమితాబ్ బచ్చన్, నాగార్జున, కమల్ హాసన్ అంటూ లెక్కలు వేసినా వీళ్లెవరూ సల్మాన్‌కి దరిదాపుల్లో కూడా లేరు. పహల్గాంకి 'విశ్వరూపం-3' కోసమేనా కమల్ జీ? హిందుస్తాన్ టైమ్స్ కథనం ప్రకారం.. సల్మాన్ ఖాన్ బిగ్ బాస్ 18 సీజన్‌కి హోస్టింగ్ చేసినందుకు నెలకు రూ.60 కోట్లు వసూలు చేస్తాడు. ఈ సీజన్ 6 అక్టోబర్ 2024న కలర్స్ టీవీ, జియో సినిమాలో ప్రీమియర్ అయింది. ప్రొడక్షన్ టీమ్ సన్నిహిత వర్గాల ప్రకారం.. సల్మాన్ గత ఏడాది తన ఫీజు భారీగా పెంచాడని, నెలకు 60కోట్లు అందుకుం టున్నాడని తెలిసింది. బిగ్ బాస్ 18 మునుపటి సీజన్ లాగానే 15 వారాల పాటు నడిచింది. 19 జనవరి 2025న చివరి ఎపిసోడ్‌తో ముగిసింది. కరణ్ వీర్ మెహ్రా ఈ సీజన్ విజేత. 'రాజు మహారాజు' నటి కాస్టింగ్ కౌచ్ అనుభవం కేబీసీ షో కోసం బిగ్ బి అమితాబ్ బచ్చన్ అత్యధిక మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారు. ఒక్కో ఎపిసోడ్ కు అతడు 5 కోట్లు అందుకుంటున్నాడు. కానీ సల్మాన్ కంటే అమితాబ్ కి ఎక్కువ శ్రమ ఉంటుంది. ఎక్కువ సమయం కేటాయించాలి. అత్యంత ధనవంతుడైన టీవీ స్టార్ కపిల్ శర్మ ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో సీజన్ 1 కోసం దాదాపు రూ.60 కోట్లు సంపాదించాడని సమాచారం. మహిళా టీవీ స్టార్ రూపాలి గంగూలీ అనుపమ కోసం ఎపిసోడ్ కు రూ.3 లక్షలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# పహల్గాంకి విశ్వరూపం 3

పహల్గాం ఘటన ప్రపంచం వ్యాప్తంగా ఎంత సంచలనమైందో తెలిసిందే. ఉగ్రదాడిలో భాగంగా భారతీయులు అసువులు బాసారు. అత్యంత కర్కశంగా మతం అడిగి మరీ దాడికి పాల్పడ్డారు. ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరిట ఇద్దరు భారతీయ మహిళలతోనే పాకిస్తాన్ ఉగ్ర చర్యలకు ధీటైన బధులిచ్చింది. భారత్ కన్నెర్రజేస్తే ఎలా ఉంటుందన్నది దాయాదికి మరోసారి అర్ధమైంది. దీంతో శాంతి చర్చలకు దిగి రావాల్సి వచ్చిన ఎపిసోడ్ అంతా తెలిసిందే. ఈ ఘటన తర్వాత విశ్వనటుడు కమల్ హాసన్ పహల్గాం పర్యటిస్తానని వెల్లడించారు. టూరిజం పెంచడం లో భాగంగా



పహల్గాం వెళ్తానన్నారు. తన లాంటి వాళ్లు అక్కడి వెళ్తే సాధారణ ప్రజలకు మళ్లీ పహల్గా వెళ్లడానికి అవకాశం ఉంటుంది అన్న కోణంలో కమల్ ఈ వ్యాఖ్యలు చేసారు. అయితే తాజాగా కమల్ పర్యటన వెనుక మరో విషయం కూడా తెరపైకి వస్తుంది. కమల్ 'విశ్వరూపం 3'కి కూడా సన్నాహాలు చేస్తున్నట్లు కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతుంది. పహల్గాం ఘటనకు ముందే ఈ విషయంలో వెలుగులోకి వచ్చింది. 'విశ్వరూపం 2'కి కొనసాగింపుగా మూడవ భాగం ఉంటుందని కోలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. రెండు భాగాలు కూడా ఉగ్రవాదం నేపథ్యంలో విశ్వరూపం ఫ్రాంచైజీని తెరపైకి తెచ్చిన సంగతి తెలిసిదే. ఈ నేపథ్యంలో కమల్ పహల్గాం పర్యటనకు 'విశ్వరూపం 3'కి ఏమైనా సంబంధాలున్నాయా? అన్నఅంశం తెరపైకి వస్తుంది. పహల్గాం దాడికి పాల్పడింది ఐఎస్ ఐ అనుబంధ ఉగ్ర సంస్థగా ప్రకటించుకుంది. 'విశ్వరూపం'లో ఉగ్రవాదం ఎలా పురుడు పూసుకుంటుంది. దాని మూలాలు ఎలా ఉంటాయి? అన్నది కమల్ గొప్పగా చూపించారు.

# 'బకాసుర రెస్టారెంట్' నుంచి "జాతీయం" లిరికల్



పలు విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టా రెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ఇటీవల విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ అన్ని వర్గాల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నా అంగీ జాతీయం.. నీ లుంగీ జాతీయం' అంటూ కొనసాగే లిరికల్ వీడియోను విడుదల చేశారు. బ్యాచ్‌లర్ కష్టాలు, బ్యాచ్‌లర్ లైఫ్‌లో ఉండే ఆనందాలు తెలియజేస్తూ విష్ణు వర్ధన్ ఈ చిత్రానికి సాహిత్యం అందించారు. వికాస బడిస స్వరాలు సమకూర్చిన ఈ పాటను అనురాగ్ కులకర్ణి ఆలపించాడు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో ఎన్నో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నాయి. పూర్తి వినోద భరితంగా తెరకెక్కిన ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.

# 2025లోనూ శృతిహాసన్

శ్రుతిహాసన్ వెండి తెరపై కనిపించి ఏడాదిన్నర పూర్తయింది. సలార్ సీజ్ ఫైర్ తర్వాత ఒక్క చిత్రం కూడా రిలీజ్ అవ్వలేదు. సలార్ కథలో శ్రుతి హాసన్ పాత్ర కీలకమైందే? అయినా అమ్మడు కొన్ని సన్నివేశాలకే పరిమితమైంది. ఆరంభం..ముగింపులో మాత్రమే హైలైట్ అయింది. మిగతా కథ అంతా ప్రభాస్- పృథ్వీరాజ్ సుకుమారన్... ఇతర పాత్రల చుట్టూనే తిరుగుతుంది. దీంతో శ్రుతి హాసన్ పాత్రకు ప్రాధాన్యత ఎక్కడ? అన్న అంశం అమ్మడికి ప్రతికూ లంగా మారింది. గత ఏడాది ఒక్క సినిమా కూడా రిలీజ్ లో లేకుండా పోయింది. ఈ ఏడాది కూడా అమ్మడి కెరీర్ చప్పగానే సాగేలా ఉంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో శ్రుతి హాసన్ నటిస్తుంది. కానీ అందు లో శ్రుతి పాత్ర ఏ మేర ఉంటుంది? అన్నది సందేహమే. అలాగే మిస్కిన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ట్రైన్‌లోనూ నటిస్తుంది. విజయ్ సేతుపతి మెయిన్ లీడ్ పోషిస్తున్న చిత్రమిది. శ్రుతి హాసన్ హీరోయిన్ కాదు. ఓ పాత్రధారి మాత్రమే. ఈ రెండు సినిమాల్లో కూడా శ్రుతి హాసన్ పేరుకే తప్ప ఆమె పాత్ర బలంగా ఉంటుందా? అన్నది సందేహమే. అదే జరిగితే శ్రుతి కెరీర్ లో ఈ రెండేళ్లు పెద్దగా సాధించింది ఏం లేనట్లే. విజయ్ హీరోగా నటిస్తోన్న జననాయగన్‌లో నటిస్తుంది. ఇందులో హీరోయిన్ పాత్ర పూజాహెగ్డే పోషిస్తుండగా ఓ కీలక రోల్ శ్రుతి హాసన్ పోషిస్తుంది. ఈ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ అవుతుంది. సలార్ 2చేతిలో ఉన్నా? అదెప్పుడు మొదలు పెడతారు? ఎప్పుడు పూర్తవుతుంది? అన్నది తెలియదు. ఇంకా కొత్త కమిట్ మెంట్లు ఏవైనా ఉన్నాయా? అంటే కనుచూపు మేరలో ఎక్కడా కనిపించలేదు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044